అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక





సమస్యలను వెంటనే పరిష్కరించాలి : కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. దివ్యాంగుల,సీనియర్ సిటీజన్స్ కోసం ప్రతీనెల నాలుగవ శనివారం జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధుల,దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్ లో 16 మంది వినతులను కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఏ ఒక్క దరఖాస్తు పెండింగ్ లో ఉండకుండా సాధ్యమైనంత త్వరగా వారి సమస్య లను తీర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవాత్సవ, డిడబ్ల్యుఓ శారద పాల్గొన్నారు.

భద్రకాళి వసంత ఉత్సవాల్లో ప్రభుత్వ చీఫ్‌విప్



నవతెలంగాణ-మట్టెవాడ

ఓరుగల్లు ఇలవేల్పు శ్రీ భద్రకాళి దేవి ఆలయంలో జరుగుతున్న అమ్మవారి వసంతోత్సవాల సందర్భంగా శనివారం ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో అమ్మవారికి లక్ష పూలతో మహా అర్చన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కుటుంబ సమేతంగావిచ్చేసి అమ్మవారికి పూజలునిర్వహించారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏకశిలా పార్కు వద్ద హమాలీల ధర్నా



నవతెలంగాణ-హన్మకొండ / వరంగల్

హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు హమాలీలకు అమలు చేయాలని కోరుతూ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శనివారం హనుమకొండ లోని ఏకశిలా పార్కు వద్ద సీఐటీయూ వరంగల్, హనుమకొండ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో హమాలీ కార్మికుల ధర్నా జరిగింది. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని హమాలీ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి సిఐటియు జిందాబాద్ ఐకేపీ హమాలీలకు ప్రభుత్వమే బిల్లులు చెల్లించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు హనుమకొండ జిల్లాకార్యదర్శి రాగుల రమేష్, సిఐటియు వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎం.సాగర్ ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి యాదగిరిలి లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటుసంస్థల్లో పనిచేస్తున్న హమాలీలందరికీ భవన నిర్మాణ కార్మికుల వల్లే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి సంక్షేమ పథకాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు 55 ఏళ్ల వయసు పైబడిన హమా లీలకు నెలకు రూ.6వేల పెన్షన్ ఇవ్వాలని అన్నిరకాల హమాలీలకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం గుర్తింపు కార్డులు సంవత్సరానికి రెండు జతల యూనిఫారంలు ఇవ్వాలని ప్రమాద బీమా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వంతో సంబంధంఉన్న మార్కెట్ యార్డు సివిల్ సప్లై బేవరేజెస్ ఎఫ్ సి ఐ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ హమాలీలను నాలుగవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని 50కేజీలకు మించిన బరువును నిషేధించాలని ఈ సందర్భంగా వారు కోరారు హమాలీ కార్మికులందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని పని ప్రదేశాల్లో హమాలీల కోసం టాయిలెట్స్ విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. సిఐటియు హమాలి యూనియన్ జిల్లా నాయకులు నలిగంటి అనిల్ కంది రవి జనగాం నాగరాజు మహిపాల్ రెడ్డి శంకర్ ఎస్ కే పాషా బత్తుల అనిల్ ఓంకార్ గొల్లపల్లి సురేష్ భాగ్య సరస్వతి రమ శైలజ తదితరులు పాల్గొన్నారు.

దేశం చూపు తెలంగాణ వైపు... ఆదర్శవంతంగా మన పోలీస్

భూపాలపల్లి జిల్లాలో 4 నూతన పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభం

శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు : హోంశాఖ మంత్రి మహమూద్‌అలీ





నవతెలంగాణ-భూపాలపల్లి

రాష్ట్ర పోలీస్‌శాంతి, భద్రతలు కాపాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచారని రాష్ట్ర హోంమంత్రి ఎండి.మహమూద్ అలీ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు వచ్చిన హోంమంత్రి స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, డీజీపీ అంజని కుమార్, జిల్లా కలెక్టర్ భవేష్‌మిశ్రాతో కలిసి రూ.10 కోట్లతో నిర్మించిన 4 పోలీస్‌స్టేషన్ భవనాలను ప్రారంభించారు. భూపాల పల్లి జిల్లాకు విచ్చేసిన మహమ్మద్ అలీకి జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం హోంమంత్రి మొగుళపల్లిలో నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం టేకుమట్లలో నిర్మించిన పోలీస్‌స్టేషన్ భవనాలను నేరుగా, పలిమేల, కాళేశ్వరం పోలీస్ స్టేషన్లు వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా హోంమంత్రి మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటయిన కొత్తలో శాంతిభద్రతలు తప్పడం, నక్సలిజం పెరుగుతుందనే వంటి అనేక అపోహలను సీఎం కేసీఆర్ నాయకత్వంలో మన పోలీసు శాఖ పటాపంచలు చేసిందని, దేశంలోనే అత్యుత్తమంగా శాంతి భద్రతలను కాపాడుతూ మన పోలీసులు ఆదర్శంగా నిలిచారని హోంమంత్రి ప్రశంసించారు. ప్రశాంత వాతావరణం ఉంటే అధిక పెట్టుబడులు వస్తాయని, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బలంగా విశ్వసించిన ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.700 కోట్లు ఖర్చు చేసి పోలీసులకు ఆధునిక పెట్రోలింగ్ వాహనాలు అందించారని, డయల్ 100 వ్యవస్థను పటిష్టం చేశారని అన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రజలో విశ్వాసాన్ని పెంపొందించామని, నూతన పోలీస్ నియామకాలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించి, ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. మహిళా భద్రత కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక షీ టీమ్స్‌లు అద్భుతమైన విజయాలు సాధించి దేశానికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. పోలీస్‌శాఖ అమలు చేస్తున్న నూతన విధానాల ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా గత 8 సంవత్సరాలలో క్రైమ్ రేట్ తగ్గిపోయిందని, దేశంలో సురక్షితమైన మహా నగరంగా హైదరాబాద్ నిలిచిందని పేర్కొన్నారు.

గతంలో పోలీసులపట్ల ఉన్న భయం స్థానంలో ప్రస్తుతం గౌరవం ఏర్పడిందన్నారు. జపాన్ దేశంలో పోలీసులు పౌరులకు స్నేహపూర్వకంగా ఉంటూ సమస్యల పరిష్కారానికి సహాయం చేస్తారని, అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో పౌరుల సమస్యల పరిష్కారానికి పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని ఎన్నారై స్నేహితులు తెలుపడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. గతంలో పోలీస్ స్టేషన్ల నిర్వహణ కోసం ఎలాంటి నిధులు ఇచ్చేవారు కాదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతినెల పట్టణ ప్రాంతంలోని పోలీస్ స్టేషన్ నిర్వహణకు రూ.75 వేలు, రూరల్ ప్రాంతంలో రూ.50 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.25 వేలు అందిస్తున్నామన్నారు. రాష్ట్ర డీజీపి అంజని కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో 200 కోట్లతో నూతన పోలీస్ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, భూపాల పల్లి, ములుగు మహబూబాబాద్ జిల్లాల్లో రూ.38 కోట్లచొప్పున ఖర్చు చేస్తూ జిల్లా పోలీస్ కార్యాలయాల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ భవన నిర్మాణానికి రూ.50 కోట్ల రూపాయల ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు . ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ప్రారంభించిన 4 నూతన పోలీస్‌స్టేషన్ భవనాలు ద్వారా ప్రజలకు మరింత విస్తతంగా సేవలందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ కోలేటి దామోదర్, ఎంపీ పసునూరి దయాకర్, భూపాలపల్లి, వరంగల్ జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్‌లు జక్కు శ్రీహర్షిణీ, గండ్ర జ్యోతి, కలెక్టర్ భవేష్‌మిశ్రా, అదనపు కలెక్టర్ దివాకర, జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి,అదనపు ఎస్పీ శ్రీనివాసులు, డీఎస్పీలు ఎ.రాములు, రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జెడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్ల రవి, తహశీల్దార్ రామారావు, ఎంపీడీవో అనిత, ఎంపీఓ సురేష్, చిట్యాల సిఐ వేణు చందర్, ఎస్సై చల్ల రాజు సర్పంచ్ పొలాల సరోత్తమ్ రెడ్డి, ఎంపీటీసీ ఆది సునీత రఘు, సర్పంచ్‌లు గునిగంటి మహేందర్, పండుగ శ్రీనివాస్, ఉద్దమారి మహేష్, నల్లబెల్లి రమ రవీందర్, నందికొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, చదువు మధుర మహేందర్ రెడ్డి, పొనం కోమల చంద్రయ్య, బిల్లా కంటి ఉమేందర్ రావు, అడగాని లతా రామారావు, కట్కూరి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు కత్తి సంపత్, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, బిఆర్ఎస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆదాయపు పన్ను చెల్లింపులపై అవగాహన అవసరం

నగర మేయర్ సుధారాణి



నవతెలంగాణ-మట్టెవాడ

ఆదాయపు పన్ను చెల్లింపులపై అవగాహన అవసరం అని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు . శుక్రవారం బల్దియా పరిధి 28 వ డివిజన్ సాయి నగర్ లోని కార్యాలయంలో ఐసిఏఐ వారి సిఏ ఎస్ఐఆర్.సి వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆదాయపు పన్ను నోటీసులు, టిడిఎస్ చెల్లింపులపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వ్యాపారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించడానికి ఒక చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆదాయపు పన్ను చెల్లింపులపై కుటుంబ సభ్యులుకూడా అవగాహన ఉండాలని, కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఏర్పాటు చేసి విస్తత పర్చాల్సిన అవసరం ఉందని , రిటైర్డ్ ఇన్ కమ్ టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్, మన ప్రాంత వాసి ఓంకారేశ్వర్‌ను ఆహ్వానించి వారి సలహాలుసూచనలు తీసుకోవడం గొప్ప ఆలోచన అన్నారు. అన్ని వర్గాలు, వృత్తులు వారికి సి.ఏల సేవలు అత్యంత ఆవశ్యకమని, సర్వీస్ ఓరియంటెడ్‌గా సీఏలు వారి సేవలు అందించాలని సూచించారు. వరంగల్‌లో బ్రాంచ్ ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. ఉత్తమ అకౌంటెంట్‌లను తయారు చేయడానికి విద్యార్థులు , గుమస్తాలకు శిక్షణ అందజేయడం వల్ల వారి వత్తి నైపుణ్యాలు పెంపొందించబడతాయని, ప్రభుత్వ, ప్రైవేటురంగాల నుండి పొందేలోన్స్ ఇందుకు చెల్లించే జిఎస్‌టి వంటి పన్నులు చెల్లించడం జరుగుతుందని దీని పట్ల అవగాహన లేదని, ఇలాంటి అంశాలపై అవగాహన కల్పించాలని, కార్పొరేషన్ తరపున స్టేక్ హెల్డర్స్‌తో ఇలాంటి అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడానికి తనవంతు కషి చేస్తానని ఈసందర్భంగా మేయర్ హామీ ఇచ్చారు.

అనంత రం వ్యాపారులు, ఉద్యోగులు లేవనెత్తిన పలు సందేహాలకు రిటైర్డ్ ఇన్‌కమ్‌టాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ నివత్తి చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ గందే కల్పన, అరవింద గరికపాటి, వేద ప్రకాష్ ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గోపీచంద్ , వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికృష్ణ, వైస్ చైర్మన్ భగవాన్ దాస్ ముందడ, వరంగల్ సికాస చైర్మన్ మాదారపు సుజిత్ , కోశాధికారి మన్నెం రామకష్ణ , ఫాస్ట్ చైర్మన్ ప్రదీప్ చందర్ ,కార్యదర్శి సత్యనారాయణ పూజారి తదితరులు పాల్గొన్నారు.

వడగండ్ల కడగండ్లు .. దుఖంలో రైతులు

54 వేల 152 మంది రైతులు , 69,838 ఎకరాల్లో పంట నష్టం







నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ జిల్లాలో వడగండ్ల వర్షాలకు 69 వేల 838 ఎకరాల్లో 54,152 మంది రైతులు వివిధ పంటలను తీవ్రంగా నష్టపోయి నట్లు ప్రాథమికంగా అధికారులు అంచనా వేశారు. ఉద్యానపంటల తోపాటు ఇతర పంటలన్నీ కలిపితే ఈ మేరకు నష్టం జరిగినట్లు తేల్చారు. తాజాగా సమగ్ర సర్వేను కూడా అధికారులు ప్రారంభించారు. త్వరలోనే పూర్తిస్థాయి నష్టాలను అంచనా వేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించనున్నారు. కేవలం మొక్కజొన్న, మిర్చి పంటలు దెబ్బతినడం వల్ల రూ.8.88 కోట్ల మేరకు పంట నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేశారు. వరంగల్ జిల్లాలో వడగండ్ల వర్షాలకు భారీ నష్టం సంబవించింది. జిల్లాలోని 11 మండలాల్లో 81 గ్రామాల్లో మొక్కజొన్న, 91గ్రామాల్లో మిర్చిపంటభారీగా దెబ్బతింది. అంతేకాకుండా ఉద్యానపంటలు సైతం తీవ్రంగా దెబ్బ తిన్నాయి. మామిడి, అరటి, బెండ, కూరగాయల పంటలు సైతం అకాల వర్షాలకు భారీ నష్టం చేకూరింది. వడగండ్ల వర్షాలకు 1, 032 పశువులు, కోళ్లు సైతం మృత్యువాతపడ్డాయి. 313 ఇండ్లు పాక్షికంగా, 7 ఇండ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. 360 విద్యుత్ స్తంభాలు నేల కొరిగాయి. వరంగల్ జిల్లాలో 11 మండలాల్లో వడగండ్ల వర్షాలకు భారీగా పంట నష్టం జరిగింది. ఈనెల 18వ తేదీ నుండి 21వ తేదీ వరకు కురిసిన వడగండ్ల వర్షాలకు మొక్కజొన్న, వరి, పత్తి, తదితర పంటలతోపాటు ఉద్యానపంటలు మామిడి, అరటి, బెండ, టమాట, ఎర్ర మిర్చి కూరగాయల పంటలు దారుణంగా దెబ్బతిన్నాయి. దుగ్గొండి మండలం అడవి రంగాపురం గ్రామంలో ఎటు చూసినా హృదయవిదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఆరుగాలం కష్టించి పంట చేతికందే దశలో రాళ్ల వానతో కష్టమంతా మట్టిపాలు కావడం రైతులను తీవ్రంగా కలచివేసింది. సీఎం పర్యటించిన ఈ గ్రామంలో మండలంలోనే అత్యధికంగా ఇక్కడ పంటలు దెబ్బతిన్నాయి. రాయలసీమ ఫ్యాక్షన్ తగాదాల్లో ప్రత్యర్థులు దొరక్కపోతే వారికి చెందిన పంటల పొలాలను నరికివేసే పరిస్థితి ఒకనాడుండేది. ఈ వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తే అటువంటి దృశ్యాలే కనిపిస్తాయి. పంటలను నరికిపడేసినట్లుగా నేలవాలిపోయి వుండడం అందరి హృదయాలను కలిచివేస్తున్నాయి. ఈ భారీ నష్టాల నుండి తేరుకునేదెట్లా ? అంటూ రైతులు ఆందోళన చెందుతున్న క్రమంలోనే సీఎం స్వయంగా పంటల నష్టాలను పరిశీలించడానికి రావడం పట్ల కొంత మేరకు రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

నష్టపరిహారంతో ఊరట

రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేలు నష్టపరిహారం ప్రకటించడం కొంత ఊరటనిచ్చే అంశంగా రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బిఆర్ఎస్ 8 ఏండ్ల పాలనలో గత ఏడాది జనవరిలో కురిసిన వడగండ్ల వర్షాలకు జిల్లాలో మిర్చి, మొక్కజొన్న పంటలు 16 వేల 810 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు అంచనా వేసి రూ.8.89 కోట్ల నష్టపరిహారాన్ని ఈ ఏడాది ఇటీవలె రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మూడ్రోజుల క్రితమే నష్టపరిహారాన్ని రైతులకు ఇవ్వడం ప్రారంభించిన విషయం విదితమే. ఇదిలావుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి వడగండ్ల వర్షాలకు పంటలు దెబ్బతిన్న సందర్భాల్లో ఏనాడు నష్టపరిహారం ఇచ్చిన దాఖలాలు లేవు. దీనిపై ఎన్ని విమర్శలు వచ్చినా బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదు. గత ఏడాది జనవరిలో భారీనష్టం సంబవించినప్పుడు సీఎం పర్యటించకుండా, మంత్రులు పర్యటించి రైతులను ఓదార్చిన విషయం విధితమే. నాడు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం పంపిణీ చేస్తామని సైతం మంత్రులు ప్రకటించకుండానే వెళ్లిపోవడం విమర్శలకు తావిచ్చింది.

ఈ క్రమంలో విపక్షాలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. తాజాగా గత ఏడాది జనవరిలో దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం ప్రకటించి, నిధులు విడుదల చేయడమే కాకుండా, తాజా వడగండ్ల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించి బాధిత రైతాంగాన్ని ఓదార్చడానికి సీఎం కేసీఆర్‌రావడం పట్ల రైతాంగాకిని కాస్తా ఊరటనిచ్చింది. మొదటిసారి కౌలు రైతులను కూడా ఆదుకోవాలని సీఎం ప్రకటించడం కూడా కౌలు రైతుల్లో హర్షాతిరేకం వ్యక్తమవుతుంది. ఈ తాజా నష్టపరిహారాన్ని కూడా సత్వరమే విడుదల చేస్తామని సిఎం ప్రకటించడంతో బాధిత రైతులు నష్టపరిహారం కోసం ఎదురుచూస్తున్నారు.

పంటలు	పంట నష్టం (ఎకరాలలో)	నష్టపోయిన రైతుల సంఖ్య
మొక్కజొన్న	54,424	41,965
పత్తి	111.2	122
వరి	12,006	8,924
వేరుశనగ	32	25
జొన్న	101	128
నువ్వులు	9	9
పొద్దుతిరుగుడు	5	4
శనగలు	28	30
మినుములు	4.39	14
ఉలువలు	2.1	11
పెసర	4.1	11
మామిడి	583	262
ఎర్రమిర్చి	290	262
పుచ్చకాయ	45	32
అరటి	183	121
కూరగాయలు	1998	2228
పూలు	10	2
డ్రాగన్	3	2
మొత్తం	**69,839.79**	**54,152**

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి



నవతెలంగాణ-హన్మకొండ

కార్మికులకు కనీస వేతనం రూ :26,000 వేల రూపాయలు, పిఎఫ్ ,పెన్షన్ 10 వేల రూపాయలు అమలు చేయాలని సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులువేల్పుల సారంగపాణి డిమాండ్ చేశారు.కార్మిక హక్కులు కార్మిక చట్టాల రక్షణ నాలుగు లేబర్ కోట రద్దు విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహరణ కనీస వేతనాలు 26వేల రూపాయలు అమలు చేయాలని ఏప్రిల్ 5,న మజ్దూర్ కిసాన్ సంఘర్ష్, ర్యాలీని చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని హనుమకొండ చౌరస్తా జీవన్ లాల్ కాంప్లెక్స్ లో శనివారం ఆల్ షాప్ వర్కర్స్ యూనియన్ సిఐటియు హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ జరిగినది. అనంతరం వేల్పుల సారంగపాణి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గత ఎనిమిది ఏళ్లుగా దేశంలో అమలు చేస్తున్న కార్పొరేట్ మతోన్మాద అనుకూల విధానాలను రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలని అఖిలభారత సంఘాల పిలుపులో భాగంగా వివిధ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులందరూ చలో ఢిల్లీ కార్యక్రమానికి తరలి రావాలని అదేవిధంగా పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారం ఉందని కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వివిధ రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు కనీస వేతనం రూ.26వేల రూపాయలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పిస్తూ పెన్షన్ 10,వేల రూపాయలు అమలు చేయాలని నాలుగు లేబర్ కోట్లను మరియు విద్యుత్తు సవరణ బిల్లు 2022 రద్దు చేయాలని అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అట్టడుగు వర్గాలపై అంచు వేతనం అరికట్టి సామాజిక న్యాయాన్ని కాపాడాలని నిరుపేద కార్మిక కుటుంబాలకు గృహ వలదే నిర్మాణం చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వివిధ షాపులో షాపింగ్ మాల్స్ ఇతర సంస్థల పని చేసే కార్మికులందరూ ఐక్యమై పోరాటాల ద్వారానే మన హక్కులను సాధించుకోవచ్చని సారంగపాణి కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శివ, తలకోల్ల కుమార్, దొడ్డి పాక భద్రయ్య, శంకర్, నాగరాజు, కుమార్, రాజు, రమేష్, అనిల్ పాల్గొన్నారు.

ప్రతీరంగంలో ప్రగతి మార్క్ : పెద్ది



నవతెలంగాణ-నెక్కొండ

ప్రజలందరి సమిష్టి కృషి, ఐక్యతల తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నా రు. శనివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంటలో వేదికగా నిర్వహించిన 10గ్రామాల ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పెద్ది విచ్చేసి, బిఆర్ఎస్‌నాయకులు,కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తె లంగాణ రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా మనం గర్వించాలన్నారు. ఈ ప్రాంత ప్రజలకు ఏ కష్టమొచ్చినా అందుబాటులో ఉండి అండగా నిలబడుతున్నామని, గత అధికారంలో చాటడంత చేసి బారడెంత చెప్పుకుంటున్న ప్రతిపక్షాలు నాలుగేండ్లుగా ఎక్కడున్నాయని ఫైర్‌అయ్యారు. రాష్ట్ర ప్రజలందరిది ఒకే కుటుంబమని అభివద్ధే మన లక్ష్యమంటూ, గతానికి ప్రస్తుతానికి అభివద్ధిలో తేడా ఉందో లేదో ప్రజలే గమనించాలని కోరారు. నియోజవర్గంలోని డిమాండ్ ఉన్న ప్రతీ గ్రామం, తండాలో లింకేజ్, అంతర్గత రోడ్లను ఏర్పాటు చేసినట్లు, ప్రతి రంగంలో అభివద్ధిలో మార్క్ సాధించామని వెల్లడించారు. అందరిసమిష్టి కషితోనే ప్రగతి సాధ్యమైందని, మరోసారి కేసీఆర్‌ను నిండు మనసుతో దీవించి, గులాబీ జెండాను ఎగరవేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తమ ప్రభుత్వంలోనే రెండు పంటలకు సరిపడా సాగు నీటిని అందించి రైతుకళ్ళలో ఆనందాన్ని నింపామని, డీఎంబీ 40, 48తో కాలువలు, చెరువులన్నీ పుష్కలంగా నిండి, ఈ ప్రాంతమంతా పచ్చదనంతో కళకళ లాడుతుందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామాల ప్రత్యేక అభివద్ధి లక్ష్యంగా ప్రజా సంక్షేమం కొరకు కోట్ల రూపాయల నిధులను కేటాయించి పాలనాధ్యక్షతను నిరూపించుకున్నామని, నిత్యం అందుబాటులోఉంటూ, తమ దష్టికొచ్చిన ప్రతీ సమస్యను సీరియస్‌గా మానిటరింగ్ చేస్తున్నామన్నారు. అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్న ప్రతి పక్షాలకు కాలంచెల్లిందని, ప్రజలు వారి మాయమాటలను నమ్మే పరిస్థితిలో లేరని స్పష్టం చేశారు. గ్రామాల వారీగా నియమించిన క్లస్టర్ బాధ్యులు ఇప్పటి వరకు సరైన క్రమంలో వారి వారి కర్తవ్యాలను నిర్వహించారని, కొన్ని మార్పులతో కొత్త క్లస్టర్ల నియామకాలు త్వరలో ఉంటాయన్నారు.

ఈ సమ్మేళనంలో ఎంపీపీ జాటోత్ రమేష్, జడ్పిటిసి లావుడ్య సరోజ హరికిషన్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము, మండల నాయకులు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, క్లస్టర్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-వరంగల్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ లో కార్పొరేషన్ వరంగల్, ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ వరం గల్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినో త్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు .మీరు ప్రపంచంలో చూడాలనుకుంటున్న మార్పు అనే అంశంపై శనివారం జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా రిటైర్డ్ సూపరింటెండెంట్ ఇంజనీర్ పోకల చందర్ మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యతను తెలియజేసేందుకు, ప్రపంచ నీటి సంక్షోభం గురించి అవగాహన పెంచడానికి, ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవా న్ని జరుపుకుంటామని,ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం వెనుక ఉన్న ఆలోచన సుస్థిర అభివద్ధి లక్ష్యం 2030 నాటికి అందరికీ నీరు, పారిశుధ్యం కల్పించడమే లక్ష్య మన్నారు. బల్దియా ఈ ఈ లు రాజయ్య, బి ఎల్ శ్రీనివాస్ లు ప్రసంగిస్తూ మంచినీటి వన రులను నిలకడగా నిర్వహించేలా ప్రజలకు అవగాహన కల్పించడం, ప్రేరేపించడం, నీటి కాలుష్యం, నీటి కొరత, సరిపడా నీరు, పారిశుధ్యం లేకపోవడం వంటి నీటి సంబంధిత సమస్యల గురించి మరింత తెలుసుకోవడం, మార్పు కోసం తగిన చర్యలు తీసుకోవడం దీని ప్రధాన ఉద్దేశం అన్నారు.ఈ సమావేశంలో డీఈ లు రవి కుమార్, రవి కిరణ్, నరేందర్, సంతోష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ నారాయణ పాఠశాలలో వైట్ కలర్ డే వేడుకలు

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో శనివారం వైట్ కలర్ వేడుకలను కరస్పాండెంట్ భాను చందర్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ప్రపంచ శాంతి అనే అంశంపై పాఠశాల నర్సరి ఎల్ కె జి. యూకేజీ విద్యార్థులను కలర్ డే జరుపుకున్నారు. విద్యార్థులందరూ డ్రాయింగ్, నత్య కార్యక్రమాలలో పాల్గొన్నారు. ప్రపంచ శాంతి గురించి యుద్ధాలను నివారించండి శాంతితో జీవించండి అనే నినాదాన్ని సిద్ధం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రవి, ప్రిన్సిపాల్ స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్, హనుమకొండ, జయశంకర్ భూపాలపల్లి

ఆదివారం 26 మార్చి 2023





చిరుధాన్యాలతో రోగ నిరోధక శక్తి

నవతెలంగాణ -మహాముత్తారం



కిశోర బాలికలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల వారిలో వ్యాధి నిరోధక శక్తి అధికంగా ఉంటుందని అంగన్వాడీ టీచర్ చరణ్‌బాయి అన్నారు. శనివారం మండలంలోని ప్రేమనగర్ గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో పోషణ మాసం నిర్వహించారు. ఈ సందర్భంగా చరణ్ భాయి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మరియు పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉండే విధంగా చిరుధాన్యాలు తీసుకోవాలని, తద్వారా అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాటోత్ రమ్య, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం దేశానికే మార్గదర్శకం

- రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ

నవతెలంగాణ-టేకుమట్ల

తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని రాష్ట్ర హెూం మంత్రి మహమూద్ అలీ అన్నారు. మండల కేంద్రంలో 2 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవన ప్రారంభోత్సవానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా మొదటగా డిజిపి అంజన్ కుమార్, ఐజి చంద్రశేఖర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి ,జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా హెూంమంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. పోలీస్ గార్డ్స్ చే గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆధునిక అంగులతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించారు. స్టేషన్ లో అన్ని ఏర్పాట్లను పరిశీలించి వర్షం వ్యక్తం చేశారు. సందర్శకుల రిజిస్టార్ లో మొదటి సంతకం చేశారు. స్టేషన్ హౌస్ అధికారి చల్ల రాజును ఎస్సై స్థానంలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో హెూం మంత్రి, డిజిపి, ఎమ్మెల్యే గండ్ర మాట్లాడారు. పోలీస్ వ్యవస్థ పటిష్టత కొరకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేయడం జరుగుతున్నది అన్నారు. మహిళా రక్షణ కొరకు షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భరోసా కల్పించడం జరుగుతున్నది అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర అభివద్ధి కొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శమయ్యే విధంగా పనిచేయడం జరుగుతుందన్నారు.

వీఆర్ఏల వినతి

రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని మండలంలోని వీఆర్ఏలు హెూం మంత్రి మహమూద్ అలీ కి వినతి పత్రం అందజేశారు.



ఎంపీడీవో కార్యాలయం ప్రారంభం.

అనంతరం మండల కేంద్రంలో 28 లక్షల నిధులతో నిర్మించిన నూతన మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దయాకర్ రావు, పోలీస్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ దామోదర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ జక్కు శ్రీహర్షిని, జిల్లా ఎస్పీ సురేందర్ రెడ్డి, డీఎస్పీ రాములు, అడిషనల్ కలెక్టర్ దివాకర, తాసిల్దార్ రామారావు, ఎంపీడీవో అనిత, ఎంపీ ఓ సురేష్,చిట్యాల సిఐ వేణు చందర్, స్థానిక ఎస్సై చల్ల రాజు,ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి , స్థానిక సర్పంచ్ పొలాల సరోత్తమ్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు ఆది సునీత రఘు, బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కత్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్ళపల్లి : దేశంలోనే తెలంగాణ పోలీస్ వ్యవస్థ మొదటి స్థానంలో ఉందని హెూంమంత్రి మహమూద్ అలీ అన్నారు. మండలకేంద్రంలో సుమారు రూ1.80లక్షలతో నిర్మించిన నూతన పోలీస్ స్టేషన్ భవన ప్రారంభోత్సవానికి శనివారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మొదటగా డిజిపి అంజన కుమార్, ఐ జి చంద్రశేఖర్ రెడ్డి, కలెక్టర్ భవేశ్ మిశ్రా పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. పోలీస్ గార్డ్స్ చే గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం ఆధునిక హంగులతో నిర్మించిన భవనాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. స్టేషన్ లోని అన్ని ఏర్పాట్లను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు. సందర్శకుల రిజిస్టర్ లో మొదటి సంతకం చేశారు. స్టేషన్ హౌస్ అధికారి జాడి శ్రీధర్‌ను ఎస్సై స్థానంలో కూర్చోబెట్టి అభినందనలు తెలిపారు.

ప్రజా పోరుయాత్రకు బయలుదేరిన సీపీఐ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి

ఉమ్మడి వరంగల్ జిల్లా సమగ్ర అభివద్ధి సాధనకై సిపిఐ రాష్ట్ర పార్టీ చేపట్టిన ప్రజాపోరా యాత్రకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి భారీగా సిపిఐ పార్టీ నాయకులు బయలుదేరి వెళ్లారు. శనివారం సిపిఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో వేలాదిమంది తరలి వెళ్లారు. అట్లాగే ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్ ఆధ్వర్యంలో వందలాదిమంది ఏఐటీయూసీ నాయకులు, కార్మికులు పోరు యాత్రకు బయలుదేరారు. బయ్యారంలో ప్రజా పోరు యాత్ర ప్రారంభమై ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ఈ ప్రజా పోరు యాత్ర వచ్చే నెల 5 వరకు కొనసాగుతూ ఉంటుందని, ఈ ప్రజా పోరు యాత్రకు సిపిఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏ ఎస్ ఎఫ్ ఐ నాయకులు బస్సులో భారీ సంఖ్యలో భూపాలపల్లి నుండి తరలి వెళ్లారు. జాతీయ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి కొరిమి సుగుణ ఆధ్వర్యంలో మహిళలు అధిక సంఖ్యలో బయలుదేరారు. బయలుదేరిన వారిలో సిపిఐ పట్టణ కార్యదర్శి సోత్కు ప్రవీణ్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి క్యాతరా జు సతీష్, సిపిఐ కౌన్సిలర్ నూకల భూలక్ష్మి చంద్రమౌళి, నాయకులు జోసఫ్, శ్రీకాంత్, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

ఆదర్శలో వార్షికోత్సవ సంబరాలు

నవతెలంగాణ - కాటారం

మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్ లో 33వ ఉత్సవ్, వార్షికోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కతిక ప్రదర్శనలు స్ఫూర్తిదాయకంగా చేపట్టిన పలు నాటికలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తిక్ రావు, ప్రిన్సిపాల్ కషిత, డైరెక్టర్ కష్ణ చైతన్య పాల్గొన్నారు.

ఆధార్ అప్డేట్ తప్పనిసరి

నవతెలంగాణ -మహాముత్తారం

ఆధార్ కార్డు తీసుకొని పదేళ్ల దాటిన వారందరూ అప్డేట్ చేసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ బావేశ్ మిశ్రా అన్నారు. సోమవారం తేదీ 27.03.2023 నాడు బోర్లగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆధార్ కార్డ్ అప్డేట్ సెంటర్ ను ప్రారంభం చేయడం జరుగుతుంది. 2016 కంటే ముందు ఆధార్ తీసుకున్న వారు వారి యొక్క ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకొనుటకు, బ్యాంకు పాస్ బుక్ , ఓటర్ ఐడి కార్డు, పాన్ కార్డు, రేషన్ కార్డు, యస్. యస్. సి మెమొ ఏదో ఒకటి తీసుకొని గ్రామపంచాయతీ కార్యాలయమునకు రావలసినదిగా తమ తమ గ్రామాల్లో దండోరా ద్వారా తెలుపాలని, అలాగే బోర్ల గూడెం పరిసర గ్రామాల ప్రజలు కూడా వచ్చి ఆధార్ అప్డేట్ చేసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి ఆధార్ అప్డేట్ సెంటర్ కొరకు ఏర్పాటు చేయాలని మహముత్తారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు తెలియజేశారు.

ఉపాధి కూలి డబ్బులు రావడం లేదు.?

ఫోన్లో కలెక్టర్ కి పిర్యాదు చేసిన బాధితుడు

నవతెలంగాణ-మల్హర్‌రావు.

కుటుంబ పోషణ కోసం ఉపాధిహామీ కూలి పనులకు వెళ్ళితే ఏడూ వారాలు కూలి చేసిన డబ్బులు రావడం లేదని మండలంలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన అక్కల బాపు యాదవ్ అనే బాధిత కూలి శనివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేస్ మిశ్రాకు ఫోన్లో పిర్యాదు చేశారు.ఇందుకు స్పందించిన కలెక్టర్ కూలికి సంబంధించిన ఆధార్,జాబ్ కార్డు,కూలి డబ్బుల వివరాలను తనకు వాట్సాప్ లో పంపాలని కోరినట్లుగా బాధితుడు వివరించాడు.అనంతరం బాధిత కూలి నవ తెలంగాణ తో మాట్లాడారు వలస కూలీలను అదుపు చేసి, ఉన్న ఉరిలోనే ఉపాధి కల్పించడానికి గత కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని కొండంపేట గ్రామంలో ఉన్న బొమ్మారపు చెరువు, ఎడ్లపల్లి గ్రామంలో అటవీప్రాంతంలో కందాకాల పనులకు 2022 సంవత్సరం మే, జూన్ నేలల్లో వెళ్ళితే ఇప్పటికీ 7 వారాల కూలి డబ్బులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు.ఇట్టి కూలి డబ్బులు ఇప్పించాలని పలుమార్లు గ్రామస్థాయి, మండల స్థాయి అధికారులు,ఉపాధి ఏపీఓ లకు విన్నవించినా ఫలితం లేకపోవడంతో 14-11-2022 న జిల్లా కలెక్టర్, ఉపాధి పిడిలకు పిర్యాదు చేసినట్లుగా తెలిపారు.అలాగే గ్రామంలో పలువురు మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టిన వాటికి బిల్లులు ఇవ్వడం లేదని ఆరోపించారు.

మన ఊరి మనబడితో పాఠశాలల అభివృద్ధి

నవతెలంగాణ- కాటారం

విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత స్థానాన్ని అందుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం పిఎస్ఈఎస్ చైర్మన్ చల్ల నారాయణరెడ్డి శనివారం కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, జామెంట్రీ బాక్సులు అందించారు. సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మన ఊరి మనబడి కార్యక్రమం కింద 7600 కోట్ల రూపాయలు పాఠశాల అభివద్ధికి కేటాయించిన ఘనత తెలంగాణ ప్రభుత్వాన్నిదని అన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో బాలికల, బాలుర రెసిడెన్షియల్, బీసీ సంక్షేమ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, మహాత్మ జ్యోతి పూలే పాఠశాలలోని విద్యార్థుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకొని ప్రతి ఒక విద్యార్థికి సంవత్సరానికి ఒక లక్ష 25 వేల రూపాయలు ఖర్చు చేసి మెరుగైన విద్యను అందిస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన నాయకులు వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు చీర్ల బాపురెడ్డి, మాజీ మండల అధ్యక్షులు డోలి అర్జయ్యా, మాజీ జెడ్పిటిసి దుర్గం మల్లయ్య, బొడ్డు ఆశయ్య, రాజేష్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులు సేవా భావాన్ని అలవరచుకోవాలి

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్

మండలంలోని బొమ్మపూర్ గ్రామంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సేవ పథకం వారం రోజులు నిర్వహించే క్యాంపు ను స్థానిక ప్రజా ప్రతినిదులు సర్పంచ్ ఒడేటీ పద్మ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బండం పుష్పలత లక్ష్మారెడ్డితో కలిసి .శనివారం ముఖ్య అతిథి పి ఏ సి ఎస్ చేర్మెన్ చల్ల తిరుపతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చల్ల తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు సేవ తత్వాన్ని అలవర్చుకోవాలి అని అన్నారు . జాతీయ సేవ పథకం ద్వారా వాలంటీర్లు గా సమాజ సేవ చేయడానికి ముందుకు వచ్చి స్వచ్ఛందంగా సేవ చేయడానికి వచ్చిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అభినందనాలు తెలిపారు.ఈకార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రేహామత్ ఖాన్ మాట్లాడుతూ క్యాంపు వారం రోజులు నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా ప్రజల యొక్క జీవన విధానం వారి ఆర్థిక స్థితిగతులు విద్యార్థుల యొక్క అక్షరాస్యత తదితర విషయాలపైన సర్వే నిర్వహించి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవ పథకం కో ఆర్డినేటర్ పరశురాం అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస్, రైతు బంధు సమితి అధ్యక్షులు బండం లక్ష్మారెడ్డి , ఓడేటి రవీందర్ రెడ్డి , రెవెళ్లి రాజశేఖర్,అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



దేశంలో ప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుంది

- రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామిక చర్య.
- మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు

దేశంలో ప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోందని,దేశ ప్రజాస్వామ్య చరిత్రలో శుక్రవారం రోజు చీకటి దినమని, రాహుల్ గాంధీ పై అనర్హత వేటు ప్రజాస్వామ్యానికి, భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలిపెట్టని జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆరోపించారు.శనివారం మండల కేంద్రములో మాట్లాడారు భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నిన్నటి రోజు చీకటిరోజని, రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ దురహంకారానికి, నియంతత్వానికి పరాకాష్టన్నారు. "రాజ్యాంగబద్ధ సంస్థలను దురుపయోగం చేయడమే కాకుండా అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును సైతం తమ హేయమైన చర్యలకోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం దుర్మార్గమైన చర్యన్నారు.ప్రజాస్వామ్యానికి రాజ్యాంగ విలువలకు మోడీ పాలన లో చేటుకాలం దాపురించిందని ఆరోపించారు.మోదీ పాలన ఎమర్జెన్సీని మించిపోయిందని, రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి మోదీ పతనాన్ని కొని తెచ్చుకున్నారని తెలిపారు.దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడం కోసం బీజేపీ ప్రభుత్వ దుశ్చర్యను ప్రజాస్వామ్య వాదులందరూ పార్టీలకతీతంగా ముక్తకంఠంతో ఖండించాలన్నారు. బీజేపీ నియంతత్వ, నిరంకుశ,దుర్మార్గ విధానాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు, భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, కాంగ్రెస్ నాయకులు కేశరపు చెంద్రయ్య, పుప్పాల రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల అరెస్టు అ ప్రజాస్వామ్యం

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు.

భూపాలపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామిక పాలన కాకుండా., రాచరిక పాలన నడుస్తోందని. టిపిసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల, చిట్యాల మండలాల పరిధిలో రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమూద్ అలీ ఇతర మంత్రులు, ఎమ్మెల్యేల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం ప్రజాస్వామికమని గండ్ర సత్యనారాయణ రావులి విమర్శించారు. ఈ మేరకు గండ్ర సత్యనారాయణ రావు తన నివాసం నుండి పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు



అరెస్టులు చేసి వివిధ పోలీసు స్టేషన్లకు ఉదయాన్నే తీసుకువెళ్లడం అప్రజాస్వామిక, నియంతత్వ చర్యగా అభివర్ణించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తారన్న భయంతో, భూపాలపల్లి నియోజకవర్గ అభివద్ధి గురించి ఆ కార్యకర్తలు ప్రశ్నిస్తారనే భయంతోనే కాంగ్రెస్ శ్రేణులను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకోవడం సరైనది కాదన్నారు. ఈ అరెస్టులపై పోలీస్ యంత్రాంగం తీరుపై గండ్ర సత్యనారాయణ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు తిరిగి పునరావతం అయితే సహించేదే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు ఎంతో చైతన్యవంతులని, ఈ మధ్యకాలంలో భూపాలపల్లిలో జరుగుతున్న వరుస పరిణామాలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని సందర్భంగా గండ్ర సత్యనారాయణ రావు గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. అరెస్టు చేసిన మా కాంగ్రెస్ కార్యకర్తలను బేషరతుగా విడుదల చేయాలని కోరారు

ముందస్తు అరెస్టులు చేయించడం పిరికిపంద చర్య

వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్

గణపురం : కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం పిరికిపంద చర్య అని వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్. ఆగ్రహం వ్యక్తం చేశాడు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్. అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెూం మంత్రి మహమ్మద్ అలీ, పర్యటనకు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం విడ్డూరన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు , మామిళ్ళ మల్లికార్జున్ గౌడ్. కట్కూరి శ్రీనివాస్. దూడపాక దుర్గయ్య. వార్డు సభ్యులు మామిళ్ల మల్లేష్. యాదవ్ జిల్లా యూత్ నాయకులు బిక్షపతి. యూత్ కాంగ్రెస్ గణపురం టౌన్ ప్రెసిడెంట్ పున్నం.పాశాల మహేష్. జోడు ప్రదీప్. తదితరులు పాల్గొన్నారు.

మల్హర్ రావు : రాహుల్ గాంధీ పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు మోదీ ప్రభుత్వ దోపిడీని, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని మాలబేరి రాష్ట్ర కన్వీనర్ పీక కిరణ్, యువైఎప్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అక్కల బాపు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య లు ఆరోపించారు. శనివారం మండలంలోని కొయ్యూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు అరచేతిని అడ్డుపెట్టి సూర్యకాంతిని ఆపలేరు అన్నది ఎంత వాస్తవమో, ఈ దేశం కోసం, దేశ ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న రాహుల్ గాంధి గొంతు నొక్కి ఆయన్ను ఆపాలనుకోవటం మీ తరం, ఎవరితరం కాదన్నారు .ప్రశ్నించే గొంతులను కేంద్రంలోని భాజపా సర్కార్ అనగాతొక్కుతుందని ప్రజాసమస్యలపై, ప్రభుత్వ విధానాలపై పార్లమెంటులో గళమెత్తే రాహుల్‌గాంధీని సభనుంచి వెళ్లగొట్టారన్నారు. అదానీ వ్యవహారంపై జేపీసీ కోసం పట్టుబడుతున్నందుకే కక్షసాధింపు చర్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకపోడు సంఘము జిల్లా ఉపాధ్యక్షుడు గట్టయ్య పాల్గొన్నారు.

మహాదేవ్‌పూర్ : రాహుల్ గాంధీపై అనర్హత వేటు పేరుతో కేసులతో ఇబ్బందులకు గురిచేయడన్నీ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుఅన్నారం ఎంపీటీసీమంచినీళ్ళ దుర్గయ్య, జడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ శనివారం ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో బీజేపీపార్టీ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతోందని,మైనార్టీ వర్గాలను తీవ్రఇబ్బందులకు గురిచేస్తోందని భారతదేశ ప్రజాస్వామ్య చరిత్రలో నేడు చీకటిరోజు అని రాహుల్ గాంధీ గారి పార్లమెంట్ సభ్యత్వంపై అనర్హత వేటు వేయడం నరేంద్రమోదీ దురహంకారానికి, నియంతత్వానికి పరాకాష్ట గా కనిపిస్తుందన్నారు. స్వాతంత్రం తెచ్చిన కుటుంబంలోని రాహుల్ గాంధీకే రెండు ఏళ్ల శిక్ష విధిస్తే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని,అత్యున్నత ప్రజాస్వామ్య వేదిక అయిన పార్లమెంటును సైతం తమ హేయమైన చర్యలకోసం మోదీ ప్రభుత్వం వినియోగించుకోవడం అవమానకరమన్నారు.

కాటారం : హెూంమంత్రి మహమ్మద్ అలీ పర్యటన నేపథ్యంలో చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను పోలీసులు అరెస్టు చేయడాన్ని కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న చిట్యాల కాంగ్రెస్ నాయకులను శనివారం కలిశారు. ఈ సందర్భంగా కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలనలో ప్రతిపక్షాలను, పత్రికలను గొంతు నొక్కుతున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలంతా ఇందిరమ్మ రాజ్య స్థాపనకు తోడ్పాటు అందించాలని కోరారు. అరెస్టు అయిన వారిలో సర్పంచ్ మధు వంశీ, ఎంపీటీసీ దెబ్బేట అనిల్, బానోత్ శ్రీనివాస్, వేణు, కుమార్, శరత్ ఉన్నారు.

వీసీపీసీల సమర్ధ నిర్వహణతోనే బాలల హక్కులకు రక్షణ

- ఎంపీడీఓ అనిల్ కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి

వీసీపీసీ ల సమర్ధ నిర్వహణతోనే బాలల హక్కులను రక్షించవచ్చని భూపాలపల్లి ఎంపీడీఓ అనిల్ అన్నారు. శనివారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల సమస్యలు సంబంధిత చట్టాలపై గ్రామ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన శిక్షణా కార్యక్రమానికి ఎంపీడీఓ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అనిల్ కుమార్ మాట్లాడుతూ బాలల హక్కుల రక్షణకు ప్రతి ఒక్కరు పాటు పడాలని అన్నారు. ప్రతి గ్రామంలోని బాలల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు కషి చేసేలా కార్యదర్శులు చూడాలన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మికులు, బడి మానేసిన బాలలు, బాలలపై వేదింపులు, మత్తు పదార్థాలకు బానిసయ్యే బాలలు, పౌష్టికాహార లోపంతో బాధ పడే బాలలు లేని గ్రామాలుగా ప్రతి గ్రామాన్ని తీర్చిదిద్దేలా చూడాలని కార్యదర్శులకు పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో పరిష్కారం కానీ సమస్యలను మండల, జిల్లా



కమిటీ ల దష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం ఇంచార్జి డీసీపీఓ వెంకటస్వామి మాట్లాడుతూ గ్రామాల్లో బాల్య వివాహల నిర్మూలనలో గ్రామ కార్యదర్శులే కీలక పాత్ర పోషించాలని అన్నారు. అలాగే బాల్య వివాహాల నిషేధ చట్టం, బాల కార్మికుల నిషేధ చట్టం, బాలల పై లైంగిక వేధింపుల నియంత్రణ చట్టం, న్యాయ బద్ధ దత్తత మార్గదర్శకాలను జిల్లా ఇంచార్జి డీసీపీఓ కార్యదర్శులకు వివరించారు. ఈ కార్యక్రమంలోస్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా కోఆర్డినేటర్ వెంకటేష్, డీసీపీయూ సోషల్ వర్కర్ శైలజ, ఔట్ రీచ్ వర్కర్ సోషల్ కుమార్, చిల్డ్రన్ హెూం కౌన్సిలర్ సువర్ణ,మండలంలోని గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు పాటుపడాలి

నవతెలంగాణ-రేగొండ



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరుపాటుపడాలని మారి స్వచ్ఛంద సేవా సంస్థ అసిస్టెంట్ పియు మేనేజర్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఆధ్వర్యంలో 172 దేశాలు ఈ ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈరోజు రాత్రి 8:30 నుండి 9:30 వరకు ఒక గంట సమయం పాటు విద్యుత్ కాంతులను ఆఫ్ చేసి భూగ్రహానికి కాపాడే విధంగా ప్రతి ఒక్కరు సంఘీభావం తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా మండలంలోని వాణి విద్యానికేతన్ పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ అంశంపై వ్యాసరచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొడ్యూసర్ యూనిట్ మేనేజర్ బత్తిని శ్రీనివాస్, వాణి విద్యానికేతన్ ప్రధానోపా ధ్యాయులు గాజర్ల తిరుపతి ఉపాధ్యాయ బందం మారి స్వచ్ఛంద సేవ సంస్థ క్షేత్ర సిబ్బంది సుజాత, రమాదేవి, మౌనిక, గజ్జలదీప, చాంద్‌పాషా పాల్గొన్నారు.

పోషక విలువలతో కూడిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

- సర్పంచ్ శ్రీపతి బాపు , సీడీపీవో రాధిక

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అంగన్వాడీల ఆధ్వర్యంలో పోషకాహారంపై వ్యాసరచన పోటీలుశనివారం నిర్వహించారు . వ్యాసరచనలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థినికి సర్పంచ్ శ్రీపతిబాపు పారితోషికంగా నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ రాధిక పాల్గొని, విద్యార్థులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.ఆరోగ్యంలో ఆహారం పాత్రను వివరించారు .పోషకాహార లోపం లేని భారతాన్ని నిర్మించాలంటే బాల్యం నుండే విద్యార్థులకు ఆహారంపై అవగాహన అవసరం అన్నారు.పోషకాహారం లోపం వల్లనే బాలికల్లో రక్తహీనత సమస్య వస్తుందని,గ్రామీణ ప్రాంతాల్లో ప్రధాన సమస్యగా ఉంటుందని అన్నారు. పోషక విలువలతో కూడిన ఆహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.మందులతో రోగాన్ని నయం చేయలేము కానీ,ఆహారంతో



ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు.ఆహారంపై శ్రద్ధ పెడితే అనారోగ్యం రాదని అన్నారు. రోగం వస్తే డాక్టర్ కు చూపించి మందులు వ్రాయించుకుంటాం కానీ, పరీక్షలో ఏమి లోపించింది? తెలుసుకుంటే ఆహారం ద్వారా ఆ లోపాన్ని సరిదిద్దవచ్చన్నారు..ప్రతి ఇంట్లో రెండు ఆకు కూరల చెట్లు,సేంద్రియ పద్ధతిలో పెంచాలని, పెరటి కూరగాయాలు తినాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

27న ములుగులో ఈపీఎఫ్ఓ, పెన్షనర్ల ఫిర్యాదులకు పరిష్కారం


వరంగల్ రీజనల్ పిఎఫ్ కమిషనర్

నవతెలంగాణ - ములుగు

ఈపిఎఫ్ఓ సభ్యులు, యజమానులు, పెన్షనర్లు ఫిర్యాదులను పరిష్కరించడానికి ఈ నెల 27న సంక్షేమ భవన్ ములుగులో ఉదయం10.00 నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు రీజినల్ పిఎఫ్ కమీషనర్ - 11, ఓఐసీ వరంగల్ నిధి ఆప్కేనికత్ 2.0(మీ ఇంటి వద్ద ఇపిఎఫ్ఓ) ద్వారా ప్రో గ్రామ్ ను నిర్వహిస్తున్నట్లు వరంగల్ పిఎఫ్ కమిషనర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఎఫ్ సభ్యులు, యజమానులు, పెన్షనర్లు అందరూ నిధి ఆప్కేనికత్‌కు హాజరు కావాలని ఆయన కోరారు. ఫిర్యాదులు అక్కడికక్కడే విని పరిష్కరించబడతాయనీ, ఈ సదుపాయాన్ని పిఎఫ్ సభ్యులు, యజమానులు, పెన్షనర్లు ఉపయోగించుకోవాలని అన్నారు. అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.







ఘనంగా వేంకటేశ్వరస్వామి బోగ్ బండారో



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర గ్రామంలో భూక్య సక్రు సుమలతల ఆధ్వర్యంలో వెంకటేశ్వరస్వామి, సేవాలాల్ మహరాజ్‌ల బోగ్ బండారో కార్యక్రమం బంజారా సాంప్రదాయం ప్రకారం ఘనంగా నిర్వహించారు. మేరమ్మతల్లికి టెంకాయలు సమర్పించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు నర్సింహా నాయక్ మాట్లాడుతూ బంజారాలు ప్రతీ సంవత్సరం పండిన పంటలతో దేవుళ్ళకు నైవేద్యంగా కొత్త బియ్యంతో ఇంటి దేవుళ్ళకు బోగ్ బండారో చేసుకోవడం సమైక్యతకు కొత్తదనానికి స్వాగత నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సకనాయక్ సుమలత, మున్నానాయక్, సాంసోత్ రాజు నాయక్, షేత్య నాయక్, బిక్య, రాములు, నాయక్, సమ్మయ్య, పున్నంచందర్, అక్షయ్, నవదీప్, భద్రమ్మ, బాజు, బిచిని, మంగమ్మ, సరిత పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ హామీలు అమలు చేయాలి

ప్రారంభమైన సీపీఐ ప్రజా పోరుయాత్ర - ఎరుపు మయంగా మారిన బయ్యారం పోరుగడ్డ - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు





నవతెలంగాణ - బయ్యారం

తెలంగాణ విభజన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ హామీల అమలుకై సీపీఐ ప్రజా పోరుయాత్ర చేపట్టడం జరుగుతుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. సీపీఐ ప్రజా పోరుయాత్ర బహిరంగ సభ సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా పోరు యాత్ర శనివారం నుండి ఏప్రిల్ 5వ తారీఖు వరకు కొనసాగుతుందని తెలిపారు.బయ్యారంలో ఉక్కుపరిశ్రమ, కాజీపేటలో రైల్వే పరిశ్రమ స్థాపించాలని, ములుగులో గిరిజన విశ్వవిద్యాలయానికి తగిన నిధులు కేటాయించాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలలో ఇల్లు వేసుకుని నివసిస్తున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని, బొగ్గు గనులు ప్రైవేటీకరణ నిలిపివేయాలని, సింగరేణి ఆధ్వర్యంలో మైనింగ్ నిర్వహించాలని, హైదరాబాద్ నుండి జనగామ వరకు ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేయాలనే ప్రధానమైన డిమాండ్‌తో ఈ పోరు యాత్ర కొనసాగుతుందని పేర్కొన్నారు. విభజన చట్టంలో పేర్కొన్నట్టుగా విభజన హామీలను నెరవేర్చాలంటూ సీపీఐ ఆధ్వర్యంలో ప్రజాపోరు యాత్రను బయ్యారంలో రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు శనివారం ప్రారంభించారు. ఈ యాత్ర ప్రారంభానికి ముందుగా బయ్యారం గాంధీ సెంటర్లో జరిగిన సభను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. సీపీఐ ప్రజల పక్షాన ఉంటుందని ప్రశ్నించడమే పార్టీ యొక్క లక్ష్యంగా పేర్కొన్నారు. బయ్యారంలో యాత్ర ప్రారంభానికి గల కారణం వివరిస్తూ విభజన చట్టంలో బయ్యారం ఉక్కు పరిశ్రమ కూడా ఉందని అందుకే ఈ గ్రామం నుంచి ప్రజా పోరు యాత్రను ప్రారంభిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సీపీఐ పార్టీకి వంద సంవత్సరాలు చరిత్ర ఉందని అనేక పార్టీలకు వస్తూ ఉంటాయి పోతుంటాయి ప్రజల పక్షాన సీపీఐ పార్టీ నిలిచి ఉంటుందని అదే సీపీఐ పార్టీ అన్నారు. కమ్యూనిస్టు పార్టీలు పోరాటం మొదలు పెడితే విజయం తప్పక సాధిస్తామని ప్రజల్లో విశ్వాసం ఉందని అని పేర్కొన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తుందని ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చక పోగా ప్రధాన పరిశ్రమలను రైల్వే లాంటి వాటిని కూడా వదలకుండా అనుకూలమైన వ్యక్తులకు ధారాదత్తం చేస్తూ వస్తుందన్నారు. రైతులకు ఎరువుల ధరలు పెంచి మహిళలకు గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న బిజెపికి కాలం దగ్గర పడిందన్నారు. మోడీ అబద్ధాల కోరని ఆదానీ అంబానీ లాంటి వాళ్లకే దేశంలో సంపాదనంత కట్టబెడుతూ ఆనందం పొందుతున్నారని ఆయన దుయ్యబట్టారు. దేశంలో 90శాతం ఆదాయం సంపన్నులకు చేరుతుందని 10 శాతం ఆదాయం మాత్రమే పేదల వద్ద ఉంటుందని ఇది దేశంలో అంతరాలను సృష్టిస్తుందన్నారు. మతం పేరుతో మత విశ్వాసాల పైన రాజకీయాలు చేస్తూ ప్రజలను వహించడమే బిజెపి తీరుగా మారిందన్నారు. 1000 సంవత్సరాల చరిత్ర కలిగిన మత విశ్వాసాలను నిన్న మొన్న పుట్టిన పార్టీ ఏ రకంగా ఉపయోగిస్తుందని ప్రజలకు వివరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ అన్న మాటలను తాను సమర్థిస్తున్నానని చేతనైతే తనను శిక్షించాలని ఆయన సవాల్ చేశారు. రాహుల్ గాంధీ కమ్యూనిస్టు పార్టీ పైన విజయం సాధించాలని ఆయన ప్రజల ఆలోచన విధానాన్ని గౌరవిస్తామని బిజెపి మాత్రం ఎవరిని వదలకుండా అందరూ నాశనం కావాలని ఆలోచన విధానంతో ప్రతిపక్షాలను అక్రమంగా శిక్షించే పనులు చేస్తుందన్నారు. లలిత మోడీ నీరజ్ మోడీ లాంటి పేర్లను ఉటంకించే సమయంలో రాహుల్ చేసిన వ్యాఖ్యలు ఆసరా చేసుకొని రాజకీయ కక్ష ఏంటి అని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో సైతం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రాల్లో విభజన చట్టంలో పేర్కొన్న విధంగా బయ్యారం ఉక్కు, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, ములుగు గిరిజన యూనివర్సిటీపైన అఖిలపక్షంగా ఢిల్లీ తీసుకుపోతే కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు ఆయన పేర్కొన్నారు. బిజెపి చేస్తున్న ప్రజా వ్యతిరేక విషయాలపైన బీఆర్ఎస్ పార్టీతో కలిసి పని చేయడానికి తమకు ఏఇబ్బంది లేదని ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజాపోరు యాత్రను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శులు, పోరుయాత్ర కన్వీనర్లు, మండల కార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చిన కేసీఆర్ : మంత్రి సత్యవతి

నవతెలంగాణ-మహబూబాబాద్

నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి సొంతింటి కలను నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్ అని రాష్ట్ర గిరిజన సంక్షేమం మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యులు సత్యవతి రాథోడ్ కొనియాడారు. శనివారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్‌లో మహబూబాబాద్ తహసిల్దార్ ఆధ్వర్యంలో మున్సిపల్ పరిధిలో 58, 59 ప్రభుత్వ ఉత్తర్వుల నిబంధనలతో ప్రభుత్వ భూమిలోని ఇళ్లకు క్రమబద్ధీకరణ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డిలతో కలిసి మంత్రి అర్హులైన నిరుపేదలకు పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిరుపేదలకు నిలువ నీడ కల్పించాలనే గొప్పఉద్దేశంతో ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చి సొంతింటి కలను నెరవేర్చిన మహానుభావుడు కేసీఆర్ అని మంత్రి సత్యవతి రాథోడ్ తెలిపారు.పట్టాలు రానివారు ఆందోళన చెందరాదని అన్నారు. పన్నుల చెల్లింపులుతో అభివృద్ధి వేగవంతంగా ఉంటుందని రోడ్లు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యాలు తప్పనిసరిగా కల్పిస్తామన్నారు. అర్హులైన నిరుపేదల అందరికీ పట్టాలందుతాయని వలస వచ్చిన వారిని ప్రోత్సహించరాదన్నారు. త్వరలోనే సమగ్ర సర్వే చేపడతామని అందరికీ మేలు జరుగుతుందన్నారు. పట్టణం నాలుగు వైపులా జాతీయ రహదారులు వస్తున్నాయని పట్టణ అభివృద్ధి వేగవంతంగా జరుగుతున్నదని ప్రభుత్వ అవసరాలకు కూడా ప్రభుత్వ భూమి అవసరం ఉందని ప్రజలు గుర్తించుకోవాలన్నారు. 350 పడకల ఆసుపత్రిగా ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేసుకున్నామని త్వరలో మెడికల్ కళాశాల పూర్తి స్థాయిలో రూపుదిద్దుకొని నిరుపేద ప్రజలకు ఆధునిక వైద్య సౌకర్యాలతో అందుబాటులోకి రానున్నది అన్నారు. జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జీవో 58 నిబంధనల మేరకు125 గజాల వరకు నిరుపేదలకు ఉచితంగా క్రమబద్ధీకరణ జరుగుతుందన్నారు. అంతకుమించిన ఇంటి స్థలానికి 59 క్రింద క్రమబద్ధీకరణ చేపడుతున్నందున ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. 59 ప్రభుత్వ ఉత్తర్వుల కింద 9 మందికి పట్టాలు చేయడం జరిగిందన్నారు. ఈ పట్టాలు ప్రైవేట్ పట్టాకు సమానంగా అర్హత కల్పిస్తాయన్నారు.మహబూబాబాద్ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ మాట్లాడుతూ నిరుపేదలు కడు బీదరికంతో ఎంతోకాలంగా స్థిర నివాసం ఉంటూ తాము ఉన్న ఇంటికే అనుమతి లేకపోవడం తమ ప్రభుత్వం పేదింటి కలను సాకారం చేయాలని ధృఢ సంకల్పంతో 58, 59 ప్రభుత్వ ఉత్తర్వుల క్రింద నిబంధనలతో అర్హులకు న్యాయం చేయడం జరుగుతున్నదన్నారు. మున్సిపాలిటీలో ప్రతీ వార్డుకు నిధుల కేటాయింపు జరుగుతున్నది అన్నారు. 50 కోట్లతో మునిసిపాలిటీలో అత్యవసరమైన పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వాసుపత్రిని అభివృద్ధి పరచామని మెడికల్ కళాశాల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని దానితో పాటు ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల మంజూరైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్‌డిఓ కొమరయ్య, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, తహసిల్దార్ నాగ భవాని, కౌన్సిలర్లు మార్నేని వెంకన్న, పుష్పలత, శ్రీదేవి, ఫరీదా జిల్లా అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



జీపీలకు జిల్లా స్థాయి జాతీయ అవార్డుల ప్రధానోత్సవం

గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచ్, కార్యదర్శులు మరింత కృషి చేయాలి - వచ్చే ఏడాదిలో జాతీయస్థాయి అవార్డు సాధించాలి - కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య

నవతెలంగాణ - ములుగు



గిరిజన ప్రాంతమైన ఈ జిల్లాలో సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామ అభివృద్ధి కోసం సమిష్టి కృషి వల్లజిల్లాను ప్రగతి పథంలో ప్రత్యేక గుర్తింపు సాధించుకుంటున్నామని జిల్లా కలెక్టర్ ఎస్.క్రిష్ణ ఆదిత్య. అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారం జిల్లాస్థాయి జాతీయ పంచాయతీల అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ ఇలా త్రిపాఠి, జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి, జిల్లా గ్రంధాలయం చైర్మన్ గోవింద నాయక్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పల్లా బుచ్చయ్యలతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతమైన ఈ జిల్లా సర్వతో ముఖాభివృద్ధి కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు సమిష్టి కృషితో పని చేస్తున్నరన్నారు. జిల్లాస్థాయి జాతీయ పంచాయతీల అవార్డు ప్రక్రియ నిరంతరంగా ఉంటుందని గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని అందుకు సర్పంచులు, కార్యదర్శులు ప్రణాళిక బద్ధంగా స్కూల్ బిల్డింగ్, సిసి రోడ్ల నిర్మాణం, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ ధామాలు క్లీన్ అండ్ గ్రీన్, బాల్యవివాహాల నిర్మూలన, స్వచ్ఛ భారత్ వంటి అంశాలలో ప్రజలతో సమన్వయం చేసుకుంటూ గ్రామలను ప్రగతి పథంలో నడిపించేందుకు నిర్విరామంగా కృషి చేయాలని అప్పుడే జిల్లా స్థాయి నుండి రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయిలో కూడా అవార్డులు పొందవచ్చని ఆయన అన్నారు. మేడారం జాతర నిర్వహణలో పంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారులు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలో 9 అంశాలపై 27 అవార్డులు ప్రధానోత్సవం చేశామని తెలిపారు. 27 మంది అవార్డులు పొందిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ రానున్న రోజులో మీపై ఎక్కువ బాధ్యత ఉంటుందని పోటీతత్వం కూడా అలవర్చుకోవాలని ఆయన సూచించారు. గ్రామాలలో ప్లాస్టిక్ నిర్మూలన కై ప్లాస్టిక్ డ్రైవ్ చేస్తూ రీసైకిలింగ్ చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అటవీ ప్రాంతమైనందున చెట్లను సంరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాస్థాయి జాతీయ అవార్డుల ప్రధానోత్సవం ఈ ప్రక్రియ నిర్వీరమంగా కొనసాగుతుందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం జిల్లా అధికారులు అందరూ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ గ్రామాలలో సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగేలో కృషి చేస్తున్నారన్నారు. ఈనెల 30వ తేదీన రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. మన జిల్లా నుండి కుడా ఒక గ్రామ పంచాయితీకి రాష్ట్రస్థాయి అవార్డు తీసుకువారాలన్నారు. గ్రామ సర్పంచులు, కార్యదర్శులు జనాభాను బట్టి నివేదికలు రూపొందించుకున్నట్లయితే చేసిన పనులు డాక్యుమెంటరీ రూపంలో వీడియోలు, ఆడియోలు రూపొందించుకున్నట్లయితే వాటిని రాష్ట్రస్థాయికి జాతీయ స్థాయికి పంపిస్తామని తెలిపారు. రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి అవార్డులు సాధించడానికి సమిష్టి కృషి అవసరమని ఆమె అభిప్రాయం స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పేదరికం నిర్మూలన, ఆరోగ్యకరమైన, పిల్లల స్నేహ పూర్వక, మహిళా స్నేహ పూర్వక, క్లీన్ అండ్ గ్రీన్, సుపరిపాలన, నీటి, స్వయం సమృద్ధి, సామాజిక భద్రత వంటి కూడిన తొమ్మిది అంశాలలో ఎంపిక చేసిన గ్రామపంచాయితీలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గ్రామ సర్పంచులకు కార్యదర్శులకు ఫీల్డ్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి, గోవిందరావుపేట ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటిసిలు పాయం రమణ, తల్లాడ పుష్పలత, జెడ్పి సీఈవో ప్రసన్న రాణి, డిఆర్డిఓ నాగపద్మజ, మండల ప్రత్యేక అధికారులు, డాక్టర్ అప్పయ్య భాగ్యలక్ష్మి, తులా రవి, భాగ్యలక్ష్మి, డిఈఓ జి పానిని, డిపిఓ వెంకయ్య డిఎల్‌పిఓ దేవరాజ్, ఎంపీటీసీలు ఎంపీడీవోలు, ఎంపీఓలు,గ్రామ సర్పంచులు,కార్యదర్శులు సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులు హాల్ టికెట్‌లు డౌన్లోడ్ చేసుకోవాలి


వైద్యుల సూచనలు పాటిస్తూ మహిళలు సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలి - మహిళల ఆరోగ్యం పై అవగాహన అవసరం - జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య



నవతెలంగాణ - ములుగు

పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు బీఎస్ఈ.తెలంగాణ.జీవోవీ.ఇన్ వెబ్ సైట్‌లో హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు 2022-23 విద్యా సంవత్సరానికి గాను 10వ తరగతి వార్షిక పరీక్షలు ఏప్రిల్ 3 తేదీ నుండి 13వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలకు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల నుండి మొత్తం 3170 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరుకానున్నారు.ఇందులో 1505 మంది బాలికలు, 1665 మంది బాలురు హాజరుకానున్నారు. ఇందులో జిల్లా పరిషత్ విద్యార్థులు 864, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 26 మంది, గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు 596 మంది, కస్తూరిబా గాంధీ పాఠశాలల విద్యార్థినిలు 232 మంది, తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్ విద్యార్థులు 287 మంది, అన్ని రకాల గురుకులాల నుండి 677 మంది, ప్రైవేటు పాఠశాలల నుండి 488 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. పదవ తరగతి పరీక్షలు ఈసారి రెండు పేపర్లు కాదు ఒకటే పేపర్ మాత్రమేనని, పరీక్షల నిర్వహణ సమయం ఉదయం 9.30 గంటల నుండి 12.30 గంటల వరకు జరుగనున్నాయని కలెక్టర్ అన్నారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న మొత్తం జనాభా రెండు లక్షల 8 వెల మందికి గాను ఇప్పటి వరకు ఒక లక్ష 22 వేల 662 మందికి కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. 16,692 మందికి రీడింగ్, 11,528 మందికి ప్రిస్క్రిప్షన్ కంటి అద్దాలు పంపిణీ చేశామని కలెక్టర్ వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 13 శాతం కంటి అద్దాలు పంపిణీ చేశామని, కంటి వెలుగు కార్యక్రమం మే, 15 వరకు కొనసాగుతుందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లాకు రెండు బస్ డిపోలకు ములుగు, ఏటూరునాగారంలో భూమి పర్శిలించమని, త్వరలో టిఎస్ఆర్టి సిఎండికి ప్రతిపాదనలు పంపిస్తామన్నారు. జిల్లాలో త్రాగునీరు సరఫరా పై నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నామని, వేసవిలో త్రాగునీటి సమస్య లేకుండా కొత్త పైప్ లైన్ పనులను రెండు వారాలలో పూర్తి చేస్తామన్నారు. మహిళ ఆరోగ్యం ఇంటికి సౌభాగ్యం అనే లక్ష్యంతో మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ప్రత్యేకంగా 100 ఆరోగ్య మహిళా కేంద్రాలను ప్రారంభించిందని, అందులో భాగంగా మన జిల్లాలో 2 ఆరోగ్య మహిళా కేంద్రాలను ఏదిరా, రొయ్యురులో ఏర్పాటు చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రతీ మంగళవారం ఈ కేంద్రాలలో మహిళలకు పరీక్షలు నిర్వహించి తదుపరి చికిత్స అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మహిళలకు 8 విభాగాల్లో పరీక్షలను చేయడం జరుగుతుందని, ప్రాథమిక డయాగ్నొస్టిక్, క్యాన్సర్ స్క్రీనింగ్, సూక్ష్మ పోషక లోపాలు, మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు, పిఐడి, పిసిఓఎస్, కుటుంబ నియంత్రణ, రుతుస్రావ సమస్యలు, మెనోపాజ్ మేనేజ్మెంట్, లైంగిక వ్యాధులు, శరీర బరువు అంశాలు పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, వ్యాధి నిర్ధారణ జరిగినవారికి తదుపరి చికిత్సను పూర్తిఉచితంగా అందించేందుకు ఆరోగ్య మహిళా కేంద్రాలు దోహదపడతాయన్నారు. వైద్యుల సూచనలు తూచా తప్పకుండా పాటించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

గీత కార్మికుడికి గాయాలు



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు పొన్నం సోమయ్య శనివారం తాటి చెట్టు పై నుండి కింద పడడంతో తీవ్ర గాయాలయ్యాయి. గాయాలైన సోమయ్యను కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు మెరుగైన వైద్యం కోసం వరంగల్‌కు తరలించారు. వృత్తిరీత్యా తాటి చెట్టు ఎక్కేందుకు వెళ్లిన సోమయ్య ప్రమాదవశాత్తు కింద పడడంతో గాయాలయ్యాయని,సోమయ్య కుటుంబాన్ని ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేయాలని గ్రామస్తులు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కోరారు.

విద్యుద్ఘాతంతో యువరైతు మృతి

నవతెలంగాణ-పాలకుర్తి



పంటను కాపాడుకోవాలనుకుంటే ప్రాణం పోయింది. కోతులు, అడవి పందుల బెడద నుండి పంటను కాపాడుకునేందుకు పొలం గట్లచుట్టూ ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ ప్రాణం తీసింది. దీంతో భార్యతో పాటు చిన్నారులు అనాథలైన సంఘటన మండలంలోని చెన్నూరులో చోటుచేసుకుంది. గ్రామస్తులతో పాటు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చెన్నూరు గ్రామానికి చెందిన బాలబోయిన నాగరాజు (35) వ్యవసాయంతో పాటు ప్రైవేటు ఆర్టీసీ బస్సు డ్రైవర్‌గా పనిచేస్తాడని తెలిపారు. తనకున్న వ్యవసాయ భూమిలో వరి పంటను సాగు చేసుకున్నాడని కోతులతో పాటు అడవి పందుల భారి నుండి పంటను కాపాడుకునేందుకు ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేసి కరెంటును అమర్చాడని తెలిపారు.పొలానికి యూరియా చల్లేందుకు వెళ్లిన నాగరాజు పంటను కాపాడుకునేందుకు ఏర్పాటు చేసిన కరెంటు సరఫరా అవుతున్న ఫెన్సింగ్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. దీంతో చెన్నూరులో విషాదం నెలకొంది. మృతుడి భార్యతో పాటు చిన్నారులు, కుటుంబ సభ్యుల రోధనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. మృతుడి భార్య కోమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తాళ్ల శ్రీకాంత్ తెలిపారు. శవపంచనామా చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఆసుపత్రికి తరలించారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

కుటుంబ కలహాలతో పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని థానేదార్‌పల్లి గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం మండలంలోని తానేదార్ పల్లి గ్రామానికి చెందిన రాగుల రమేష్(36), 2004లో స్వప్నతో వివాహమైంది. రమేష్ కుటుంబాన్ని పట్టించుకోకుండా ఉంటున్నాడని తరచూ భార్యాభర్తలకు తరచూ గొడవలు జరుగుతుండేవని, ఎందుకు మద్యం తాగుతున్నావని మందలించడంతో మనస్థాపానికి గురై మరణించినట్లు తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడి సోదరుడు రాగుల రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాఘవేందర్ తెలిపారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రతిజ్ఞ

నవతెలంగాణ-మహబూబాబాద్

స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా నిర్వహిస్తున్న స్వచ్ఛతోత్సవ్ కార్యక్రమంలో ఉమెన్ ఐకాన్ లీడింగ్ అవార్డ్స్‌లో భాగంగా బంగారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ప్రసన్న రాణి సిబ్బంది మెప్మా ఆర్పీలతో కలిసి పబ్లిక్ టాయిలెట్ వాడకంపై అవగాహన కల్పిస్తాననిప్రతిజ్ఞ చేయించారు. మహబూబాబాద్ మున్సిపాలిటీలో స్వచ్ఛభారత్ మిషన్, తెలంగాణ పట్టణ ప్రగతి సందేశాన్ని ప్రచారం చేస్తానని, పరిశుభ్రత వైపు నేను వేసే ప్రతి అడుగు నా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిశుభ్రంగా మార్చడంలో సహాయపడుతుందని నాకు నమ్మకం ఉందని, నేను నా మహబూబాబాద్ పట్టణం, నగరాన్ని ప్రేమిస్తున్నానని, పరిశుభ్రంగా ఉంచుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీహరి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ క్రాంతి, మెప్మా సీఎల్ ఆర్పీలు జహెరా, ఉమ ఆర్పీలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణీలకు శ్రీమంతాలు

నవతెలంగాణ-గార్ల

గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం పట్ల దష్టిసారించడం వలన పుట్ట బోయే బిడ్డలు, తల్లులు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ భూక్య రాంబాయి, సూపర్ వైజర్ బీరగాని గోపమ్మలు అన్నారు. మండలంలోని పుల్లూరు సెక్టర్ పరిధిలో ఉన్న రాజు తండా గ్రామంలో అంగన్ వాడి కేంద్రంలో పోషణ పక్షాల లో భాగంగా శనివారం గర్భిణిలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ గోపమ్మ మాట్లాడుతూ అంగనవాడీ కేంద్రాల ద్వారా గర్భిణి లకు,బాలింతలకు, చిన్నారులకు పాలు,గుడ్లు, పిండి పదార్థాలతో కూడిన పౌష్టికాహారం అందిస్తున్నారని వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.మహిళలు ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్లు, ఖనిజాలు కలిగిన ఆహార పదార్థాలు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటీసి బానోత్ మంజుల, అంగన్ వాడీ టిచర్‌లు విజయ,జ్యోతి, వీరమ్మ, పంచాయతీ కార్యదర్శి జి. అనిల్, ఏఎన్ యం సునీత,గర్భిణీలు,బాలింతలు తదితరులు ఉన్నారు.

అక్రమ మట్టి తవ్వకాలు...

చర్యలు తీసుకుంటాం - తహసీల్దార్ శివాని

నవతెలంగాణ-దంతాలపల్లి



మండల పరిధిలోని చెరువులు, కుంటలు అనే తారతమ్యం లేకుండా తవ్వకాసురులు రాత్రులు, పగలు, తేడా లేకుండా మట్టి తవ్వకాలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రంలోని పెద్ద చెరువు పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా తనదైన శైలిలో మూడు రోజుల నుండి తవ్వకాలు నిర్వహిస్తూ, సొమ్ము చేసుకుంటున్న తవ్వకాసురుల ఆటలు కొనసాగుతున్నాయని మండల ప్రజలు శనివారం విమర్శిస్తున్నారు. అనుమతులు లేని తవ్వకాలు చేస్తున్నారని నమ్మదగిన ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత అధికార యంత్రాంగం పలుమార్లు మందలించిన కూడా అధికారులను లెక్కచేయకుండా చూసీచూడనట్లు వ్యవహరించడం పట్ల అధికారులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ, సొమ్ము చేసుకుంటున్న అక్రమ వ్యాపారులను అదుపులోకి తీసుకుని చర్యలు తీసుకుంటామన్నారు. ఇసుక రవాణా నిర్వహించే బడుగు బలహీన వర్గాల వారిని అడ్డుకుని చట్టపరమైన కేసులు పెట్టి, నిందితులను శిక్షార్హులుగా గుర్తిస్తున్న అధికారులకు అక్రమ తవ్వకాల చీకటి వ్యాపారం కనిపించడం లేదా..? అంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పేదవారికి ఒక న్యాయం, ధనికులకు మరొక న్యాయం అన్న చందంగా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. గతంలో కూడా పెద్ద చెరువులో తవ్వకాలు చేసి ముదిరాజుల జీవనోపాధి పై దెబ్బకొట్టు తున్నారని ముదిరాజ్ సంఘం పెద్దలు స్థానిక అధికారులకు తెలియపరిచిన మళ్లీ అదే రీతిలో వ్యవహరిస్తున్న తీరు.. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామస్తులకు ముదిరాజులకు న్యాయం చేయాలని కోరుతున్నారు.ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని దంతాలపల్లి తహసిల్దార్ శివాని అన్నారు. గత మూడు రోజుల నుంచి మట్టితోవ్వకాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి రావడంతో పలుమార్లు మందలించిన కూడా అదే తీరు కొనసాగిస్తే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

చిరుధాన్యాలతోనే ఆరోగ్యం : ప్రిన్సిపల్ సుమలత

నవతెలంగాణ-బచ్చన్నపేట

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించడానికి చిరుధాన్యాలే ముఖ్యమని ప్రిన్సిపల్ సుమలత అన్నారు. శనివారం మండల కేంద్రంలోని వాణి ఉన్నత పాఠశాలలో చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని ఆరోగ్యకరమైన పదార్థాలను ప్రతి ఒక్కరు తీసుకోవలసిన అవసరం ఈరోజుల్లో ఎంతైనా ఉందన్నారు. అలాగే తమ ఇరుగు పొరుగు వారికి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కవిత, జ్యోతి, వనజ, రజని,విజయలక్ష్మి, కౌసల్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైళ్ల రాకపోకల గురించి విద్యార్థులకు అవగాహన


నవతెలంగాణ-బచ్చన్నపేట



రైళ్ల రాకపోకల గురించి విద్యార్థులకు శనివారం జనగామ రైల్వే సూపరిండెంట్ వీరభద్రయ్య అవగాహన కల్పించారు. 5ఈ ఛాంపియన్ ప్రొఫైల్ ఇనిషియేటివ్‌లో భాగంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల-బచ్చన్నపేట,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల-పాలకుర్తి విద్యార్థులకు జనగామ రైల్వేస్టేషన్ స్టేషన్ సందర్శన ఏర్పాటు చేయటం జరిగింది. స్టేషన్ సూపరిండెంట్ విధులు, రైల్వే ట్రాక్ మీద బండ్లు ఏ విధంగా వెళ్తాయి, సిగ్నలింగ్ వ్యవస్థ ఎలా పనిచేస్తుంది ఎమర్జెన్సీ సర్వీస్ఎలా పనిచేస్తుంది జీఆర్‌పి ఎలా పనిచేస్తుంది రైల్వేలో ఉండే ఉద్యోగాల గురించి,వారి విధుల గురించి, సౌకర్యాల గురించి ఇంకా అనేక విషయాలు విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.సిగ్నలింగ్ గురించి ప్రత్యక్షంగా చూపించడం జరిగింది. స్టేషన్ సూపరింటెండెంట్ వీరభద్రయ్య అన్ని వివరాలు తెలియజేయడం జరిగింది. 5ఈ ఛాంపియన్ వాలెంటర్స్ గుగ్గిళ్ల రవికుమార్, మీసాల శేఖర్ వారు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు చేయూతనందించాలి

నవతెలంగాణ-తొర్రూరు



పేద విద్యార్థులకు దాతలు, స్థానికులు చేయూతనందించాలని ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల కోరారు.శనివారం డివిజన్ కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి, పెన్నులు, వాటర్ బాటిళ్లను అందజేశారు. స్థానికులు చలువాది సత్యనారాయణ, అనుపమ దంపతుల సహకారంతో అందించిన విద్యా సామాగ్రిని దాతలు, పాఠశాల ప్రత్యేక అధికారి బి. శైలజతో కలిసి విమల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విమల మాట్లాడారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివే ప్రతిభగల పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలతో పాటు దాతలు మౌలిక సౌకర్యాల కల్పనకు సహకరిస్తే విద్యలో రాణిస్తారని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులు ప్రతిభలో ఎవరికీ తీసి పోరని, వారి నైపుణ్యాలను వెలికి తీసేందుకు స్థానికులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల,మణెమ్మ, విజయ, వెంకటలక్ష్మి, రజిత, మాధవి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షలకు 93 మంది గైర్హాజరు

నవ తెలంగాణ - జనగామ కలెక్టరేట్

జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 18 పరీక్షా కేంద్రాల్లో శనివారం జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలకు 93 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు డిఐఈఒ బైరి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విభాగంలో 97.33 శాతం, ఒకేషనల్ విభాగంలో 91.79 శాతం మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు పేర్కొన్నారు. జనగామలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలను డిఐఈఒ బైరి శ్రీనివాస్, దేవరుప్పుల కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని డిఇసి సభ్యులు అంజనేయ రాజు, వి.లలిత సందర్శించినట్లు చెప్పారు.

సీపీఆర్‌పై విద్యార్థులకు అవగాహన



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల సమీపంలో శ్రీనివాస్ నగర్ కాలనీలోని డాక్టర్ మాచర్ల భిక్షపతి ఆధ్వర్యంలో శనివారం శ్రీ గాయత్రి డిగ్రీ కళాశాలలో గుండెపోటుకు గురైనప్పుడు సీపీఆర్ ఏ పద్ధతిలో చేసి ప్రాణాలు కాపాడవచ్చు అని అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. లైవ్‌లో డాక్టర్ కల్నాల మాచర్ల బిక్షపతి ముదిరాజ్ డిగ్రీ కళాశాలలో 300 మంది పైగా విద్యార్థులకు అవగాహనను కల్పించిన బిక్షపతికి కళాశాల యజమాన్యం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ అవకాశం కల్పించిన కళాశాల యజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నర్సయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని బ్రాహ్మణపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి తిమ్మాపురం గిరిజన గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యుడు కారం నిఖిల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని గర్భిణీ స్త్రీలుకు, బాలింతలకు, చంటి పిల్లలకు, బీపీ, షుగర్ పేషెంట్లకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేసినట్లు తెలిపారు. గ్రామంలోని మరో 35 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేసినట్లు నిఖిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ మౌనిక, ఏఎన్ఎం సీతారావమ్మ, ఆశలు రాణి, పూలమ్మ, సులోచన, నాగమణి, లక్ష్మీబాయి, ఏఎన్ఎం అరుణలు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన



నవతెలంగాణ-గోవిందరావుపేట

చిరుధాన్యాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం మండలంలోని చల్వాయి కస్తూరిబా గాంధీ విద్యాలయం బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓ జి.మల్లీశ్వరి హాజరై మాట్లాడారు. కిషోర్ బాలికలు చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా రోగ నిరోధక శక్తిని శరీరంలో పెరుగుతుందని, ఈ చిరు ధాన్యాలలో అండ కొర్రలు, అరికలు,ఊదలు,సామలు, ఉలువలు, జొన్నలు, వంటి చిరుధాన్యాలను తీసుకోవడం వల్ల నరాల బలహీనతను రక్తహీనతను అధిగమించవచ్చని అన్నారు. శరీరంలో కొవ్వు కొలెస్ట్రాల్ సమస్యలు ఉండవని తెలిపారు. జీర్ణశక్తిని పెంపొందిస్తుందని అన్నారు. అనంతరం వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత అనే అంశంపై అవగాహనకల్పించారు. ఎప్పటికప్పుడు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడంతోపాటు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఆరోగ్యంగా ఉండడంవల్ల జబ్బులు మన చాయాలకు కూడా రావని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ టి. అనంతలక్ష్మి, ఐసిడిఎస్ తాడువాయి బ్లాక్ కోఆర్డినేటర్ ఎస్.శ్రావణి, కేజీబీవీ ఎస్ఓ వెంకటలక్ష్మి, ఏడబ్ల్యూటిఎస్ మోక్షారాణి, అరుంధతి, అలివేలు పాల్గొన్నారు.

మొద్దులగూడెంలో ఐసీడీఎస్ పోషణ పక్షం



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని మొద్దుల గూడెం గ్రామంలో అంగన్వాడి సెంటర్లో శనివారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ కళావతి మాట్లాడుతూ చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి అధికంగా సమకూరుతుందన్నారు. ఈ విషయాన్ని కిషోర్ బాలికలు గ్రహించాలని అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. చిరుధాన్యాలలో విటమిన్ సి అధికంగా ఉండడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఎదుగుదల ఉంటుందన్నారు.చిరుధాన్యాల గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవాలని పోషణ పక్షం ద్వారా వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.కుటుంబంలోని ప్రతి ఒక్కరికి చిరుధాన్యాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం పరిశుభ్రత పై కూడా పిల్లలకు పూర్తిస్థాయిలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడబ్ల్యూటిఎస్ రజిత, సునీత, విజయ, ఎన్ఎమ్.సంపూర్ణ, ఆశ నాగలక్ష్మి, కేర్ ఇండియా సిఆర్పిఎస్ సాయి ప్రియ, రూప్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

జన చైతన్య యాత్రను జయప్రదం చేయండి

సీపీఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య



నవతెలంగాణ-జఫర్‌గఢ్

బీజేపీ, ఆర్ఎస్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలోరాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జన చైతన్య యాత్ర జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం జన చైతన్య యాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. మాట్లాడుతూ ఈనెల 27న నుండి 29 వరకు జనగామ జిల్లా కేంద్రంలో జన చైతన్య యాత్ర కొనసాగుతుందని తెలిపారు.ఈయాత్రకు మండలంలోని కమ్యూనిస్టులందరూ, మేధావులు, రైతులు, కార్మికులు, మహిళలు, యువత అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. బిజెపి మతోన్మాద, కార్పోరేట్ విధానాలకి వ్యతిరేకంగా సంక్షేమ, మతసామరస్యం,ప్రజాస్వామ్యం సామాజిక న్యాయం పరిరక్షణ కోసం సిపిఎం జన చైతన్య యాత్ర చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో రాపర్తి సోమయ్య, కాట సుధాకర్,యాదవ్,సమ్మయ్య, నక్కయాకయ్య,కాట భాస్కర్,తాటికాయల కుమార్, ఎండి శంషుద్దీన్, నీరటి యాదగిరి, ఆకుల జంపయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్న కేంద్రం

సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు



నవతెలంగాణ-జఫర్‌గఢ్

ఎనిమిదేళ్ల మోది పాలనలో దేశానికి అప్పులు తప్ప మిగిలింది ఏమీ లేదు అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ఇష్టానుసారంగా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి అన్నారు. శనివారం మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సిపిఎం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలువురు వివిధ పార్టీల నుండి పలువురు యువకులు పార్టీలో చేరారు. వారిని పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మత రాజకీయాలని నమ్ముకొని రాజకీయం చేస్తున్నారని ముస్లిం క్రైస్తవులు దళితులు ఆదివాసులు కమ్యూనిస్టులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. రాజకీయ లబ్ధి కోసం మతాన్ని కులాన్ని నిర్దాక్షిణంగా వాడుకుంటుందన్నారు. మోడీ పాలన కార్పొరేట్లకు కాసుల పంట కురిపిస్తుందని ప్రభుత్వ రంగ సంస్థలన్నీ అదానీ, అంబానీ వంటి బడా పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్నారన్నారు.ఎన్డీఏ హయంలో పేదలు మరింత పేదలుగా సంపన్నులు కుబేర్లుగా మారుతున్నారని అన్నారు. అందుకే మానవ అభివృద్ధి సూచిలో భారత్ అట్టడుగు స్థాయికి పడిపోయిందని వివరించారు. కనీస అవసరాలు అయినా విద్యా, వైద్యం, ఉపాధి, గూడు, భూమి, పేదలకు దక్కడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సభ్యులు చందు నాయక్ ఎండి షబానా, మండల కార్యదర్శి రాపర్తి సోమయ్య, మండల కమిటీ సభ్యులు గుండెబోయిన రాజు, వడ్లకొండ సుధాకర్, గ్రామ నాయకులు ఎండి శంషాబాద్, వేల్పుల చిన్న రాములు, వడ్ల కొండ రాజు, గంగరాజు, ఉప్పునూతల మల్లయ్య, నక్క సమ్మయ్య, కుక్కల శోభ, శృతి, రజిత, పద్మ, యశోద తదితరులు పాల్గొన్నారు.

ప్రజల రక్షనే పోలసుల ధ్యేయం : ఏఎస్పీ

నవతెలంగాణ-వాజేడు

ప్రజల రక్షణ పోలీసుల లక్ష్యం అని ప్రజలు తమ సమస్యలు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయడం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలి తప్ప మావోయిస్టులను ఆశ్రయించి జీవితాన్ని జైలు పాలు చేసుకోవద్దని ఏఎస్పి ఎటూరునాగారం సిరిశెట్టి సంకీత్ అన్నారు. వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సివిక్‌యాక్షన్ ప్రోగ్రాంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోలీసులు ప్రజల రక్షణ కోసం వారి జీవితాలని పనంగా పెట్టే పనిచేస్తున్నారని ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని కోరారు. ఏజెన్సీ మావోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడం వల్ల సమస్యల పరిష్కారం కోసం మావోయిస్టులను ఆశ్రయించకూడదని అన్నారు. మావోయిస్టులను ఆశ్రయించి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దని,మావోయిస్టులకు సహకరించి జైలు పాలు కావొద్దని హెచ్చరించారు. సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్‌లో మెడికల్ క్యాంప్, వాలీబాల్ క్రీడలు నిర్వహించారు. అనంతరం క్రీడాకారులకు వాలీబాల్, నెట్, టీషర్టులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరీష్ రుద్ర, భద్రతా బలగాలు పాల్గొన్నాయి.



తెలంగాణ పథకాలు దేశానికి ఆదర్శం : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలే దేశానికి ఆదర్శమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ఘనంగా జిల్లా స్థాయి జాతీయ పంచాయతీ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో నిర్వహించారు. ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి శాఖ(9)వివిధ కేటగిరీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన జనగామ జిల్లాలోని (36) గ్రామ పంచాయతీలకు అవార్డులను మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం నాడు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అవార్డులు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ గతంలో సర్పంచులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామ పంచాయతీల్లో, గ్రామాల్లో మంచినీటికి, కరెంటుకు, కిరాయిలకు కూడా నిధులు ఉండేవి కావు అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యేల డబ్బులు సరిపోయేవి కావన్నారు.సర్పంచులు అప్పుల పాలు అయ్యేవారు అని తెలిపారు.సీఎం కెసీఆర్ గారు 40 వేల కోట్లు ఖర్చు చేసి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నల్లాల ద్వారా నీరిస్తున్నరు అని అన్నారు.గ్రామ పంచాయతీలకు కనీసం నిర్వహణ బాధ్యతలు, ఖర్చులు లేకుండా మంచినీరు అందుతున్నది అని తెలిపారు. మహిళలు బిందె పట్టి, రోడ్డు ఎక్కి నీటి కోసం వెళ్లే పరిస్థితి లేదన్నారు. చస్తే దహనసంస్కారాలు చేయాలంటే ఎంత తిప్పలు పడేది..?ఇవ్వాళవైకుంఠ ధామాలు వచ్చాయి. చివరకు చెత్త ఎత్తాలంటే కూడా తిప్పలు ఉండే సకల సదుపాయాలు కల్పించే విధంగా గ్రామాలను సీఎం కెసిఆర్ ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు బ్యాటరీ వీల్ చైర్స్, ల్యాప్ టాబ్స్, ఫోన్లను మంత్రి అందచేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు డాక్టర్ తాటి కొండ రాజయ్య, ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, జెడ్పీ చైర్మ న్ సంపత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన త ర్వాత గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందుతున్న తీరును వివరించారు. జిల్లా కలెక్టర్. సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేయుటకు మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్,ప్రాజెక్ట్ డైరెక్టర్ జి. రామిరెడ్డి, జెడ్పీ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, వసంత, జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన సర్పంచులు, కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు సాధనే లక్ష్యంగా హమాలీల పోరాటం

జిల్లా కేంద్రంలో హమాలీల భారీ ర్యాలీ - సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల మంది హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు సాధనే లక్ష్యంగా పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ హెచ్చరించారు. శనివారం సిఐటియు ఆధ్వర్యంలో హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ మార్కెట్ నుండి ధర్నా చౌక్ వద్దకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హమాలీ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమ్మరికుంట్ల నాగన్న అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. హమాలి కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని, బరువులు మోస్తూ, దుమ్ము, ధూళి పిలీస్తూ అనేక ఆరోగ్య సమస్యలకి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. భవన నిర్మాణ కార్మికుల వలే హమాలి కార్మికులకు కూడా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రమాద బీమా సౌకర్యం హమాలీలకు లేకపోవడం శోషనీయమన్నారు. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, కార్మికులకు ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని, 50 ఏళ్లు దాటిన కార్మికులకు 6000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

హమాలీలకు అండగా సీపీఎం :

సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

హమాలీ కార్మికులు వెల్ఫేర్ బోర్డు కోసం సాగిస్తున్న పోరాటలకు సీపీఎం అండగా ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ తెలిపారు. శనివారం హమాలీ కార్మికుల ధర్నా కార్యక్రమంలో పాల్గొని మద్దతు ప్రకటించి ప్రసంగించారు. హమాలీ కార్మికుల డిమాండ్ చాలా న్యాయమైందని, హమాలీ కార్మికుల ఆగ్రహానికి గురి కాక ముందే ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రేఖం శ్రీనివాస్, పోతుగంటి మల్లయ్య, తోట శ్రీనివాస్, బత్తుల వెంకన్న, మోహన్, రవి, సేవ్యా లక్ష్మణ్, బాలు, కాంతి, గుట్టయ్య, ఐలయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

దేశంలో ఫాసిస్ట్ పాలన నిర్వహిస్తున్న బీజేపీ ప్రభుత్వం

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య



నవతెలంగాణ-మహబూబాబాద్

బీజేపీ ప్రభుత్వం దేశంలో పాసిస్టు పాలన నిర్వహిస్తుందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ.నాగయ్య విమర్శించారు. శనివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శుల సమావేశం అల్వాల వీరన్న అధ్యక్షతన స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జి.నాగయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మోది పాలన వచ్చి 9 సంవత్సరాలు కావస్తున్న కేంద్రంలోని బిజెపి పాలనలో నాటి బ్రిటిష్ నియంతృత్వ పాలన పునరావతం అవుతుందని విమర్శించారు. భారత్లో ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ప్రజలంతా ఏకం కావాలన్నారు.ఆర్ఎస్ఎస్ కనుసన్నాల్లో బిజెపి పాలన కొనసాగుతుందని ఇది దేశానికి ప్రమాదకరమన్నారు. ప్రశ్నించే గొంతులపై దాడులు దౌర్జన్యాలు రాజ్యాంగ ఉల్లంఘన రాచక పాలన చేస్తున్నది బిజెపి మోదీ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో అన్ని శక్తులను కూడగట్టి వచ్చే ఎన్నికల్లో బిజెపిని ఓడించి తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. అదేవిధంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ జన చైతన్య యాత్ర ఈ నెల 17వ తారీఖున వరంగల్‌లో ప్రారంభమై ఈనెల 29 వ తారీఖున హైదరాబాద్లో ఇంద్ర పార్క్ దగ్గర ముగిసే సందర్భంగా జరిగే బహిరంగ సభకు వేలాది మంది తరలి వెళ్లాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శెట్టి వెంకన్న, సూర్ణపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కందునూరి శ్రీనివాస్, అంబోతు వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు మండ రాజన్న, మార్తినేని పాపారావు, సమ్మెట రాజమౌళి, బానోతు సీతారాం, కుంట ఉపేందర్, దొడ్డేల రామ్మూర్తి, కుర్ర మహేష్,గునిగంటి మోహన్, మలిగేడు కోటయ్య, బొల్లం అశోక్, హరినాయక్, మండల కార్యదర్శులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి కలెక్టరేట్ ఎదుట హమాలీ కార్మికుల ధర్నా

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తా - ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

హమాలీ వెల్ఫేర్ బోర్డులు తక్షణమే ఏర్పాటు చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట హమాలీలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగూరు రాములు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది అమాలీ కార్మికులు ఉన్నారని వారి సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని తీవ్రంగా మడిపడ్డారు. తెలంగాణ వస్తే హమాలీ కార్మికుల బతుకులు మారుతాయని, బాధలు తీరుతాయని హమాలీ కార్మికులు ఆశించినట్లు తెలిపారు. ఏళ్ల తరబడి హమాలీ కార్మికుల ఎదురుచూస్తున్న వెల్ఫేర్ బోర్డు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులకు ప్రభుత్వం గుర్తింపుకార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు.55సంవత్సరాలు దాటిన హమాలి కార్మికులకు నెలకు 6000 రూపాయల పెన్షన్ ఇవ్వాలన్నారు.హమాలి కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించకుంటే ఏప్రిల్ 27న వేలాది మందితో చలో హైదరాబాద్ మహాధర్నా చేపడతామని హెచ్చరించారు.అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్యకు అందజేశారు.

ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తా : ఎమ్మెల్సీ

జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా హమాలీ కార్మికులు ధర్నా చేపడుతున్న విషయం తెలుసుకొని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అమాలి కార్మికుల వద్దకు వచ్చి హమాలీ కార్మికుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ హమాలీ కార్మికుల వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. శాసనమండలిలో సైతం కార్మికుల గురించి చర్చ చేస్తానని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డికి హమాలీ యూనియన్ సిఐటియు నేతలు వినతి పత్రం అందజేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో హమాలీల వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు, జిల్లా అధ్యక్షులు అపరాధపు రాజు, సిఐటియు జిల్లా అధ్యక్షులు బొట్ల శ్రీనివాస్, సిఐటియు ఆల్ అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల సోమన్న, అన్నెబోయిన రాజు, పొదల నాగరాజు, బైరగోని బాలరాజ్, కడారి ఆంజనేయులు, కొత్తపెల్లి స్వరూప, మద్దూరి యాదగిరి,అంబటి సోమయ్య, కనకయ్య, నసీబ్, రాజిరెడ్డి, నరసయ్య, మైపాల్, దరిదపల్లి రాజు, సోమయ్య, వివిధ మండలాల చెందిన హమాలి కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి


సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ - ములుగు

హమాలీ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రమాద భీమా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర పిలుపులో భాగంగా శనివారం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి అనంతరం అదనపు కలెక్టర్ వైవి గణేష్‌కు వినతిపత్రం అందించారు.ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 5 లక్షల మంది హమాలి కార్మికులు ఉన్నారని వీరి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. ఐకేపీ, మార్కెట్ యార్డ్, బజారు ముఠా, సివిల్ సప్లై తదితర హమాలీలు ప్రజా పంపిణి వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వంకు పలు రకాల సేవలు అందిస్తున్నారనీ అన్నారు. హమాలీ కార్మికులు నిత్యం బరువులు మోయడం వలన నడుములు వంగి, నరాలు బలహీన పడిపోతున్నాయనీ, పని చేసే క్రమంలో ప్రమాదాలు జరిగి గాయల పాలైన, ప్రాణాలు కోల్పోయిన కూడా ప్రభుత్వం నుండి ఎలాంటి రక్షణ లేక వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయనీ వారిని ఆదుకునే దిక్కే లేదన్నారు. హమాలి కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని వారి సంక్షేమం విధంగా హమాలికార్మికులకు కూడా వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణిస్తే కేరళలో హమాలి కార్మికులకు 16 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ప్రమాద బీమా సౌకర్యం హమాలీలకు లేకపోవడం శోచనీయమన్నారు. 55 సంవత్సరాలు పై బడిన హమాలి కార్మికులకు 6000 రూపాయలు పెన్షన్, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. వెల్ఫేర్ బోర్డు సాధన కోసం ఏప్రిల్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా జీపు జాత నిర్వహిస్తామని ప్రభుత్వం స్పందించకుంటే ఏప్రిల్ 27న చలో హైదరాబాద్ వేలాది మందితో నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకట్రాంనర్సయ్య, రామలింగం, కొమురయ్య, ఊరపెద్ది స్వామి, ఎం శంకర్, రవి, జయపాల్, రమేష్, వీర స్వామి, మహేష్, సారయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఒలంపియాడ్ ఫలితాలలో 188 మంది ఉత్తీర్ణత : ప్రిన్సిపాల్ దాసరి మధు



నవతెలంగాణ-మహబూబాబాద్

ఇండియన్ నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫలితాలలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నుంచి 188 మంది విద్యార్థులు ఉత్తీర్ణతసాధించినట్లు ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన సభలో మధు మాట్లాడారు. జనవరి 2023 మాసంలో విద్యార్థులు పరీక్షలు రాయగా 108 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఆల్ ఇండియా స్థాయిలో మొదటి ఐదు బహుమతులు శ్రీ చైతన్య విద్యార్థినిలు గెలుచుకున్నారని, 78 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్స్, 22 మందికి కన్సోలేషన్ బహుమతులు వచ్చాయని, వారికి మెరిట్ సర్టిఫికెట్లు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మధు వైస్ ప్రిన్సిపాల్ భార్గవి ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-గోవిందరావుపేట

గత అకాల వర్షాలకు వరి పంట నష్టపోయిన రైతందానికి పరిహారం వెంటనే చెల్లించాలని చల్వాయి సర్పంచ్ ఈసం సమ్మయ్య కోరారు. శనివారం మండలంలోని చల్వాయి గ్రామానికి చెందిన రైతు సంఘం కోఆర్డినేటర్ బొల్లం ప్రసాదు ఆధ్వర్యంలో పలువురు రైతులు పంట నష్టపరిహారం కోరుతూ మండల తహసిల్దార్ అల్లం రాజకుమార్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన సర్పంచ్ మీసం సమ్మయ్య మాట్లాడుతూ చల్వాయి పంచాయతీ పరిధిలో సుమారు నాలుగువేల పైచిలుకు ఎకరాలలో రబీ పంట సాగు చేశారని అన్నారు. పొట్ట దశలో ఉన్న సమయంలో వడగళ్ల వాన కురియడం వల్ల కంకుల నుండి గింజలు రాలిపోవడమే కాక వరి పొట్టలు కూడా దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. రబీలో తెగుళ్లు తక్కువ ధాన్యం దిగుబడి ఎక్కువగా వస్తుందని ఆశపడిన రైతులను అకాల వర్షం నిండా ముంచిందని అన్నారు. పంట నష్టాన్ని అంచనా వేయించి పరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్వాయి గ్రామస్తులు రైతులు భూ రెడ్డి మధుసూదన్ రెడ్డి, నామ్ పూర్ణచందర్, బైకాని ఓదేలు, కొండా రమేష్, కొంపెల్లి కృష్ణారెడ్డి, గూడూరు శ్రీనివాసరావు, దారావతు రంజిత్, బుడిగే రఘువీర్, గొల్లపూడి రాకేష్, బద్దం మల్లారెడ్డి, జైపాల్ రెడ్డి, సుంకర సాంబయ్య, రుద్రారం రవి, మీసా రవి, గింజిపల్లి వెంకటరావు, చాపల సామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు పోదాం



నవతెలంగాణ-బయ్యారం

షాయిద్ భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా మండలంలోని వెంకట్రాం పురం, బాలాజీపేట గ్రామాలలో ప్రగతిశీల యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో భగత్‌సింగ్‌కు విప్లవ నివాళులర్పిస్తూ సభలు నిర్వహించడం జరిగింది. పివైఎల్ మండల అధ్యక్షులు గుడిబోయిన రమేష్ అధ్యక్షతన జరిగిన సభలలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మండల సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, ఏఐకేఎంఎస్ మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్నలు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా యువకులంతా భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలనిన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువతరం సమరశీల పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. యువతరం మేల్కొని ఆర్థిక, రాజకీయ, సామాజిక, సంస్కృతిక అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరం యువతరం పై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామచంద్రుల మురళి, చందు శోభను, సేరు ఉపేందర్, ఏర్ని వెంకటేష్, పిడిఎస్‌యూ జిల్లా నాయకులు కొత్త సికేస్, కారింగుల అప్పయ్య, లక్కం చంద్రరావు, మాలోతు రాంజీ, ఈరోజు బీష్మాచారి, తాటి సురేష్, వల్లాల మధు, ఎన్ సహదేవ్, ఈడబోయిన అశోక్, మంగీలాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

మండల అభివృద్ధే ఏకైక లక్ష్యం : ఎంపీపీ



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

నూతనంగా ఏర్పాటైన చిల్పూర్ మండల అభివృద్ధే ఏకైక లక్ష్యమని చిల్పూర్ ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు అన్నారు. మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం శనివారం మండల కేంద్రంలో ఎస్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 40లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ బీఆర్ఎస్ రథసారథి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్నివర్గాల పేదప్రజలకు సంక్షేమ,అభివృద్ధి పథకాలను అమలు చేయడం జరుగుతున్నదని, పథకాలను పూర్తి పారదర్శకతతో అర్హులందరికీ చేరవేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో వైకుంఠధామాలు, పల్లెప్రకృతి వనాలు, హరితహారంలో మొక్కలు నాటడం, సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, మిషన్ భగీరథ మంచినీరు, పల్లె ప్రగతితో పల్లెలు కొత్త రూపును సంతరించుకున్నాయన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల మహేందర్, దేవస్థాన డైరెక్టర్ జంగిటి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు మాచర్ల స్వామి, తోట రాజయ్య, ఆవుల లింగయ్య, గణగోని రమేష్, శ్రీనివాస్, పరమేష్, తాళ్ళపల్లి రమేష్, సంపత్, ప్రవీణ్, రజనీ కుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

అమెరికా ఎండీ అర్టి మీట్‌కు ఎంపికైన రాజ్ కుమార్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన ఎల్ఐసి ఏజెంట్ ఊడుగుల రాజ్ కుమార్ గౌడ్ మహబూబాబాద్ బ్రాంచ్ పరిధిలో సబ్ బ్రాంచ్ తొరూర్‌లో అత్యధిక పాలసీలు చేసి బ్రాంచిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఫస్ట్ ఎండి అర్టిగా ఎంపికయ్యారని ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ డాక్టర్ సివిఎస్ సుబ్రహ్మణ్యం తెలిపారు.హన్మకొండలో జరిగిన అశ్వంత్ భవన్లో మిలీనియం రౌండ్‌టేబుల్‌మీట్‌కు రాజ్ కుమార్ ఎంపికైన సందర్భంగా ఎల్ఐసి ఆఫ్ ఇండియన్ జోనల్ మేనేజర్ ఎల్‌కె. శ్యాంసుందర్ ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ కష్టపడి ఈ స్థాయికి చేరుకున్నానని సంతోషం వ్యక్తం చేశారు. గ్రామస్థాయి నుండి కష్టపడి అమెరికా వెళ్ళుటకు అర్హత సాధించినందుకు గ్రామ ప్రజలు, నాయకులు రాజ్ కుమార్‌ను అభినందించారు.

IN THE COURT OF THE PRINCIPLE JUNIOR CIVIL JUDGE AT MAHBUBABAD
O.S.NO.22 OF 2023

Between:
Bhukya Hathiram ...Plaintiff
And
The State of Telangana Rep. by the District Collector, Mahabubabad town and District. and others ...Defendants

PUBLIC NOTICE

The general public are hereby informed that the above named Plaintiff filed the above suit against the defendants tor Declaration i.e. to declare the plaintiff is the legal heirs of late Bhukya Bhadru @ Badya who died on 07-08-1995. Whoever is having any objections or claims over the same appear before on 20-04-2023 at 10.30 A.M before the Honourable court. As such you may be appeared either in person or through your counsel before the Honourable court on the above date.

(BY THE ORDER OR THE COURT)
T. NAGESH KUMAR
Dt:21-03-2023 Advocate
Mahabubabad Town

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మహబూబాబాద్
ఓ.యస్.నెం. 265 ఆఫ్ 2022

వీరి మధ్య :
మామిండ్లపల్లి నర్సింహాచారి ...వాది
మరియు
మామిండ్లపల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న మరియు ఇతరులు .... ప్రతివాదులు

టు :
డి2 : పూసల సరోజన, భర్త : రవీంద్రాచారి, వయస్సు : 62 సం॥లు, వృత్తి : టైలర్, నివాసం : ఇంటి నెం. 6-1-108/15/11 యన్.జి.ఓ.స్ కాలనీ, మహబూబాబాద్ టౌన్ మరియు జిల్లా.
డి3 : ఆకోజు భాగ్యలక్ష్మి , భర్త : బ్రహ్మాచారి వయస్సు : 60 సం॥రాలు, వృత్తి : గృహిణీ నివాసం: బేతోల్ గ్రామము, మహబూబాబాద్ మండలం మరియు జిల్లా.

పైన తెలిపిన దావాలో మీ ఇరువురికి పలుమార్లు సమనులు పంపిననూ తామీలు కానందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రిక ద్వారా ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, దివి : 27-04-2023న ఉదయం 10-30 గం॥లకు మీరు ఇరువురు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగాని పై కోర్టులో సదరు దావాలో హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల సదరు దావా మీ పరోక్షంగా తీర్మానించబడును.

// కోర్టు ఉత్తర్వు ప్రకారముగా //
కుమారస్వామి వెలిదె
బి.కాం.,ఎల్.ఎల్.బి.,
తేది:25-03-2023 చల్లా ఆశాలత
బి.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్, మహబూబాబాద్
సెల్ నెం.9440107127

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, మహబూబాబాద్
ఐ.ఎ.నెం. 2 ఆఫ్ 2022
ఇన్ ఓ.యస్.నెం. 265 ఆఫ్ 2022

వీరి మధ్య :
మామిండ్లపల్లి నర్సింహాచారి
...పిటీషనర్/వాది
మరియు
మామిండ్లపల్లి వెంకటేశ్వర్లు అలియాస్ వెంకన్న మరియు ఇతరులు
.... రెస్పాండెంట్స్/ప్రతివాదులు

టు :
ఆర్2 : పూసల సరోజన, భర్త : రవీంద్రాచారి, వయస్సు : 62 సం॥లు, వృత్తి : టైలర్, నివాసం : ఇంటి నెం. 6-1-108/15/11 యన్.జి.ఓ.స్ కాలనీ, మహబూబాబాద్ టౌన్ మరియు జిల్లా.
ఆర్3 :ఆకోజు భాగ్యలక్ష్మి , భర్త : బ్రహ్మాచారి వయస్సు : 60 సం॥రాలు, వృత్తి : గృహిణీ నివాసం: బేతోల్ గ్రామము, మహబూబాబాద్ మండలం మరియు జిల్లా.

పైన తెలిపిన పిటిషన్‌లో మీ ఇరువురికి పలుమార్లు నోటీసులు పంపిననూ తామీలు కానందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రిక ద్వారా ఇందుమూలముగా తెలియ జేయునది ఏమనగా, దివి : 27-04-2023న ఉదయం 10-30 గం॥లకు మీరు ఇరువురు స్వయంగా గానీ లేదా న్యాయవాది ద్వారాగాని పై కోర్టులో సదరు పిటిషన్‌లో హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకోవలయును లేని యెడల సదరు పిటిషన్ మీ పరోక్షంగా తీర్మానించబడును

// కోర్టు ఉత్తర్వు ప్రకారముగా //
కుమారస్వామి వెలిదె
బి.కాం.,ఎల్.ఎల్.బి.,
తేది:25-03-2023 చల్లా ఆశాలత
బి.ఎ., ఎల్.ఎల్.బి.,
అడ్వకేట్, మహబూబాబాద్
సెల్ నెం.9440107127







ఎమ్మెల్యే అండతో నారక్కపేట అభివృద్ధి

నవతెలంగాణ-నల్లబెల్లి

రోజురోజుకు రూపు రేఖలు మారుతూ నారక్కపేట గ్రామం అభివద్ధి ప్రదాత పెద్ది సుదర్శన్ రెడ్డి అండతో అభివద్ధి దిశగా అడుగులేస్తుందని బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నారక్కపేటలో శనివారం రూ.35 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం బి ఆర్ ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగిందని తెలిపారు. గ్రామాల అభివద్ధికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న అనేకమైన సంక్షేమ పథకాలతో పాటు ప్రత్యేకమైన అభివద్ధి నిధులను ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందివ్వడం జరుగుతుందని ఈ నిధుల ద్వారా గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వక్కల మల్లక్క, ఎంపీటీసీ ఓడెల విజయలక్ష్మి, వార్డు సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌సీసీ జిల్లా అధ్యక్షురాలుగా మంజుల

నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ స్టేట్ కన్స్యూమర్ కౌన్సిల్ వరంగల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్‌గా సాగంటి మంజులను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు కె.శ్రావ్య ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ వినియోగదారుల కౌన్సిల్ ఉమేన్ వింగ్‌లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లాకు ప్రెసిడెంట్‌గా హన్మకొండ గోపాలపురానికి చెందిన సాగంటి మంజులను నియమించినట్టు కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్ష్యురాలు కె.శ్రావ్య తెలిపారు. శుక్రవారం టీసీసీ రాష్ట్ర కార్యాలయమందు బాధ్యతలు స్వీకరించిన మంజుల ఈ పదవితో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. తనకు అప్పగించిన బాధ్యతని సమాజం పట్ల సక్రమంగా నిర్వహిస్తానని, వినియోగదారుల హక్కుల పట్ల అవగాహనకల్పిస్తూ, సమస్యల పరిష్కారానికై కషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు సీతారాజ్‌కుమార్ శుభాకాంక్షలు తెలిపారు.

ఛలో ఢిల్లీని జయప్రదం చేయండి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఏప్రిల్ 5 న ఢిల్లీలో జరుగు కార్మిక కర్షక సంఘర్షయాత్ర, ధర్నాను జయప్రదం చేయాలని హనుమకొండ యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో హనుమకొండ లోని పబ్లిక్ గార్డెన్, హనుమకొండ చౌరస్తా బిల్డింగ్ కార్మికుల అడ్డాలలో, మరియు హనుమకొండ బస్టాండ్ ఆటో అడ్డ, పోలీస్ హెడ్ కోటర్ ఆటో అడ్డాలు , యూనివర్సిటీ ఆటో అడ్డాల లో జనరల్ బాడీ సమావేశాలు, గ్రూప్ మీటింగులు, కరపత్ర ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టి ఉప్పలయ్య, బానోతు వెంకన్న, రాస మల్ల వెంకటేష్, రవీంద్ర, వల్లెపు రాజు, బట్టు రాజు, శ్రీకాంత్, కోటి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-వేలేరు

మండలకేంద్రం వేలేరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఎస్సై డి హరిత సూచన మేరకు హెచ్ ఎం నాగకుమారి ఆధ్వర్యంలో ఏ ఎస్సై భీంరెడ్డి సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భీంరెడ్డి మాట్లాడుతూ కంప్యూటర్ టెక్నాలజిని ఉపయోగించి చేసే నేరాలను సైబర్ నేరాలంటారని, ఇంటువంటి నేరాలపై అవగాహన కలిగివుండి మీరు మోసానికి గురికాకుండా ఉండడంతోపాటు సమాజాన్ని జాగతం చేయాలని విద్యార్థులకు సూచించారు. సైబర్ నేరాలకు గురి అయినపుడు 24 గంటల లోపు 1930 కు డయల్ చేస్తే మోసపోకుండా సహాయం అందుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాద్యాయులు వన్నాల శ్రీనివాస్, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ లక్మణ్, పోలీసు సిబ్బంది ఉప్పలయ్య, సునిల్, సుమన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీఎస్‌పీఎస్‌సీని వెంటనే రద్దు చేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

రాష్ట్రంలో లక్షలాదిమంది నిరుద్యోగుల మనోధైర్యాన్ని దెబ్బతీసిన టి ఎస్ పి ఎస్ సి నిర్వహణ కమిటీని రద్దు చేయాలని సామాజిక న్యాయవేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు సాంబయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కాశిబుగ్గలోని స్కాలర్స్ హై స్కూల్ లో వేదిక జిల్లా అధ్యక్షుడు సంగ వెంకటరాజం అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో సాంబయ్య యాదవ్, రాష్ట్ర సలహాదారుడు భూపాల్ రావులు మాట్లాడుతూ గ్రూప్ 1 పేపర్ లీకేజీలో పాత్రులైన ప్రతి ఒక్కరిని చట్ట ప్రకారం శిక్షించాలని అన్నారు. ఎవరో చేసిన పాపానికి కష్టపడి చదివిన లక్షలాది మంది నిరుద్యోగులు నష్టపోవడం సరికాదని, నష్టపోయిన ప్రతి ఒక్కరికి సమన్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వరంగల్ నగరంలో వచ్చేనెల 5న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సలహాదారు సుధాకర్, జాయింట్ సెక్రెటరీ అచ్చా వినోద్, కోశాధికారి నజీర్ పాల్గొన్నారు.

కారుణ్య జ్యోతి స్కూల్లో ఇంగ్లీష్ ఉత్సవం

నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి హై స్కూల్ లో చదువుతున్న నర్సరీ నుండి 5వ తరగతి విద్యార్థిని విద్యార్థులు శనవారం ఇంగ్లీష్ పండుగ ఉత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇంగ్లీష్ యొక్క ప్రాముఖ్యత భారత దేశంలో ఇతర దేశాలలో ఏ విధంగా ఉందో, పై చదువులలో ఇంగ్లీష్ అవసరం ఎంత ఉందో తెలియజేశారు. చిన్నపిల్లలు స్టేజి పై ఇంగ్లీష్లో మాట్లాడు కానీ ప్రాముఖ్యత గురించి తెలియజేసే కార్యక్రమాలు, నుత్యాలు నిర్వహించారు. చిన్నపిల్లలు స్టేజ్ పై ఇంగ్లీష్ లో మాట్లాడడం చూసి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారామ్, నందిగామ సర్పంచ్ సలేంద్ర నాగేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ మరియా దాసు, ప్రిన్సిపల్ మేరీ ఉషారాణి, ఉపాధ్యాయ బందం, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ప్యాడ్స్ వితరణ

నవతెలంగాణ-వేలేరు

జెడ్పిహెచెస్ వేలేరు 10వ తరగతి 1975 బ్యాచ్ పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ అలహాబాద్ బ్యాంక్ మేనెజర్ హన్మకొండ నివాసి కొల్లూరు మధుకర్ పదిపరీక్ష వ్రాయబోతున్న జెడ్పిహెచెస్ వేలేరు 10 వ తరగతి విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో ప్యాడ్స్, పెన్స్, తదితర వస్తువులను వితరణ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలేరు ఆవాసం ఉప్పరపల్లి గ్రామమని తన తండ్రి బొందయ్య ఇదే పాఠశాలలో ఉపాద్యాయుడిగా పనిచేసి రిటైర్డ్ అయి స్వర్గస్థులయ్యారని, తను పది వరకు ఇదేపాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకొని బ్యాంక్ మేనెజర్‌గా రిటైర్డ్ అయ్యాననన్నారు. విద్యార్థులు మంచిగా చదివి ఎదగాలన్నారు. హెచ్ ఎం నాగకుమారి మాట్లాడుతూ కొల్లూరు మధుకర్ ఇదే పాఠశాలలో చదివి 10 వ తరగతి 1975 బ్యాచ్ టాపర్గా నిలిచి బ్యాంక్ మేనెజర్ స్థాయికి వెళ్లారని మీరు కూడా ఇదే స్ఫూర్తితో కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో మధుకర్ క్లాసుమేట్స్ గ్రామ సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి, అయిత రాజశేఖర్ , పాఠశాల ఉపాద్యాయులు, సిఆర్పి మొగిలిచెర్ల శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు చేపట్టాలి

జీతాలు, పెండింగ్ బిల్లుల మంజూరికై 28న ఛలో హైదరాబాద్

టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె. సోమశేఖర్



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు వెంటనే చేపట్టాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సోమశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ప్రాక్టీసింగ్ హైస్కూల్ లస్కర్ బజార్ పాఠశాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ వరంగల్ జిల్లాకార్యదర్శివర్గ సమావేశమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కే సోమశేఖర్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీల పదోన్నతుల ప్రక్రియ వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ,అదేవిధంగా మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న ఎయిడెడ్ ఉపాధ్యాయుల జీతాల కోసం, ఈ కుబేర్‌లో పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, సరెండర్ లీవ్, లోన్లు, పీఆర్‌సీ బకాయిలు తదితర బిల్లుల తక్షణమే మంజూరు కొరకై మార్చి 28న ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యం లో చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో ఇందిరాపార్క్ దగ్గరచేపట్టను న్న మహాధర్నాను ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. విద్యాసంవత్సరం ప్రారంభంలోగా ఉపాధ్యాయుల నియామకం కోసం ఉపాధ్యాయుల నియామక పరీక్ష టిఆర్టి నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. విధంగా తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉద్యోగ నియామక ప్రశ్నపత్రాల లీకేజీల వెనుక ఉన్న దోషులను, కుట్ర దారులనుసమగ్ర విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

పాఠశాల పారిశుధ్య నిర్వహణకు స్కావెంజర్స్ నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తాటికాయలకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దం వెంకటరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మేకరి దామోదర్ ,కోశాధికారి సి.సృజన్ ప్రసాదరావు,కార్యదర్శిలు బి వెంకటేశ్వరరావు ,నామోజు శ్రీనివాస్, టి లింగమూర్తి ,కే రవీందర్, పోశాల కుమారస్వామి పాల్గొన్నారు.

ప్రతీ కార్పొరేషన్‌లో చేపల మార్కెట్లను నిర్మించాలి

టీఎంకేఎంకేఎస్ రాష్ట్ర కార్యదర్శి గొడుగు వెంకట్



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

శనివారం రోజున జి డబ్ల్యూ ఎం సి ఎదుట తెలంగాణ మత్స్య కారులు, మత్స్య కార్మిక సంఘం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వరంగల్, హనుమకొండ, కాజీపేట ట్రై సిటీలో చేపల మార్కెట్లను నిర్మిచాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు నిమ్మల విజేందర్ అధ్యక్షతన ధర్నాజరిగింది. ఈ ధర్నాలో టిఎంకెఎంకెఎస్ రాష్ట్ర కార్యదర్శి గొడుగు వెంకట్ మాట్లాడుతూ వరంగల్ నగరంలో ప్రధానంగా హనుమకొండలోని కాజీపేట బాపూజీనగర్, ఫాతిమా సెంటర్, వడ్డేపల్లి చర్చి, ఓల్డ్ బస్సు డిపో, తిరుమల జంక్షన్, కుమార్పల్లి, పెగడపల్లి డబ్బాలు, హసన్పర్తి కట్ట. అండర్ బ్రిడ్జి, కాశిబుగ్గ, దేశాయి పేట తదితర చేపల అడ్డాలలో చేపలు అమ్ముకుంటూ మత్స్య కారకుటుంబాలు జీవిస్తున్నాయని వారు చేపలు అమ్ముకునే చోటనే మార్కెట్లను నిర్మిం చాలని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో 2వ అతిపెద్ద నగరమైన వరంగల్ మహానగరం (వరంగల్, హనుమకొండ, కాజిపేట)లో 10ఎకరాల స్థలం కేటాయించి రూ. 50 కోట్లతో హెరీల్సేల్ చేపల ఎక్సోర్టు మార్కెట్ను నిర్మించి ఇస్తే ఫలితంగా మత్స్యకారులకు, ఇతర ప్రజలకు ఉపాధి, దొరుకుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా రాష్ట్రవ్యాపితంగా మత్స్య సంపదను ఎక్స్ పోర్టు చేయవచ్చు అన్నారు. హసన్పర్తి చెరువు కట్ట చేపల అడ్డా వద్ద రిటేల్ చేపల మార్కెట్ను నిర్మించాలి. వరంగల్‌లోని అండర్ బ్రిడ్జి, కాశీబుగ్గ, ఖిలా వరంగల్, రంగశాయిపేట్, దేశాయిపేట్ తదితర ప్రాంతాలలో మార్కెట్లను నిర్మిచాలి. గ్రేటర్ వరంగల్ పరిధిలోని ప్రతి కార్పోరేషన్ డివిజన్ రిటేల్ చేపల మార్కెట్లను నిర్మించాలి.రాష్ట్రంలో అతిపెద్ద 2వ నగరమైన వరంగల్ (వరంగల్, హనుమకొండ, కాజీపేట)లో 10 ఎకరాలస్థలం కేటాయించి రూ. 50 కోట్లతో హెరీల్సేల్ చేపల ఎక్సోర్టు మార్కెట్‌ను నిర్మించాలి. ప్రతి మత్స్యకారుల సొసైటీకి మరియు మహిళా సొసైటీకి పూర్తి సబ్సిడీతో రూ.10లక్షలు ఇవ్వాలి. ప్రతి మత్స్య మహిళా సొసైటీకి చేపల వంటకాలు, పచ్చలపై శిక్షణనిచ్చి, నగరంలోని ముఖ్యమైన జంక్షన్లలో ఫీస్ స్టాల్స్ ఏర్పాటు చేసి, మత్స్య మహిళా సొసైటీలను ఆదుకోవాలి. ఈ ధర్నా కార్యక్రమంలో టిఎంకెఎంకెఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జం స్వామి, పిట్టల రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు చిరుత శ్రీలత, పోలు వనమాల, వీర్ల మంజుల, కుక్కల సరోజన, గోల్కొండ హిమబిందు, గుండె పద్మ, పోలు పద్మ, జంగిడి రజిత, దువ్వ సమ్మక్క, లతా, చంద్రగిరి అనిత, సంగినేని స్వప్న, జల్లి వనమాల, జన్ర శిరీష, మొటం రామ, దాసరి రాజేశ్వరి, పెద్దమ్మలా మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యనందించడమే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే అరూరి

నవతెలంగాణ-కాజీపేట

ప్రైవేట్ పాఠశాలలకుదీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడం జరుగుతుందని అన్ని వర్గాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుకు వెళ్తున్నారని, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు.మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ 44వ డివిజన్ కడిపికొండ ప్రాథమిక పాఠశాలలో 34లక్షల 76వేల 432రూపాయలు, 46వ డివిజన్ మడికొండ ప్రాథమిక పాఠశాలలో 50లక్షల 74వేల 564రూపాయలతో చేపట్టిన మౌలిక వసతులు, అభివృద్ధి పనులను వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయడంలో భాగంగా విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన గుణాత్మక విద్య అందించాలనే లక్ష్యంతో మన ఊరు మన బడి, మన బస్తీ మన బడి కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులను చేపట్టిందన్నారు. మొదటి విడతలో ఎంపికైన పాఠశాలలో అభివృద్ధి పనులను పూర్తి చేసుకొని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల పిల్లలకు సమానమైన ఉత్తమ విద్యను అందించాలనే సంకల్పంతో చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమంతో కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మునిగాల సరోజన కరుణాకర్, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత



నవతెలంగాణ-శాయంపేట

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని ఫీల్డ్ ఫెసిలిటర్ సుధారాణి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం డబ్ల్యుడబ్ల్యుఎఫ్ ఇండియా మారి సంస్థ ఆధ్వర్యంలో ఎర్త్ అవర్ కార్యక్రమం కొనసాగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 100 లదేశాలలో ప్రపంచ పర్యా వరణ నిధి ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మార్చి చివరి శనివారం రోజున పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా 2007లో మొదలుపెట్టిన ఉద్యమం ఇప్పటివరకు కొనసాగుతుందని తెలిపారు. శనివారం రాత్రి గంట పాటు అందరూ పాల్గొని స్విచ్ ఆఫ్ కార్యక్రమం చేపట్టి పర్యావరణాన్ని పరిరక్షించాలని తెలిపారు. ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన భారతదేశం ఎంతో బాధ్యతగా మెలిగితేనే పర్యావరణాన్ని, వనరులను కాపాడుకోవచ్చని తెలిపారు. గాలి, నీరు, భూమి, నేటితరం కాకుండా భవిష్యత్తు తరాల కోసం మన జీవనాన్ని కొనసాగిస్తే సాధ్యం కాదని, ప్రతిఒక్కరూ వ్యక్తిగతంగా, సమిష్టిగా సమాజంలో మార్పులు తేవాలని అన్నారు. సహజ వనరులు కాపాడుకోవడంలో అందరూ బాధ్యత వహించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

కిశోర బాలికలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి





హసన్‌పర్తి : కిశోర బాలికలు పోషక విలువతో కూడిన పౌష్టికాహారాన్ని తీసుకోవాలనిఐసీడీఎస్ సూపర్‌వైజర్ స్వరూప అన్నారు. మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం పోషకమా సం-పోషన్ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కిశోర బాలికలు,గర్భిణీలు,బాలింతలు సంపూర్ణ పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కిశోర బాలికలకు పౌష్టికాహారం పోషణ్ పక్వాడ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్లు ఉమాదేవి, రజనీ, భాగ్య, అనిత, మహేశ్వరి, విజయలక్ష్మీ ఉమామహేశ్వరి, నిర్మల, విమల, కమల, భవాణి తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : చిరుధాన్యానాలతోనే ఆరోగ్యంగా జీవించవచ్చని పరకాల సిడిపిఓ భాగ్యలక్ష్మి అన్నారు. మండలంలోని పెద్దకోడపాక రెవెన్యూ శివారులోని కేజీబీవీలో శనివారం పోషణపక్షం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో హిమోగ్లోబిన్ టెస్ట్ క్యాంపు నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ పాల్గొని మాట్లాడుతూ చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. ఎదుగుతున్న పిల్లలకు చిరుధాన్యాల ఆహారం తీసుకోవడం ఎంతఆవశ్యకతో వివరించారు. ఆర్‌బిఎస్‌కే డాక్టర్ క్రాంతి కుమారి మాట్లాడుతూ హిమోగ్లోబిన్ శాతం అధికంగా ఉంటేనే ఆరోగ్యంగా ఉన్నట్లని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సునీత, ఎస్.ఎం కే ధన్య కుమారి, ఉపాధ్యాయ బందంమంజుల, చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు. సూర్యనాయక్ తండాలో అంగన్వాడీ టీచర్ బానోతురజిత ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా స్థానిక సర్పంచ్ భూక్య రమేష్ పాల్గొని చిరుధాన్యాల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నిర్మల, ఆశా కార్యకర్తలు స్వప్న, సువర్ణ పాల్గొన్నారు.

మట్టెవాడ : మన పూర్వీకులు చిరుధాన్యాలతో ఆరోగ్యాన్ని కాపాడుకున్నారో నేడు మనం వారిని అనుసరిస్తూ చిరుధాన్యాలు తింటూ ఆరోగ్యంగా జీవించాలని 32,42 వ డివిజన్ ల కార్పొరేటర్ పల్లం పద్మ, పోశాల పద్మ అభిప్రాయపడ్డారు. పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా కరీమాబాద్ ప్రాంతంలోని 32, 41 డివిజన్లలో బొడ్రాయి వద్ద ఉన్న అంగన్వాడి కేంద్రంలో పోషణ అభియాన్ కార్యక్రమం ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు కరీమాబాద్ ఉరుసు ప్రాంతాల సూపర్వైజర్ బత్తిని రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారు కార్యక్రమానికి వచ్చిన వారితో చిరుధాన్యాలనురక్షిస్తూ వాటిని తింటూ ఆరోగ్యకరమైన జీవితం గడుపుతామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంచి ఆహారపు అలవాట్లను మన పూర్వీకులు అందించారని నేడు ఆధునిక పోకడలతో అనర్ధాలను తెచ్చే ఆహారం అలవాట్లు చేసుకున్నామని వాటిని పక్కన పెట్టి చిరుధాన్యాలతో మంచి ఆరోగ్యాన్ని తెచ్చుకోవాలని అన్నారు.

సూపర్వైజర్ బత్తిని రమాదేవి మాట్లాడుతూ యుక్త వయసుకు వచ్చిన బాలికలకు, తల్లులకి చిరుధాన్యాలైన కుర్రలు సామలు అరికలు ఊదలు అండ్ కొర్రలు తినడం వల్ల చిరుధాన్యాల్లో 60 నుండి 70 శాతం పిండి పదార్ధాలు, శరీరానికి అందుతాయని 50 నుంచి 60 శాతం పీచు పదార్థాలు ఉంటాయని, 330 కిలో క్యాలరీల శక్తి ఉంటుందని అన్నారు. రాగుల్లో 334మిల్లి గ్రాముల క్యాల్షియం ఉంటుందని ఇదిపాలతో సమానంగా ఆరోగ్యాన్ని కాపాడుతుందని గర్భిణీ స్త్రీలు, బాలింతలు ,చిన్నపిల్లలు, వద్దులు, జబ్బుల బారిన పడకుండా చాలా వరకు తణధాన్యాలు కాపాడుతాయని అన్నారు. చిరుధాన్యాలలో మాంసకత్తులు 7 నుండి 12 శాతం వరకు ఉంటాయని అలాగే ఐరన్ ఉండడం వల్ల ఇవి రక్తహీనత నివారణకు ఎంతో మేలు చేస్తాయని కావున యుక్త వయస్సు బాలికలు, బాలింతలు గర్భిణీ స్త్రీలు, వద్దులు చిరుధాన్యాలు ఆహారంగా తినడం అలవాటు చేసుకోవాలని ఇది మనతోపాటు మాట కుటుంబాన్ని ఆరోగ్యకరంగా ఉంచడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శారద, ఆశ, ఆర్పీలు సింధుజ, స్వప్న, అంగన్వాడి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దకోడపాకలో అన్నదానం

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడపాకకు చెందిన దేవరాజు హరిప్రకాష్ కుటుంబీకులు గ్రామప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని శనివారం రుద్ర స్వా హకార పూర్వక చండీ హెూమం నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. 200 మందికి స్టీల్ ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు ఎస్పీ దేవరాజు శివప్రకాష్, లక్ష్మణరావు, రాంప్రసాద్, విష్ణువర్ధన్ రావు, రంజన్‌రాహుల్, తెలంగాణ జాగతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్, శ్రీధర్, రాజేష్, రాజయ్య, రమేష్, మహేందర్, సంపత్, రాకేష్ పాల్గొన్నారు.

స్వర్గ రథం బ్యాటరీ అపహరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

స్థానిక కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ 66వ డివిజన్ హసన్‌పర్తి దళితవాడ కోసం విరాళంగా ఇచ్చిన స్వర్గరథం బ్యాటరీని గుర్తు తెలియని వ్యక్తులు శనివారం అపహరించుకువెళ్లినట్లు వాహన డ్రైవర్ కిరణ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇటీవల హసన్‌పర్తి పోలీసు స్టేషన్ పరిధిలో పలు చోట్ల దొంగల స్వైరవిహారం పెరిగిపోయింది. గత కొంతకాలంగా ట్రాక్టర్ల టైర్లు, వాహనాల బ్యాటరీల అపహరణతో వాహనదారులు ఆందోళనకు గురవుతున్నారు. సంబంధిత పోలీసులు రాత్రివేళల్లో గస్తీని ముమ్మరం చేసినప్పటికి దొంగతనాలు మాత్రం తగ్గడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలను అరికట్టి యజమానులకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

రాయపర్తి అంగడి వేలం ఖరారు

నవతెలంగాణ-రాయపర్తి

రాయపర్తి మండలకేంద్రంలో గురువారల్లో నిర్వహించే అంగడికి ఎంపిఓ తుల రాంమ్మోహన్ సమక్షంలో గ్రామ సర్పంచ్ గారె నర్సయ్య అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం వేలం నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గానూ కమేలా, పశువులు, మేకలు, గొర్రెలు, తైబజార్‌లకు వేలం నిర్వహించారు. 18 మంది ఆశావహులు 50వేలు డిపాజిట్ చేసి వేలం పాటలో పాల్గొన్నారు. మొదటగా వేలం పాటదారులు సిండికేటుగా ఏర్పడి వేలం పాట పాడదాం అనుకున్నారు కానీ చివరికి వారి మధ్య సైక్యత గురుదరకపోవడంతో విడివిడిగానే పాటను పాడారు. వేలంపాట మొదలుకాగానే కొందరు వేలంపాట రేటును పెచ్చినప్పటికీ గత సంవత్సరం కంటే 94 వేల రూపాయలు పెరిగింది. చివరికి ల్యాబర్తి గ్రామానికి చెందిన చిన్నాల భద్రయ్య 3 లక్షల 15 వేల రూపాయలకు అంగడి వేలం పాటను చేజిక్కించుకున్నాడు. టెండర్ దక్కించుకున్న భద్రయ్య వెంటనే పాట మొత్తం డబ్బుకు నాల్గవ వంతు అయిన 78.750 రూపాయలను చెల్లించారు. మిగతా డబ్బులు ప్రతినెల 2వ తేదీన వాయిదాల పద్ధతిలో చెల్లించాల్సి ఉంది. కాంట్రాక్టర్ తమ స్వంత ఖర్చులతో లీజ్ రీడ్ ఎగ్జిక్యూటివ్ చేసి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్ట్రేషన్ చేయించిన తర్వాత కాంట్రాక్టుకు అంగడిలో రుసుము వసూలుకై రశీదు పుస్తకములు ఇస్తూ అనుమతించబడడం జరుగుతుందని ఎంపిఓ తెలిపారు. కాంట్రాక్ వారు గ్రామ పంచాయతి నిర్ణయించిన ఫీజు మాత్రమే వసూలు చేయవలెనని అందులకు భిన్నంగా నడిచినచో నోటీసు లేకుండానే కాంట్రాక్ రద్దు చేయబడుతుందని హెచ్చరించారు. ఈ వేలంలో ఎంపీటీసీ ఐత రాంచందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అశోక్, కరొబార్ మల్లయ్య, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా కృషి చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కషి చేయాలని జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షిస్తేనే ముందు తరాలకు మనుగడ ఉంటుందని ఆయన అన్నారు. ప్రపంచ పర్యావరణ నిధి , ప్రజ్వల్ , మారి స్వచ్ఛంద సంస్థ , వాకర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్ నుండి కాళోజి సెంటర్ వరకు ఎర్త్ అవర్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంజీవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా 172 దేశాలలో ప్రపంచ పర్యావరణ నిధి ఆధ్వర్యంలో ప్రతి మార్చి చివరి శనివారం రోజున పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ఎర్త్ అవర్ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడటం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకొని ముందుకు పోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమాలో ప్రపంచ పర్యావరణ నిధి అసోసియేట్ డైరెక్టర్ పుల్లూరి వంశీకష్ణ , మారి స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి ఆర్ మురళి , సిఐ రామకష్ణ, వాకర్స్ అసోసియేషన్ జిల్లా గవర్నర్ చింతం సారంగపాణి, తడక కుమారస్వామి, మండల పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

నవతెలంగాణ-ఐనవోలు



మండలంలోని పున్నేలు, వడ్డెర గూడెం గ్రామాల నుండి మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇల్లందుల సారయ్య ఆధ్వర్యంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు వారికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జి నమిండ్ల శ్రీనివాస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు బొంత రాజకుమార్,వార్డు సభ్యులు మోర లింగమూర్తి విద్య కమిటి చైర్మన్ గిసాబోయిన రాజు గౌడ్, రైతు సమన్వయ సమితి కమిటీ సభ్యులు సుర రామస్వామి, సుర అయిలయ్య మరియు దాదాపు 150 మంది చేరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి , మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేటి చిరంజీవి, అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇలందుల ఎలీషా, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీం పాషా, మండల యూత్ అధ్యక్షులు బొమ్మినేని రాకేష్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బరిగేల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు పైండ్ల సంపత్, మనుపటి రాజు, మదూరి మల్లేశం, రాజరాపు వెంకన్న గ్రామాల కాంగ్రెస్ నాయకులు కొత్తూరి ప్రతాప్ బొల్ల అశోక్, ఆరూరి అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమకొండ హరీష్,ఎండీ సమ్మద్, వివిధ అనుబంధ సంఘాల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలనే తీసుకోవాలి

నవతెలంగాణ-సుబేదారి



చిరుధాన్యలు కీలకం చిరు ధాన్యాలు తీసుకోవాలని అంగన్ వాడి టీచర్ సరస్వతి దేవి అన్నారు. ఐసిడిఎస్ హనుమకొండ ప్రాజెక్ట్ పరిధిలోని 50వ డివిజన్‌లో అంగన్వాడీ కేంద్రంలో దేశ వ్యాప్తంగా చిరుధాన్యల సంవత్సరం నినాదం పోషణ పక్షం సందర్భంగా శనివారం కిశోర బాలికలకు ,తల్లులకు చిరు ధాన్యలపై అవగాహన కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు. .అంగన్వాడీ టీచర్ సరస్వతి దేవి మాట్లాడుతూ ఎదిగే పిల్లలు ఎటువంటి బయటి జింక్ ఫూడ్ తినకూడదని, ఇంట్లో మనం తయారు చేసిన పల్లిముద్దలు, నవ్వులముద్దలు, రాగిజావ, జొన్నరొట్టె, ఉలువచారు, బాలమతం లాంటి ఆహారం తో పాటు తీసుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారు.ఎ యన్ యం మాట్లాడుతూ తల్లులక్ను పిల్లలకు మేము ఇచ్చే ఐరన్, కాల్షియం మాత్రలు తీసుకునే బదులుగా చిరుధాన్యలను వివిధ రకాలుగా చేసుకోని తినడం వలన మంచి పోషక విలువలు పొందవచ్చు పోషణ లోపం లేని సమాజం ఏర్పడుతుందని అవగాహన కల్పించారు .పోషణ్ పక్షం ప్రతిజ్ఞ చేయించినారు. ఈ కార్యక్రమాలో అంగన్వాడీ టీచర్స్ సరస్వతీ, రమాదేవి, సరోజ,ఆశలు,హెల్పర్స్, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు, వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి గ్రామంలో ఎంసిపిఐ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ సమస్యలను సిసి రోడ్లు,వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ పథకం పలు సమస్యలపై పంచాయతీ కార్యదర్శి వినతి పత్రం ఇచ్చారు. కుంటపల్లి గ్రామం నుండి పలు వీధుల గుండా ర్యాలీగా వెళ్లి సమస్యలను గుర్తించారు. ఈ కార్యక్రమానికి హాజరై మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ మాట్లాడుతూ కుంటపల్లి గ్రామంలోని ఐదో వార్డు, 9వ వార్డు, ఏడవ వార్డులలో చిన్న చిన్న గల్లీలు సీసీ రోడ్లు లేక వీధి దీపాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు.

వెంటనే గ్రామంలోని అన్ని వార్డులలో సిసి రోడ్లు వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అంతేకాకుండా ఉపాధి హామీ కింద పని చేస్తున్న కూలీలకు వెనువెంటనే పని చేసిన విధానం ప్రకారం డబ్బులు చెల్లించాలన్నారు. గ్రామాలలో అర్హులైన వారికి ఆసరా పింఛన్ ఇవ్వాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా గ్రామానికి రావలసిన పథకాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో గోనే రామచందర్, గ్రామ పార్టీ కార్యదర్శి రౌతు శ్రీనివాసు,స్వరూపక్క, ఎర్ర రమక్క, రేణుకక్క,రాజు,రాగిరవి,రాజేందర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.




ఆర్ఎంపి, పీఎంపీ మండల అధ్యక్షుడిగా వేణు




నవతెలంగాణ-పాలకుర్తి

ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు చిట్యాల వేణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఏర్పాటు చేసిన ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల సంఘం సమావేశంలో మండల గౌరవాధ్యక్షునిగా తీగారం మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నేతి రాజేశ్వరరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు హనుమంత రావు, జిల్లా అధ్యక్షుడు జిల్లా రమేష్‌లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుల సంఘం మండల ఉపాధ్యక్షుడిగా పోగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బిర్రు సోమేశ్వర్, సహాయ కార్యదర్శిగా ఎండి యాకోబ్ పాషా, కోశాధికారిగా కోట రామూర్తిలతోపాటు సలహాదారులుగా చిట్యాల సోమనారాయణ, పుష్కరి రాజేశ్వరరావు, దాసరి విజయ కుమార్, పోగు చిరంజీవి వేముల శ్రీనివాస్, చిదురాల ఆంజనేయులులను ఎన్నుకున్నారు.



భాగ్యలక్ష్మి దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా దిశ కమిటీ సభ్యురాలు, మండల కో ఆర్డినేటర్ ఉడుగుల భాగ్యలక్ష్మి-ఏల్లేశ్ పెళ్లిరోజు సందర్భంగా భాగ్యలక్ష్మి దంపతులు ఎమ్మెల్యే రాజయ్యని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకోగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి దంపతులను శాలువాతో సన్మానించి ఆశీర్వదించి హృదయపూర్వక పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, నాగేందర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గణపతి, జనగామ మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, సోషల్ మీడియా ఇంచార్జి విష్ణు, శ్రీవారి, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు సమంజం కాదు









నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలో రాహుల్ గాంధీపై అనర్హతా వేటు నిరసిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు 163వ జాతీయ రహదారిపై శనివారం ధర్నా, ప్రధాని దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ ధర్నా దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమానికి ముఖ్యఅతి థిగా కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ హాజరై మాట్లాడారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజ లందరి కష్టాలను తెలుసుకుంటూ, ప్రజలకు దగ్గరయి ఎనలేని కీర్తిని గడించి, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతో, అలాగే అదాని, అంబానీలు స్నేహం గురించి, దేశ సంపదను గుజరాతీలకు దోచిపెడుతూ, దేశ ఆర్థిక వ్యవస్థను క్షిన్నాభిన్నం చేస్తున్నాడని ప్రధాని నరేంద్ర మోడీని ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేక రాహుల్ గాంధీని అక్రమ అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, ఎస్.సి. సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సారయ్య, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుగొండ పూర్ణ, సూదిరెడ్డి జనార్దన్ రెడ్డి, ఎంపీటీసీలు గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన నాగలక్ష్మి- అనిల్ యాదవ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు చింత క్రాంతి, పడిదల సాంబయ్య, పడిగ పార్వతి, భూక్య రాజు, సర్పంచ్ లావుడియ లక్ష్మీ- జోగ నాయక్, ఉపసర్పంచులు బద్దం లింగారెడ్డి, బేతి దేవేందర్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్,వేల్పుగొండ ప్రకాష్,పాడియారాజు, సోమసాని నారాయణస్వామి, గణపాక సుధాకర్, దేపాక కృష్ణ, తండా కృష్ణ, తండా రవి, మిరియాల కృష్ణ, గోపిదాసు రజిత, గోపిదాసు వజ్రమ్మ, నద్దునూరి రతన్, జక్కు రణదీప్, పత్రి మధు, శ్రీను, జాడి యుగేందర్, ఓదెలా సంజీవ తదితర నాయకులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటు సమంజం కాదు

మంగపేట : కాంగ్రెస్ అగ్ర నాయకుడు, వయనాడ్ ఎంపీ రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం అనర్హత వేటు దారుణమని ఈ విషయాన్ని కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయని కాంగ్రెస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గుమ్మడి సోమయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని గంపోనిగూడెం క్రాస్ రోడ్డులో జయరాం రెడ్డి అధ్యక్షతన జరిగిన ధర్నా నిరసన ర్యాలీలో వందలాదిగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అప్రజాస్వామికంగా పరిపాలన సాగిస్తున్నదని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు బనాయించి రాక్షసానందం పొందుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధీగొండ కాంతారావు, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడ్యా శ్యాంలాల్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ ఖాన్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది నర్సింహారావు, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడెల నరేష్, సింగిల్ విండో డైరెక్టర్ బాలకృష్ణ, బ్లాక్ కార్యదర్శి ధూళిపాల బాలకృష్ణ, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాద మల్లయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు ముత్తినేని ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు హిదాయతుల్లా, ఉపాధ్యక్షుడు తూడి భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు అయ్యోరి యానయ్య, కొంకతి సాంబశివరావు, మైప లాలయ్య, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ మండలనాయకులు, కిసాన్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు

రాహుల్ పై అనర్హత వేటు భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు : ముత్తినేని సోమేశ్వరరావు

తొర్రూరు : కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పై అనర్హతా వేటు భావ ప్రకటన స్వేచ్ఛకు గొడ్డలి పెట్టు అని మాజీ టీపీసీసీ సభ్యుడు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెవిటి సధాకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సోమేశ్వరరావు మాట్లాడారు. మధ్యయుగం చక్రవర్తిలా మోడీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కోటగిరి సుదర్శన్, కందాడి అచ్చిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, నాయకులు నలమాస సమ్మయ్య, బొలగాని శ్రీనివాస్, రాహుల్ యువసేన మండల అధ్యక్షుడు రాయిపల్లి రాజు, తాండాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాహూల్ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికం

జనగామ కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహూల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామికమని, నరేంద్ర మోడీ నియంతృత్వానికి ఇది పరాకాష్ట అని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. రాహూల్ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని నిరసిస్తూ శనివారం స్థానిక రైల్వే స్టేషన్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రాధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్‌పల్లి లింగాజీ, జిల్లా నాయకులు ఉడుత రవి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి, చీటాకోడూర్ పిఎసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, ఎన్ఎస్‌యుఐ ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు జక్కుల వేణుమాధవ్‌లు మాట్లాడుతూ తమ పార్టీ అగ్రనేత రాహూల్ గాంధీపై అనర్హత వేటు వేయడం బారతదేశ చరిత్రలోనే చీకటి రోజుగా నిలిచి పోతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఒబిసి సెల్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ రాజశేఖర్, జిల్లా నాయకులు కట్ట కృష్ణ, రంగు రవి, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు తోటపల్లి రాజిరెడ్డి, మాజిద్, బండారు శ్రీనివాస్, మహేశ్వరం శ్రీనివాస్, పాము నర్సింగరావు, సలేంద్రి శ్రీనివాస్, బండ్రు సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు : కందాడి అశోక్ రెడ్డి

తొర్రూర్ రూరల్ : రాహుల్ గాంధీ లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కాందాడి అశోక్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అమ్మాపురం గ్రామ శివారు కొత్తగూడెంలో ఆయన మాట్లాడుతూ లోకసభ నుండి రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని సభాపతి ద్వారా రద్దు చేయడం అనేది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని భారత దేశ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమని యువనేత రాహుల్ గాంధీ ని చూసి మోడీ భయపడుతున్నాడని ఆయన ఆరోపించారు.

మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

కేసముద్రం రూరల్ : కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మోడీ దిష్టిబొమ్మను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళి నాయక్, టీపీసీసీ సభ్యులు దర్శన నాయక్ మాట్లాడుతూ రాహుల్ గాంధీని పార్లమెంట్ మెంబర్ సభ్యత్వాన్ని అనర్హతవేటు వేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా కాంగ్రెస్ పార్టీ పరిగణిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు తోట వెంకన్న, సింగిల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ చందు, కాంగ్రెస్ నాయకులు అయ్యూబ్ ఖాన్, డిసీసీ కార్యదర్శి తండా వెంకటేశ్వర్లు, ధనసరి ఉపసర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ నాయకులు గార్లపాటి సాయి, బాదావత్ శంకర్, మాసాడి శ్రీనివాస్, గుండు గోపాల్, తాజుద్దీన్, బైరు వెంకన్న, రాంబాబు, బండి పృధ్వి, మాజీ సర్పంచ్ దాసు, మిట్టగడుపుల యాకూబ్, గొల్లపల్లి మహేందర్ పాల్గొన్నారు.

రాహుల్ గాంధీ పై అనర్హత వేటు సరికాదు

బయ్యారం : రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేసి ఇబ్బందులకు గురిచేయాడాన్నీ సేవాలాల్ సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ తీవ్రంగా ఖండించారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామిక దేశంగా వర్ధిల్లుతున్న భారతదేశంలో బీజేపీ పార్టీ ప్రజల మధ్య కులాలు మతాల పేరుతో చిచ్చు పెడుతోందని, మైనార్టీ వర్గాలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. ఈ సమావేశంలో సేవాలాల్ సేన జిల్లా కార్యదర్శి తేజావత్ రవీందర్ నాయక్, జిల్లా నాయకులు సోమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ పై అనర్హత వేటు ను నిరసిస్తూ రాస్తారోకో

గార్ల : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా రాహుల్ గాంధీని లోక్ సభ నుండి రెండు సంవత్సరాలు అనర్హత వేటు వేసిందని ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు, ఎంపి రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో నల్ల బ్యాడ్జీ లు ధరించి స్థానిక నెహ్రూ కూడలిలో రోడ్డుపై బైటాయించి శనివారం అందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల పాటు పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ సభ్యత్వాన్ని రద్దు చేయడం దేశ చరిత్రలోనే చీకటి రోజు అని అన్నారు. ఈ రాస్తారోకో లో నాయకులు టి.కష్ణ గౌడ్,పి.రామారావు,రోడ్డుతో శంషాద్ బేగం, వినోద,డి.రాము,భీమా,జవహర్ లాల్, కోటేష్ తదితరులు ఉన్నారు.

జాతీయ రహదారి పై కాంగ్రెస్ ధర్నా

ములుగు : రాహుల్ గాంధీ పై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపుకు నిరసన గా కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు ములుగు జాతీయ రహదారి పై ధర్నా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రాస్తా రోకో నిర్వహించి నరేంద్ర మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ దోపిడీని, వైఫల్యాలను ప్రశ్నిస్తున్నందుకే రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేశారని, ప్రశ్నించే గొంతులను కేంద్రంలోని భాజపా సర్కార్ నొక్కుతోందని, కక్షసాధింపు చర్యలు చేస్తున్నారని విమర్శించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్,టీపీసీసీ కార్యదర్శి పైడాకుల అశోక్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకుతోట చంద్రమౌళి, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు వాకిటిరామకృష్ణ రెడ్డి,ఎస్సీసెల్ మండల అధ్యక్షులు మట్టే వాడ తిరుపతి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దేవ్ సింగ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అ ధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు వంశిదర్ రెడ్డి,అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి, నునేటి శ్యామ్, మాజీ సహకార సంఘం చైర్మన్ కునురి అశోక్ గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి మూశినపెల్లి కుమార్ గౌడ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య,యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అ ధ్యక్షులు బండి మధు,కొంగరినరేందర్,పైడి,సర్పంచులు గండికల్పన కుమార్, అల్లెమ్ సదానందం,రత్నం భద్రయ్య,గ్రామ కమిటీ అధ్యక్షులు చంద రాము,ముల రవీందర్ రెడ్డి,లక్ష్మ రెడ్డి,గుండ భిక్షపతి,ఎండీ లాల్ పాషా,ఎస్టీ సెల్ జిల్లా నాయకులుభద్రు, శ్రీనివాస్,సదానందం,లక్ష్మి నర్సు,చింత నిప్పుల భిక్ష పతి,పట్టణ అధ్యక్షులు వంగ రవి యాదవ్, లక్‌పతి, స్వామి,రొట్టె కిరణ్, ప్రభు, చంద్ బుతుకురి రవి ,సుమన్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పవిత్రమైనది



నవతెలంగాణ-రఘునాథపల్లి

హనుమాన్ చాలీసా పవిత్రమైందని హనుమాన్ చాలీసా పఠిస్తే దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయని పండితులు శ్రీనివాస్ శర్మ తెలిపారు. శనివారం రఘునాథపల్లి మండల కేంద్రంలోని కోళ్ల రవి గౌడ్ స్వగృహంలో హనుమాన్ స్వామి భక్తులకు భిక్ష స్వాములకు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ఇష్టమైన వడపప్పు బెల్లం అరటిపండు పండ్లను నైవేద్యంగా సమర్పించారు. మహాదేవ స్వామి ఆలయంలో తెల్లవారుజామున నిత్య పూజలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ స్వప్న దంపతులు ప్రముఖులు కోళ్ల వెంకటయ్య గౌడ్, స్వాములు కొన్నే సతీష్, స్వామి, కోళ్ల సాయి కుమార్ గౌడ్, నరసింహచారి, అశోక్, కోళ్ల సందీప్ గౌడ్,దుబ్బాక హరీష్ గౌడ్ , క్రరే వంశీ, కందుల అనిల్, పెర్నే అనిల్, కరింకొండ నాగరాజ్, క్రరె సన్నీ, దవెర మహేందర్, శగ నితిన్, కందుల గణేష్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

నెల్లుట్లకు ఉత్తమ జిల్లా స్థాయి జాతీయ అవార్డు



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామ పంచాయతీకి శనివారం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి జాతీయ పంచాయతీరాజ్ ఉత్తమ గ్రామపంచాయతీ పురస్కారాలు అవార్డు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీ శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, స్టేషన్ గణపురం శాసనసభ్యులు తాటికొండ రాజయ్య,జనగామ శాసనసభ్యులు ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ పాకాల సంపత్ రెడ్డి,కలెక్టర్ శివలింగయ్య చేతుల మీద పంచాయతీ రాజ్ అవార్డ్స్ దీన్ దయాల్ పురస్కార్ ఉమెన్స్ పురాత్ కార్ గుడ్ గవర్నెన్స్ అవార్డ్‌ను మండలం లోని నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపరాణి భూపాల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డిలు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలోఅడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ప్రఫుల్ దేశాయి పటేల్, డిఆర్డిఏ పిడి రామిరెడ్డి ఎంపిడిఓ మల్లికార్జున్, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-పాలకుర్తి

మండలంలోని దర్దేపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గిరగాని యాదగిరి గౌడ్ ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుంచి పడి మరణించడంతో మృతుడి కుటుంబానికి శనివారం కల్లుగీత కార్మిక సంఘం ఆర్థిక చేయూతనందించింది. మృతుడి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే సదుద్దేశంతో హైదరాబాదులోని కోరంగి ఫౌండేషన్ ను ఆర్థిక సాయం కోరగా జనగామ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య ఆధ్వర్యంలో మృతుడి భార్య గిరగాని విజయకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమ్మగాని నాగన్న గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మగారి రమేష్ గౌడ్ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బండి కొండయ్య గౌడ్, దర్దేపల్లి గ్రామ గీత సొసైటీ బాధ్యులు గిరగాని నరసయ్య, గిరగాని సమ్మయ్య, సుధాకర్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సహాయం

నవతెలంగాణ-పాలకుర్తి

మండలకేంద్రానికి చెందిన చిలకమారిమనోహర్ ఇటీవలే మృతి చెందడంతో శనివారం మండల కేంద్రానికి చెందిన పద్మశాలి పట్టణ సంఘం మృతుని కుటుంబానికి 5 వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలకమారి ఉప్పలయ్య,చిదురాల ఎల్లయ్య, కోటాబత్తిని రమేష్, చిలుకమారి సోమేశ్వర్, నాగేశ్వర్ ,అంజయ్య, ఉపేందర్ తదితరులు ఉన్నారు.



ఎడమ కాల్వతో సాగునీరు అందించాలి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

మల్లన్న గండి ఎడమ కాల్వతో వాగు ద్వారాగా సాగునీరు అందించాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు సునావత్ సుమన్ నాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాటికొండ, జిట్టే గూడెం, చిల్పూర్ మండలం గార్లగడ్డ తండా, ఫతేపూర్, క్రిష్టాజి గూడెం గ్రామాల రైతులకు మేలు జరిగే విధంగా మాజీ డిప్యూటీ సీఎంలు కడియం శ్రీహరి, తాటికొండ రాజయ్య చొరవ తీసుకుని రైతుల సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

ఎమ్మెల్సీ పోచంపల్లిని కలిసిన బొల్లం



నవతెలంగాణ-రఘునాథపల్లి

రఘునాథ్‌పల్లి మండల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నేత ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిని జనగామ జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షులు బొల్లం అజయ్ మణికంఠ కలిసి కోరారు. శనివారం హైదరాబాదులో లింగాలగణపురం జడ్పిటిసి గుడివంశీధర్ రెడ్డితో పాటు అజయ్ కలిసి అభివృద్ధి కోసం చర్చించారు. రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆయన వివరించారు.

డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం



నవతెలంగాణ-రఘునాథ్‌పల్లి

వివోఏలను సెర్ప్‌ఉద్యోగులగా గుర్తించాలని శనివారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొయ్యడ మల్లేష్, బొక్క రామచంద్రయ్య మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా రాష్ట్రంలో మహిళా సాధికార మహిళా సహకార అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయాన్ని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ చేసే వారిని గుర్తించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా కో ఇన్చార్జ్ జేరిపోతుల సుధాకర్, టీడీపీ జిల్లా నాయకులు కేతావత్ వీరు నాయక్, మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు రంగు శ్రీనివాస్ గౌడ్, మచ్చ అబ్బయ్య, వివోఏ గుగులోతు వీరునాయక్, గొల్లపల్లి వెంకటస్వామి పాల్గొన్నారు.

మల్కాపూర్ పంచాయితీకి ఉత్తమ అవార్డు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జిల్లా స్థాయి పంచాయితీ పురస్కారాలు 2023గానూ, చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామ పంచాయితీకి పచ్చదనం, పరిశుభ్రత, సామాజిక భద్రత గ్రామం కేటగిరీలో మండల, జిల్లా స్థాయిలో అవార్డు వచ్చిన నేపథ్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే రాజయ్య, జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, కలెక్టర్ శివలింగయ్య చేతుల మీదుగా శనివారం అవార్డు, ప్రశంసా పత్రాలను సర్పంచ్ కొంగరి రవి, పంచాయితీ కార్యదర్శి, కార్యవర్గం అందుకున్నారు.

గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు : మంత్రి ఎర్రబెల్లి



నవతెలంగాణ-దేవరుప్పుల

గ్రామాలు బాగుంటునే పట్టణాలు బాగుంటాయని అందుకే గ్రామాలు దేశానికి పట్టు కోమ్మలని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ సతత్ వికాస్ జాతీయ పంచాయతీ పురస్కారాలు 2023 జా తీయ స్థాయి బహుమతుల ప్రదానోత్సవంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా జిల్లా స్థాయి ఉత్తమ గ్రామ పంచాయితీలు 36 ఎంపిక కాగా వారికి అవార్డులు సర్పంచ్‌లకు అందజేశారు.అదేవిధంగా మండలంలోని మూడు పంచాయతీలు ఎంపీక కాగా కామారెడ్డిగూడెం సర్పంచ్ బిళ్ళ అంజమ్మ బియాదవ రెడ్డి, దరవాత్ తండా సర్పంచ్ గేమానాయక్, సింగరాజుపల్లి సర్పంచ్ గోపాల్ దాస్ మల్లేష్‌లు అవార్డులు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివలింగయ్య స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య,జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి,జెడ్పి చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి,జెడ్పిటిసి పల్ల భార్గవి సుందర్ రామిరెడ్డి, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం,వైస్ ఎంపీపీ కత్తుల విజయ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ పాల్గొన్నారు.

నేలపోగులకు పంచాయతీ పురస్కార అవార్డు



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా జాతీయ పంచాయతి పురస్కార అవార్డు నేలపోగుల గ్రామానికి రావడం జరిగింది.శనివారం నేలపోగుల గ్రామ పంచాయతీ సర్పంచ్ దూసరి గణపతి,గ్రామ కార్యదర్శి కి ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న పంచాయతి రాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శాసనసభ్యులు తాటికొండ రాజయ్య,ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, సంపత్ రెడ్డి,కలెక్టర్ చేతుల మీదుగా ప్రశాంత పత్రాన్ని అందుకుంటున్న నేలపోగుల సర్పంచ్ దూసరి గణపతి పంచాయతీ సెక్రెటరీ నాగరాజు అదేవిధంగా జాతీయస్థాయి పురస్కార అవార్డు కార్యక్రమంలో లింగాలగణపురం మండల ఎంపీపీ చిట్ల జయశ్రీ మండల నాయకులు అభినందించడం జరిగింది

ఐసీడీఎస్ సూపర్వైజర్‌కు సన్మానం



నవతెలంగాణ-పెద్దవంగర

ఐసీడీఎస్ సూపర్వైజర్ జలగం సునిత-శేఖర్ దంపతులను బీఆర్ఎస్ మండల నాయకులు శనివారం శాలువాతో ఘనంగా సన్మానించారు. సునిత సుదీర్ఘకాలంగా అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహించి, ఇటీవల సూపర్వైజర్‌గా పదోన్నతి పొందారు. రాబోయే రోజుల్లో ఆమె ఉత్తమ సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వెంకన్న, ఉపేందర్, రవి, ఎల్లయ్య,సమ్మయ్య, సంపత్‌కుమార్, వీరస్వామి, యాకయ్య పాల్గొన్నారు.

ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు : ఐలయ్య



నవతెలంగాణ-పెద్దవంగర

రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలను అందిస్తుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. శనివారం బావోజీ తండాలో గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐలయ్య హాజరై మాట్లాడారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో ప్రతీ గ్రామంలో పలు అభివృద్ధి పనులు మంజూరైనట్లు తెలిపారు. వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రజాప్రతినిధులకు సూచించారు. తండాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మంత్రి ఎర్రబెల్లి ప్రత్యేక చొరవ చూపుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధన మేరకు రైతులకు పునరావాసం కింద ఎకరానికి పదివేలు అందిస్తామని చెప్పారు.అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మండల పార్టీ కార్యవర్గ సభ్యుడు బానోత్ హర్య నాయక్ కుటుంబానికి రూ 1.50 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిధి, ఎల్ఓసీ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మండల రైతు సెల్ ప్రధాన కార్యదర్శి బానోత్ గోపాల్, ఉపసర్పంచ్ జాటోత్ విజయ భాస్కర్, పార్టీ కార్యదర్శి జాటోత్ సీతారామ్, మండల ఎస్టీ సెల్ సంయుక్త కార్యదర్శి జాటోత్ రవీందర్, మాజీ పార్టీ అధ్యక్షుడు జాటోత్ కిష్టు, నాయకులు జాటోత్ శంకర్, బానోత్ కిషన్, జాటోత్ వెంకన్న, ధరావత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

పోషక విలువలు కలిగిన ఆహారమే శ్రేష్ఠం : మల్లీశ్వరీ



నవతెలంగాణ-నెల్లికుదురు

గర్భిణీ స్త్రీలకు పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే అంగన్వాడి టీచర్ల లక్ష్యమని ఐసిడిఎస్ సూపర్వైజర్ మల్లీశ్వరి అన్నారు. మండలంలోని రాజుల కొత్తపల్లి సెక్టర్ పరిధిలోని చిన్ననాగారం మీట్య తండా అంగన్వాడి సెంటర్లలో ఆ గ్రామ సర్పంచ్ ఎంపీటీసీ నరేష్ లక్ష్మణ్‌తో కలిసి చిరుధాన్యాల్లోనే పోషక ఆహార విలువలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఏ ఏ పోషకాలు ఉంటాయి అవి ఎలా ఉపయోగపడతాయి, గర్భిణీ స్త్రీలకు బాలింతలకు చిన్న పిల్లలకు ఎలా వాడాలి ఎంత శాతం ఆరోగ్యానికి కావాల్సిన పోషక విలువలు అనే అంశాల పైన అంగన్వాడి సెంటర్లకు వచ్చే బాలింతలకు గర్భిణులకు చిన్న పిల్లలకు తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. పిల్లలబరువులు తల్లులు తెలుసుకోవాలని అంగన్వాడి టీచర్లు ఎత్తుకు దగ్గర వయసు తెలుపుతారని వాటికి తగ్గట్టుగా పిల్లలకు పోషకాలు అందించి ఆహారాన్ని అందించడం వల్ల పిల్లలు ఆరోగ్యం పంతులుగా ఉండి ఎదుగుతారని అన్నారు. ఇలాంటి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రతి చిరుధాన్యంపై అవగాహన కలిగి ఉండాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు దాసరి కవిత, చెడుపాక శ్రీలత, జ్యోతి, మంజుల, ఏఎన్ఎం అలివేలు, ఆయాలు విజయ, సుమలత తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణకు బీజేపీ ప్రభుత్వం చేసింది శూన్యం

సీపీఐ ప్రజా పోరు యాత్రకు సీపీఎం శ్రేణుల సంఘీబావం

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు సందర్భంగా విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలు చేయడంలో బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు అన్నారు.బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హమిలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ అధ్వర్యంలో శనివారం చేపట్టిన ప్రజా పోరు యాత్ర మొదటి రోజుకు గార్లకు చేరుకున్న సందర్భంగా స్థానిక నెహ్రూ సెంటర్‌లో జరిగిన సభలో బిజెపి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. రాష్ట్రం ఎర్పడి తొమ్మిది సంవత్సరాలు గడుస్తున్న విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు బయ్యారంలో ఉక్కు కర్మాగారం, ములుగులో గిరిజన యూనివర్సిటీ, ఖాజీపేట రైల్వే కోచ్ నిర్మాణం హమిలను గంగలో కలిపారని విమర్శించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా దేశంలో ప్రతి పక్ష పార్టీలపై బిజెపి ప్రభుత్వం కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు. కేంద్రం నుండి రాష్ట్రానికి ఏ నిధులు తెచ్చారో రాష్ట్ర బిజెపి నాయకులు ప్రజలను సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి పార్టీ ఆటలను కమ్యూనిస్టు పార్టీలు అడ్డుకుంటాయని స్పష్టం చేశారు. బిజెపి అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేయడానికి ఈ ప్రజా పోరు యాత్ర సాగుతుందని చెప్పారు.ముందుగా పాదయాత్ర కు సిపిఐ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. డప్పులు, కోలాటాలతో పాదయాత్ర సాగింది.ఈ యాత్రలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.విజయసారది, రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్,సిపిఐ కార్యవర్గ సభ్యులు కర్రె బిక్షపతి,సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న,నాయకులు శ్రావణ్,రమేష్,మాగం లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

యాత్రకు సీపీఎం శ్రేణులు సంఘీభావం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ కు తీవ్ర అన్యాయం చేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. సిపిఐ అధ్వర్యంలో జరుగుతున్న ప్రజా పోరుయాత్ర గార్ల కు చేరుకున్న సందర్భంగా సంఘీబావం తెలిపి మాట్లాడారు.బిజెపి ప్రభుత్వం నల్లధనం వెలికి తీసి పేదల ఖాతాలో చేస్తామని నేటి వరకు దాని ఊసేలేదని ఎద్దేవా చేశారు. మతోన్మాదంతో దేశంలో పరిపాలన సాగించాలని చూస్తుందనిమండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న వేల మంది పోడు సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.సంఘీబావం తెలిపిన వారిలో జిల్లా,మండల నాయకులు భూక్య హరి, ఎ.రామకృష్ణ, ఆర్.శ్రీను, సాయి, కోటయ్య, బి.రాజేష్ తదితరులు సంఘీబావం తెలిపి యాత్రలో పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-గూడూరు

ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కార్యకర్తలకు అండగా ఉంటానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం గూడూరు మండలంలో ఆత్మీయ సమ్మేళనం మట్టేవాడ గ్రామ అటవీ ప్రాంతంలో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి చేసిన కార్యకర్తలను ఉద్దేశించి ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ సారధ్యంలో పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని. పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తను బిఆర్ఎస్ ప్రభుత్వం గుర్తిస్తుందని, నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రజల్లో తీసుకెళ్లి ఎప్పటికప్పుడు వారిని చైతన్య పరచాలని, పార్టీని బూతు స్థాయి నుండి బలోపేతం చెయ్యాలి. పార్టీకి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పని ఆదేశించారు. ప్రజల అంటే బిఆర్ఎస్ దండు అని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి కో ఆప్షన్ ఎం.డి. ఖాసీం, ఎంపిపి సుజాత మోతిలాల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వేం వెంకటకృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ , వైస్ ఎంపీపీ ఆరే వీరన్న, సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, మట్టేవాడ సర్పంచ్ ఈసం సంధ్య సూర్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతు కో ఆర్డినెటర్లు, గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.



జనగామలో నేడే లయన్స్ ప్రభంజనం

నవతెలంగాణ-జనగామ

లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ 320ఎఫ్ అవిభక్త వరంగల్ జిల్లా ప్రాంతానికి చెందిన లయన్స్ జిల్లా ఏడవ మహాసభ ప్రభంజనం పేరుతో ఆదివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు తెలిపారు. జనగామ భ్రమరాంబ కన్వెన్షన్లో నిర్వహిస్తున్న ఈ మహాసభలో ముఖ్య అతిథిగా మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు పాల్గొంటున్నారు. గౌరవ అతిథులుగా లయన్స్ మల్టిపుల్‌నాయకులు డా.జీ. బాబురావు,ఎం.విద్యాసాగర్ రెడ్డి, ముచ్చ రాజిరెడ్డి, ఉపజిల్లా గవర్నర్‌లు ఎన్. వెంకటేశ్వర రావ్, కుందూరు వెంకట్ రెడ్డి, కన్వెన్షన్ చైర్మన్ జిల్లా చీఫ్ అడ్వైసర్ డా.డి.లవకుమార్ రెడ్డి, జిల్లా కేబినెట్ అడ్వైసర్ పి.సంపత్‌రెడ్డి పాల్గొంటున్నారు. ఇప్పటివరకు ప్రతినిధులుగా తమ పేర్లు నమోదు చేసుకున్న 700 మంది లయన్స్ ఇతర నాయకులు సుమారు వెయ్యి మంది పాల్గొనే ఈ ప్రభంజనం ఏర్పాట్లను జిల్లా క్యాబినెట్ సెక్రటేరియట్ నాయకులు నాగబండి రవీందర్, అల్లాడి ప్రభాకర్ రావు, చంద్రగిరి ప్రసాద్, కుర్రెముల యాదగిరి, కృష్ణజీవన్ బజాజ్, కన్నా శ్రీనివాసులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు, ప్రతినిధులందరు సకాలంలో పాల్గొని ప్రభంజనం వేడుకలను విజయవంతం చేయగలరని జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు కోరారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలుకు నైపుణ్యత పరీక్ష

నవతెలంగాణ-తాడ్వాయి



చేపల పెంపకం వైపు గిరిజన మత్స్య పరిశ్రమ సహకార సంఘాల ఏర్పాటుకు నైపుణ్యత పరీక్షా 5 గ్రామ పంచాయతీల గిరిజనుల పరీక్ష నిర్వహించారు. శనివారం మండల కేంద్రంలోని జిన్నల చెరువులో మండలంలోని బీరెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఆశన్నగూడ ఎల్లపూర్ 7మంది గిరిజనులు, గంగారం పంచాయతీలో 19 మంది, మేడారం 18 మంది, వెంగళాపూర్ 12 మంది, ఊరట్టం 6మంది గిరిజనులతో గిరిజన మత్స్య కారులకు నైపుణ్యత పరీక్ష నిర్వహించారు. శ్రీపతి ఆధ్వర్యంలో నైపుణ్యత పరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటిడిఏ పైసా జిల్లా కోఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు గిరిజనుల్లో నీలి విప్లవాన్ని ప్రోత్సాహం అందిస్తుందన్నారు. మత్స్య సంఘాల ఏర్పాటు ద్వారా ఉచిత చేపపిల్లలు, వలలు, తెప్పలు, 75 శాతం రాయితీతో శీతలీకరణ వాహనాలు, సైకిళ్ళు, సైకిల్ మోటార్ లాంటి యంత్రాలు అందించారని తెలిపారు. ప్రమాద భీమా క్రింద 5 లక్షల రూపాయలు ప్రభుత్వమే స్వయంగా అందిస్తుందన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి పిల్లి శ్రీపతి, గంగారం సర్పంచ్ గౌరబోయిన నాగేశ్వర రావు, మత్స్య క్షేత్ర అధికారి రమేష్, జిసిసి డైరెక్టర్ పులసం పురుషోత్తం, ఆదివాసీ అడ్వకేట్ మడి సాయిబాబు, తుడుందెబ్బ తాడ్వాయి మండల అధ్యక్షుడు గౌరబోయిన మోహనరావు, మత్స్య సిబ్బంది మౌనిక, పిసా మోబిలిజెర్స్ సిద్దబోయిన నర్సింగరావు, గౌరబోయిన స్వామి, అళ్ళెం రాజేష్, గొంది రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎస్సైకి సన్మానం




నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా గౌడ జేఏసీ గౌడ్ ఐక్యవేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శని వారం ములుగు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పవన్ కుమార్‌ను ఘనంగా సన్మానించి బోకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్, గౌడ జేఏసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కునూరు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ముసినపెల్లి కుమార్ గౌడ్, గౌడ జేఏసీ గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, గౌడ జేఏసీ యూత్ రాష్ట్ర నాయకులు కత్తి సాయి గౌడ్, గౌడ జేఏసీ నాయకులు ఓడ రాజు గౌడ్, పులి ప్రకాష్ గౌడ్, కక్కర్ల అశోక్ గౌడ్, తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గుండెబోయిన బిక్షపతి గౌడ్, పైడిమల్ల రంజిత్ గౌడ్, పాల్గొన్నారు.

ఎస్సై పవన్ కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

ములుగు నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై పవన్ కుమార్‌ను కాంగ్రెస్ నేతలు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చింతనిప్పుల బిక్షపతి, గండి కుమార్, ఎండి అహ్మద్ పాషా, లాల్ పాషా,దండబోయిన రఘుపతి పాల్గొన్నారు.

జాతీయ జీపీ అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-గూడూరు

గూడూరు మండలంలోని పలుగ్రామపంచాయతీలకు జాతీయ గ్రామ పంచాయతీ అవార్డు 2023 మండల స్థాయి అవార్డుల మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చేతుల మీదుగా అందజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శిలకు వేరువేరుగా అవార్డులను ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, కార్యదర్శిలు చేస్తున్న కృషి ఎనలేనిది అన్నారు. గ్రామాలలో చేసిన పనులు ఎప్పటికీ చిరకాలం నిలిచిపోతాయని మంచి గుర్తింపు తెస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపిపి సుజాత మోతిలాల్, జెడ్పి కో ఆప్షన్ ఎం.డి.ఖాసీం, తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, వివిధ గ్రామాల, సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు పంపిణీ

నవతెలంగాణ - ములుగు

ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో దేవగిరిపట్నం హైస్కూల్, ములుగు బాయ్స్ హైస్కూల్, ములుగు గర్ల్స్ హైస్కూల్, ములుగు ప్రభుత్వ హైస్కూల్, బండారుపల్లి హైస్కూల్, మల్లంపల్లి హై స్కూల్, వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా ఎగ్జామ్ ప్యాడ్స్, నర్సాపూర్, దేవిపట్నం హైస్కూల్ విద్యార్థులు ఎగ్జామ్ ప్యాడ్స్‌తో పాటు రెండు పెన్నులు, పెన్సిల్స్, స్కేల్స్ అందించారు. ప్రతి పాఠశాలకు ఒక డిక్షనరీ కూడా అందించారు.ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ క్లబ్ అధ్యక్షులు చుంచు రమేష్, కార్యదర్శి ముక్కు సుబ్బారెడ్డి, కోశాధికారి మెరుగురమేష్, డిస్టిక్ చైర్పర్సన్ కొండి సాంబశివ, సానికొమ్ము రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

రేడియాలజీ హబ్ భవనం సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : కలెక్టర్ కృష్ణ ఆదిత్య

నవతెలంగాణ-ములుగు



నూతనంగానిర్మించిన రేడియాలజీ హబ్ భవనం సుందరీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. కృష్ణ ఆదిత్య సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన రేడియాలజీ హబ్ భవనంను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అన్ని రూములు కలియ తిరుగుతూ సుందరీకరణ పనులు తుది మెరుగులకు సంబంధించి పలు సూచనలు చేశారు.రేడియాలజీ యంత్రాల అమర్చే విధానం గురించి ప్రభుత్వ వైద్యశాల సూపర్డెంట్ జగదీష్‌కు సూచనలు చేశారు.అనంతరంజిల్లా కేంద్రంలో పంచాయతీరాజ్,ఉద్యానవన శాఖ, ముఖ్య ప్రణాళిక శాఖ కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ముఖ్య ప్రణాళిక కార్యాలయంలో రికార్డు పరిశీలించారు. ఉద్యానవన శాఖ కార్యాలయం సిబ్బంది గురించి వారి వివరాలు తెలుసుకున్నారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. కార్యాలయం చుట్టూ పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ తనిఖీ సందర్భంలో సిపిఓ ప్రకాష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ జగదీష్, పంచాయతీరాజ్ ఈఈ దిలీప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులు - 6 గురి పై కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల

అదనపు కట్నం కోసం వేదిస్తున్న 6 గురు వ్యక్తులపై కేసు నమోదు చేసిన సంఘటన శనివారం మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మద్దివంచ పంచాయతీ కొత్త తండాకు చెందిన వాంకుడోత్ గణేష్-మౌనికలకు గత తొమ్మిది సంవత్సరాల క్రితం వివాహం కాగా వీరికి ఇద్దరు సంతానం కలిగి ఉన్నారు.పెళ్ళి సమయంలో తమ తల్లిదండ్రులు భర్త గణేష్‌కు 5 లక్షల రూపాయలు, 6 తులాల బంగారం, లక్ష రూపాయల గృహోపకరణాలు సామగ్రి కట్నంగా ఇచ్చారని,అయిన భర్త గణేష్ గత కొంత కాలంగా అదనపు కట్నం తేవాలని బంధువులతో కలిసి రోజు భార్య మౌనికను శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు.అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేస్తున్న భర్త గణేష్, అతనికి సహకరిస్తున్న బంధువుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని భార్య మౌనిక స్థానిక పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గణేష్‌తో పాటు బంధువులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

ఎస్సై పవన్ కుమార్‌ను సత్కరించిన ఎమ్మార్పీఎస్ నేతలు

నవతెలంగాణ-ములుగు

ములుగు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైపవన్ కుమార్‌ను ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా మహాజన సోషలిస్టు పార్టీ ములుగు జిల్లా నాయకులు నద్దునూరి రమేష్ మాదిగ మాట్లాడుతూ దళితులు, గిరిజనులపై అవమానాలు,దాడులు దౌర్జన్యాలు జరగకుండా జిల్లా కేంద్ర పోలీస్ స్టేషన్ పరిధి వరకు అవగాహన పౌర హక్కుల దినోత్సవ సదస్సులు రెవెన్యూ పోలీస్ యంత్రాంగం పంచాయతీరాజ్ శాఖ కలిపి సదస్సులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగిందని నద్దునూరి రమేష్ మాదిగ తెలిపారు.

కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తథ్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ - ములుగు



కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు తద్యమని, కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి సాధ్యమనీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.కర్ణాటక రాష్ట్రం బెంగుళూర్ రాయచూర్‌లో ఎఐసిసి ఇంచార్జి బోస్ రాజ్ ఆధ్వర్యములో శనివారం జరిగిన మహిళా కాంగ్రెస్ సదస్సుకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములు గు ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఇంటి యజమానులకు ప్రతి నెల రెండు వేలు ఇవ్వడం జరుగుతుంది అని, అదే విధంగా నెలకు ఇంట్లో ప్రతి మనిషికి 10 కేజీల బియ్యం200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇవ్వడం, నిరుద్యోగ యువతకు డిగ్రీ పూర్తి చేసిన వారికి నిరుద్యోగ భృతి ప్రతి నెల 3 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుంది అని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది కేం ద్రంలో బిజెపి గ్యాస్ సిలిండర్ 1200 చేసింది అని, మహిళా సోదరి మనులు ఆలోచన చేసి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాని, కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యం అవుతుంది అని సీతక్క అన్నారు.

నిరుద్యోగ మహాధర్నాకు తరలి వెళ్ళిన బీజేపీ శ్రేణులు

నవతెలంగాణ-తొర్రూరు

టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాధర్నాకు తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తరలి వెళ్ళడం జరిగింది. బీజేపి మానుకోట జిల్లా అధ్యక్షుడు ఒద్దిరాజు రాంచందర్ రావు జెండా ఊపి వాహనాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది నిరుద్యోగులు పగలనక,రాత్రనక, కష్టపడి హాస్టల్లో ఉండి చదువుకుంటే కేసీఆర్ సర్కారు అసమర్థ పాలన వల్ల నిరుద్యోగ యువత భవిష్యత్తు బుగ్గి పాలయింది అని తెలిపారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కొడుకు కేటీఆర్ పీఎ ఈ పేపర్ లీకేజీ కేసులో ఉండడంతో ఈపేపర్ లీకేజీ కేసులో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని తేలింది అని, నైతిక బాధ్యత వహించి కేటీఆర్ వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు. పేపర్ లీకేజీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా నాయకులు,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, బొమ్మనబోయిన కుమార్,రాయపురం రాజకుమార్,జలగం రవి,సింగారపు సతీష్, సిరికొండ సంపత్, పల్లె సందీప్, శివ,ధరావత్ సుమన్,ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన యోగా శిక్షణా తరగతులు

నవతెలంగాణ-మహబూబాబాద్

సర్వ శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్థాయి వ్యాయామ ఉపాధ్యాయులుకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం అరుణ యోగా వారు స్థానిక సోషల్ వెల్ఫేర్ గర్ల్ హై స్కూల్ నందు ఈ నెల 20 నుండి 25 వరకు జరిగిన యోగా శిక్షణ ముగింపు సమావేశంలో శనివారం జిల్లా విద్యాశాఖాధికారి పి.రామారావు మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో గుర్తింపు రావడానికి క్రీడలు ముఖ్యమని, ఆక్రీడాకారులను తయారు చేసే విధానంకు వ్యాయామ ఉపాధ్యాయులది తొలి అడుగు అని, అట్టి వ్యాయామ ఉపాధ్యాయులు నేటి విద్య వ్యవస్థలో ముఖ్య భాగం అని అన్నారు. అరుణ యోగ నుండి నారాయణ రెడ్డి,శివ రామ్ శిక్షణ ఇచ్చారని, దీనికి జిల్లా లోని ప్రభుత్వ, జిల్లా పరిషత్ కేజీబీవీ, మోడల్ స్కూల్స్ నుంచి 86 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం : సర్పంచ్ కడెం యాకయ్య

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యమని గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు ఎక్కువగా తీసుకోవాలని అమ్మాపురం సర్పంచ్ కడెం యాకయ్య అన్నారు. పోషక పక్వాడ వేడుకలలో భాగంగా శనివారం మండలంలోని అమ్మాపురం అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలు, బాలింతలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించి, చిరుధాన్యాలతో ఆహార పదార్థాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ కడెం యాకయ్య పాల్గొని ఆరు నెలల పిల్లలకు అన్న ప్రాసన, మూడు సంవత్సరాల పిల్లలకు అక్షరాభ్యాసం చేయించి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారంలో చిరుధాన్యాలు అయిన కొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు, రాగులు వంటి వాడకం ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చొరవతో అంగన్వాడిలను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎస్.కె గౌస్యా, ఏఎన్ఎం కమల, శారద, ఆశా వర్కర్లు, అంగ న్వాడి టీచర్లు పద్మ, కవిత, సరోజన, అలివేలు, సరస్వతి, వసంత, ఆయాలు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రంలో సామూహిక సీమంతాలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ పక్షంకార్యక్రమం జరిగింది. ఉమ్మడి కోమటిపల్లిలోని తారసింగ్ తండా, గ్రామపంచాయతీ పాతతండా,చంద్ర తండా గ్రామపంచాయతీలోని మూడు జిపిల అంగన్వాడి టీచర్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ నీలం యాకయ్య, ఉపసర్పంచ్ కర్పూరపు ముత్తమ్మ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని, పిల్లలు పరిశుభ్రత పాటించాలని, గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారాన్ని తీసుకొని సుఖప్రసవాలకు దారితీస్తుందని ఆరోగ్యరీత్యా జాగ్రత్తలు తీసుకుంటూ అంగన్వాడి సెంటర్లలో చేస్తున్న సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జి .రాజకుమారి, బి. కవిత ,ఎన్ జ్యోతి ,ఎంవి .రమణ, ఎం. విజయ ,జి. వినోద ,జి .శాంతి, ఎన్ సుశీల ఆశా వర్కర్లు ఎన్ మల్లిక ఈ .లలిత ఆయాలు సిహెచ్. జ్యోతి ఎస్.నీలిమ గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-బచ్చన్నపేట

మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య ఆదేశాల మేరకు ,బచ్చన్నపేట మండలం బండనాగారంలో గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడుగా ఆరేళ్ల భాస్కర్‌ని, ప్రధాన కార్యదర్శి గా ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ఉపాద్యాక్షులుగా మనేపల్లి బుమయ్యాను, గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడుగా బత్తిని సాయిబాబాగౌడ్, యూత్ ఉపాద్యాక్షులు దామెరా సురేష్‌ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వంచ వెంకట్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి, జంగిలి స్వామి, మాజీ కొడువాటూర్ దేవస్థానం చేయిర్మెన్ చల్ల సురేందర్ రెడ్డి,ఓబీసీ సెల్ జిల్లా వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ బత్తిని రాజలింగం, ఇమ్మడి రాకేష్ కన్నా, బద్ధీ పండుగ కరుణాకర్ రెడ్డి, షెద్దిని నర్సింలు, మనేపల్లి బలరాం, మనేపల్లి సాయిలు, జంగిలి రాజు, గొరరం పవన్,మనేపల్లి మల్లయ్య, మనేపల్లి బాబూరావు, ఇప్ప శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మనేపల్లి యదయ్య,కుంచం మల్లయ్య, సవాది లక్ష్మరెడ్డి, మనేపల్లి బిక్సపతి,మనేపల్లి నర్సయ్య, చిలుక ప్రవీణ్ పాల్గొన్నారు. అనంతరం ఆరేళ్ళ భాస్కర్, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మనేపల్లి భూమయ్య, సాయిబాబ మాట్లాడుతూ తన నియమాకనికి సహకరించిన గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం గురించి అహర్నిశలు కష్ట పడుతూ పార్టీ అధికారాంలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని అన్నారు.

సాంప్రదాయ వైద్య విధానం పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-గూడూరు

సాంప్రదాయ వైద్య విధానాలపై ప్రభుత్వ హెూమియో డిస్పెన్సరీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శనివారం మండలంలోని కేజీబీవీ, జెడ్‌పిహెచ్ఎస్ గర్ల్స్ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు హెూమియో మెడికల్ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమం తెలంగాణ ఆయుష్ శాఖ డైరెక్టర్ ప్రశాంతి ఐఏఎస్ ఆదేశానుసారం డాక్టర్ రవి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి రజిత, సంజీవరావు, జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు స్వరూప, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ వసంత తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్‌కు ఆహ్వానం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మైలారం గ్రామంలో ఈనెల 29 న ఎస్సీ కార్పొరేషన్‌లో అమలు అవుతున్న పథకాలపై అవగాహన కల్పించడానికి అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ కు స్థానిక సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్, మస్కే కళ్యాణ్ ఆహ్వానం పలికారు. శనివారం చైర్మన్ శ్రీనివాస్ స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందించి అవగాహన సదస్సుకు రావాలని ఆహ్వానించారు. సర్పంచ్ ఆహ్వానం మేరకు తప్పనిసరిగా వస్తానని చైర్మన్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.

క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన, నమోదు

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కాట్రపల్లి గ్రామంలో ఇటీవల అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను ఏఈవో గీత ఆధ్వర్యంలో శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నమోదు చేసుకున్నారు. సర్పంచ్ పులుగు సాగర్‌రెడ్డి,ఎంపీటీసీ గాయపు ప్రచురణా భాస్కర్ రెడ్డి గ్రామ పరిధిలోని పంటచేలకు వెళ్లి దెబ్బతిన్న పంటల వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. మొక్కజొన్న పంట 300 ఎకరాలలో దెబ్బ తిన్నట్లు ప్రాథమికంగా నమోదు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీలత, గ్రామ రైతుకమిటీ కన్వీనర్ మిల్కూరి రామచంద్రారెడ్డి, కర్ర రాజిరెడ్డి, వార్డు సభ్యులు వల్లపు కుమార్, మందాటి రాజేశ్వర్, కారోబార్ వల్లెం సుధన్ రెడ్డి, నాయకులు సొల్లేటి రాజు,చెవ్వ రమేష్, వీఆర్ఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌లు ఉత్తమ సేవలతో ప్రజాదరణ చూరగొనడం అభినందనీయం









నవతెలంగాణ-నర్సంపేట

గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా సర్పంచ్‌లు ఉత్తమ సేవలను అందిస్తూ ప్రజాధరణ చూరగొడం అభినందనీయమని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ ఉత్తమ అవార్డులను అందుకున్న సర్పంచ్, కార్యదర్శిలను ఎమ్మెల్యే మెమోంటోలను అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి దిశలో తీసుకెళ్లడంలో తెలంగాణ ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా నిధులను కేటాయిస్తుందని సర్పంచ్‌లకు తగిన మార్గదర్శకాలను జారీచేస్తూ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడానికి ప్రోత్సహిస్తుందన్నారు.ప్రభుత్వ లక్ష్యాలను ఆచరణలో అమలు చేయడానికి సర్పంచ్‌లు, అధికారులు విశేషంగా పాటుపడడం అభినందనీయమన్నారు. 27 గ్రామలు పలు అంశాల్లో జాతీయ స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయన్నారు. గ్రామాలను ప్రగతిపథంలో తీసుకెళ్లడంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మరింతగా కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో పేదరికంలేని, మెరుగైన జీవనోపాధి పంచాయతీలుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ అవార్డులకు ఎంపికైన రామవరం, ముత్తోజిపేట, భాంజీపేట సర్పంచ్, కార్యదర్శిలకు అవార్డులను అందజేయగా ఆరోగ్యకమైన పంచాయతీలుగా, చైల్డ్ ఫ్రెండ్లీ పంచాయతీలుగా భాంజీపేట, చంద్రయ్యపల్లి, మాధన్నపేట, రాజుపల్లి, నాగుర్లపల్లి, రాజుపేట గ్రామాలు ఎంపిక కాగా సరిపడా నీరు కలిగిన పంచాయతీలుగా లక్నెపెల్లి, ఇటుకాలపెల్లి, గుంటూర్‌పల్లి, కమ్మపెల్లి ఎంపిక కాగా క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీలుగా కమ్మపెల్లి, భోజ్యానాయక్ తండా, ముత్యాలమ్మతండా, స్వీయ సమృద్ధమైన మౌళిక సదుపాయలు కలిగిన పంచాయతీలుగా ముగ్దుంపురం, ఏనుగల్‌తండా, మహేశ్వరం, సామాజిక భద్రత కలిగిన పంచాయతీలుగా పాత ముగ్దుంపురం, ఏనుగల్‌తండా, ఇప్పల్ తండా, గుడ్ గవర్నన్స్‌తో పంచాయతీలు ఆకులతండా, దాసరిపల్లి, రాజపల్లె, మహిళా స్నేహి పూర్వక పంచాయతీలుగా గురిజాల, చంద్రయ్యపల్లి గ్రామ పంచాయతీలు ఈ అవార్డులకు ఎంపిక కాగా ఈ మేరకు సర్పచ్‌లకు అవార్డులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మోతె కలమ్మ, జెడ్పీటీసీ కోమండ్ల జయమ్మ, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

కొంక పాక కు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు

పర్వతగిరి : మండలం లోని చౌటపల్లి కి జిల్లా స్థాయి జాతీయ పంచాయితీ పొందింది. 2023 జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవం లో భాగంగా స్వయం సమద్ధి మౌలిక సదుపాయాలు కలిగిన గ్రామంగా కొంకపాక ఎంపికైన సందర్భంగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా స్థానిక సర్పంచ్ వర్కాల రమేష్,పంచాయతీ కార్యదర్శి హుస్సేన్ లు అవార్డులు అందుకున్నారు.ఈ సందర్భంగా కొంకపాక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా ఏనుగల్

ఇటీవల ప్రకటించిన జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు లో బాగంగా ఉత్తమ ఈ గవర్నెన్స్ ను అవార్డును మండలం లోని ఏనుగల్ గ్రామ పంచాయతి అవార్డును రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జడ్పీ చైర్మన్ గండ్ర జ్యోతి చేతుల మీదుగా ఏనుగల్ గ్రామ సర్పంచ్ ధంశెట్టి సంధ్యారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి గుగులోత్ యాకూబ్ లు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, ఎంపీఓ పాక శ్రీనివాస్ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

చౌటపల్లి కార్యదర్శి సరితకు ఘన సన్మానం

వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఉప్పరపల్లి క్రాస్ రోడ్ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డులో భాగంగా పర్వతగిరి మండలంలోని చౌటపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి సరితను వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ శాలువాతో సన్మానించి మెమొంటో ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కమల, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, ఎంపీడీవో చక్రాల సంతోష్ కుమార్, జిల్లా కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

వరికోల్‌కు మూడు అవార్డులు...

నడికూడ : మండలంలోని వరికోల్ గ్రామం అభివద్ధిలో ఆదర్శంగా నిలిచి జాతీయ పంచాయతీ పురస్కార జిల్లాస్థాయి అవార్డు కు ఎంపిక కావడం జరిగింది. వరికోల్ గ్రామానికి జిల్లా స్థాయి మూడు అవార్డులు రావడం అభినందనీయం. మొదటి బహుమతిగా చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్, రెండో బహుమతిగా సోషల్ సెక్యూరిటీ విలేజ్, మూడో బహుమతిగా పవన్ టీ ఫ్రీ విలేజ్ గా అధికార యంత్రాంగం ఎంపిక చేసి గ్రామ సర్పంచ్ సాధు నిర్మల సమ్మిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కి హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కార అవార్డు అందజేసి ఘనంగా సత్కరించారు. వరికోలు గ్రామానికి మూడు అవార్డులు రావడం చాలా సంతోషకరంగా ఉందని మండల ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్ గ్రామ సర్పంచ్ సాదు నిర్మల సమ్మిరెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపిఓ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామ పంచాయతీగా రామకృష్ణాపురం

జాతీయ పంచాయతీ పురస్కార్ అవార్డు లో భాగంగా జిల్లా స్థాయి పవర్ టి ఫ్రీ విలేజ్ పురస్కార అవార్డు గ్రామంగా నడికుడ మండలం రామకృష్టాపురం గ్రామాన్ని ఎంపిక చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పంచాయతీరాజ్ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే తాడికొండ రాజయ్య చేతుల మీదుగా రామకష్టాపురం గ్రామ సర్పంచ్ పెండ్లి రాజు, పంచాయతీ కార్యదర్శి బిక్షపతి అవార్డులు అందుకున్నారు. నడికుడ మండలం రామకష్టాపురం గ్రామానికి అవార్డు వచ్చినందుకు మండల ఎంపిపి మచ్చ అనసూర్య రవీందర్ సర్పంచ్ రాజును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, ఎంపీఓ అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ గ్రామపంచాయతీగా దీక్షకుంట

నెక్కొండ : జిల్లా స్థాయిలో ఉత్తమ గ్రామపంచాయితిగా దీక్షకుంట,వెంకటాపురం,బొల్లికొండ గ్రామాలు ఎంపికయ్యాయి.శనివారం వరంగల్ అర్బన్ కలెక్టరేట్ కార్యాలయంలో అవార్డ్ ప్రదానోత్సవం జరిగింది.రాష్ట్ర పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి. దయాకర్ రావు చేతులమీదుగా ఉత్తమ గ్రామపంచాయితీగా ఎంపికైన దీక్షకుంట సర్పంచ్ ఆలకుంట సురేందర్, కార్యదర్శి భానుప్రకాష్ అవార్డ్ అందుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ"పల్లెలు దేశ ప్రగతికి నిలయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రావీణ్య,జడ్పీ చైర్ పర్సన్ గండ్ర.జ్యోతి,డిఆర్డిఓ పీడి సంపత్ రావు,డిఎల్పిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ సాహితీ మిత్ర, డిపిఓ కల్పన, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏపీఓ జాకోబ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి ప్రథమ చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా గంటూర్‌పల్లి

హసన్‌పర్తి : దీన్ దయాల్ ఉపాధ్యాయ్ పంచాయత్ స్టేట్ వికాస్ పురస్కార్ కింద జిల్లా స్థాయి ప్రథమ చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్‌గా గంటూర్‌పల్లి ఎంపికైంది. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేతుల మీదుగా గంటూర్‌పల్లి సర్పంచ్ పెద్ది తిరుతమ్మమల్లారెడ్డి ప్రథమ బహుమతి సర్టిఫికెట్‌ను అందుకున్నారు. జిల్లాలోని 27 గ్రామ పంచాయతీలలో చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ జిల్లా స్థాయి ప్రథమ బహుమతి గంటూర్‌పల్లి గ్రామం ఎంపికకావడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంట ఎంపీడీఓ రామక్రిష్ణ, ఎంపీఓ రవిబాబు, జడ్పీటీసీ రేణికుంట్ల సునితప్రసాద్, ఎంపీపీ కేతపాక సునితరాజు, వైస్ ఎంపీపీ బండ రత్నాకర్‌రెడ్డి తదితరులున్నారు.









ప్రశ్నించే గొంతుకలపై బీజేపీ ఉక్కుపాదం : కాంగ్రెస్









నవతెలంగాణ-రాయపర్తి

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రశ్నించే గొంతులపై బిజెపి ఉక్కు పాదం మోపి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ ముఖ్య నాయకుడు రాహుల్ గాంధీపై పార్లమెంటులో అనర్హత వేటు వేసినందుకుగాను శనివారం మండల కేంద్రంలో పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రోడ్డుకు ఇరువైపులా అధిక సంఖ్యలో వాహనాలు నిల్చుకోవడంతో పోలీసులు విచ్చేసి వారి ధర్నాను శాంతింప చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత చరిత్రలో ఎప్పుడు లేని విధంగా దేశం దోపిడికి గురవుతుంది అన్నారు. లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టి విదేశాలకు పారిపోతున్న వారికి కేంద్రం కొమ్ముకాస్తుందని దుయ్యబట్టారు. ప్రజల కష్టాలను తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ దోపిడి పాలనపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టాలని చూడడం నియంత పాలనకు నిదర్శనం అన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కుల రాకాసి నాయకులకు తగిన బుద్ధి చెప్పడం తథ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహ్మద్ మహమూద్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, ఎస్టి సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కుంట రమేష్, నాయకులు క్రిష్టా రెడ్డి, మహేందర్ రెడ్డి, మచ్చ నీలయ్య, మచ్చ రమేష్, నరసింహులు రామ్మూర్తి, విజయ్ నాయక్, పీరని మారయ్య, కుంట రాజు, వెంకట్, గారె మధు, రమేష్, సురేష్, దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : మోడీ ప్రభుత్వం నియంతత్వ పోకడలతో తమను ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ అన్నారు. దేశంలో రోజురోజుకు ప్రజాస్వామ్య విలువలను దిగజార్చుతు కార్పొరేట్ శక్తులకు అండగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తుందని ఆయన ఆరోపించారు. రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడాన్ని నిరసిస్తూ హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రోడ్డుపై బేటాయించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం మోడీ ప్రభుత్వ నియంతృత్వ ధోరణికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షుడు కోడిపాక గణేష్, జిల్లా జనరల్ సెక్రెటరీ ప్రమోదు , సురేష్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయడం అప్రజాస్వామిక చర్య అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ సంపదను ఒకరిద్దరి చేతుల్లో పెట్టడాన్ని ప్రశ్నిస్తూ రాజకీయ విమర్శచేస్తే సూరత్ కోర్టు రెండు సంవత్సరాల శిక్ష విధించి హైకోర్టుకు వెళ్లడానికి నెలరోజుల వెసులుబాటు కల్పించిన కూడా, రాహుల్ గాంధీపై రాజకీయ కక్ష సాధింపుతో వెంటనే లోకసభ సభ్యత్వాన్ని రద్దు చేయడం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ నియంత పాలనకు నిదర్శనమనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, ఎండి వలిహైదర్, రమేష్, రాజకుమార్, వీరన్న, వెంకటరాజు రెడ్డి, రాజు, రవిపాల్, శంకర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్ అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభ సభ్యత్వం రద్దు చేయడన్ని నిరసిస్తూ శనివారం కాంగ్రెస్ శ్రేణులు వెంకట్రామ జంక్షన్ సమీపంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మీసాల ప్రకాష్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన హాత్ సే హాట్ జోడోయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రధాని మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భయపడేది లేదన్నారు. వాస్తవాలను మాట్లాడితే ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచన రవీందర్, సందెల లాజర్ జంగం రజిత, ఎర్రం కమల్, నర్మెట చిన్న, కొండమీది సదానందం, యాకూబ్, విష్ణు, అనంత రావు, చంద్రమౌళి, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ రహదారి పున్నేల్ క్రాస్ రోడ్డు వద్ద జరిగిన మహాధర్నా కార్యక్రమంలో రాహుల్‌గాంధీని ఎంపీ పదవినుండి తొలగించి అనర్హత వేటు వేయించిన నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన నియోజకవర్గ ఇన్చార్జి నమిండ్ల శీనువాస్ మాట్లాడుతూ నీరవ్ మోదీ, లలిత్ మోడీ ఇలామోడీలు దేశ సంపదనంతా కొల్లగొట్టి ఆర్థిక సంక్షోభానికి తెరలేపిన దొంగలకు మోడీ అని ఇంటి పేరు ఉన్న వారంతా కారకులేనని వీరందరికీ నాయకుడు నరేంద్ర మోడీ అన్న రాహుల్ గాంధీ పై కేసు పెట్టించి ఒక సాధారణ కోర్టులో వచ్చిన తీర్పును జిల్లా కోర్ట్ లో గాని హైకోర్టులో గాని సుప్రీంకోర్టులో గాని అప్పీల్ చేసుకునేందుకు కోర్టు 30 రోజుల గడువు ఇచ్చినప్పటికీ అధికారం చేతిలో ఉంది కదా అని భారత్ జూడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మహా పాదయాత్రతో బెంబలెత్తిపోయిన నరేంద్ర మోడీ దురాహంకార పోకడతో కోర్టు తీర్పు వచ్చిన వెంటనే కోర్టు నుండి అధికారికంగా పార్లమెంట్ కార్యదర్శి కి ఎలాంటి ఉత్తర్వులు అందక ముందే రాహుల్ గాంధీ పై అనార్హత వేటు వేయడం నరేంద్ర మోడీ దివాలా కోరు తనానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేటి చిరంజీవి అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇలందుల ఎలీషా, మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీం పాషా, మండల యూత్ అధ్యక్షులు బొమ్మినేని రాకేష్ రెడ్డి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బరిగేల స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు ఇల్లందుల సారయ్య , పైండ్ల సంపత్, మనుపటి రాజు, మడూరి మల్లేశం, రాజరాపు వెంకన్న గ్రామాల కాంగ్రెస్ నాయకులు కొత్తూరి ప్రతాప్ బొల్ల అశోక్, ఆరూరి అశోక్, యూత్ కాంగ్రెస్ నాయకులు దోమకొండ హరీష్ ఎండీ సమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ పై అనర్హత వేటు వేయడం కేంద్ర ప్రభుత్వ కుట్ర అని తెలంగాణ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా కార్యదర్శి వంగరి సాంబయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ వ్యవస్థను తమ కక్ష సాధింపు చర్య కోసం మోడీ ప్రభుత్వం వినియోగించుకోవడం దారుణమనీ అన్నారు. సూరత్ కోర్టు తీర్పును సాకుగా చూపిస్తూ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం అనైతిక చర్య అని ఆరోపించారు. గతంలో ఇటువంటి సంఘటనలు అనేకం జరిగాయని, తీర్పు వెలువడి 24 గంటల్లోనే పార్లమెంటరీ వ్యవస్థ ఇలా నిర్ణయం తీసుకోవడం ఇదే మొదటిసారి అని అన్నారు. ఇది పూర్తిగా బిజెపి ప్రభుత్వ కక్ష సాధింపు చర్యగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలతో బిజెపి పార్టీ మనుగడకే ప్రమాదమని హెచ్చరించారు.





కామ్రేడ్ బేబక్క పార్థివ దేహం కేఎంసీకి అప్పగింత

నవతెలంగాణ-మట్టెవాడ

సిపిఐ ఏం ఎల్ న్యూ డెమోక్రసీ సీనియర్ నాయకురాలు రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకురాలుగా పనిచేసిన బేబక్క అలియాస్ నిమ్మగడ్డ సరోజన తన స్వగ్రామమైన కొత్తగూడ మండలం గుండంపల్లి గ్రామంలో తనువు చాలించారు. ఆమె పార్థివ దేహాన్ని న్యూ డెమోక్రసీ నాయకులు శనివారం కాకతీయ మెడికల్ కళాశాలకు అప్పగించారు. మరణఅంతరం పార్తివదేహమును వైద్య విద్యార్థులకు అందించాలనే ఆమె కోరిక మేరకు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ప్రజాపంద, ఇతర ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, అందరు కలిసి కాకతీయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ దివ్వెల మోహన్ దాస్ కు వైద్య విద్యార్థుల కోసం అప్పగించారు. అంతకుముందు న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో బండి కోటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సంతాప సభలో సిపిఐ ఎంఎల్, ప్రజా పందా రాష్ట్ర నాయకులు కామ్రేడ్ చిన్న చంద్రన్న, రాయల చంద్రశేఖర్, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకురాలు బేబక్క టి పి టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి భోగేశ్వర్, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు గంగుల దయాకర్, న్యూ డెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు, లు మాట్లాడారు. కామ్రేడ్ బేబక్క పీడిత ప్రజల కోసం చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు 40 సంవత్సరాల కాలంలో ఆయా ప్రభుత్వాలు పెట్టిన ప్రభుత్వ నిర్బంధాన్ని జైలు జీవితాన్ని వక్తలు వివరించారు తను జీవించి ఉన్నంతవరకు విప్లవోద్యంతోనే ఉంటూ తుది శ్వాస విడిచారని వారు తెలిపారు. ఈ దోపిడీ వర్గాల నుండి దేశం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయడమే విప్లవకారుల అంతిమ లక్ష్యమని అంటూ ఆమెకు ఘనంగా నివాళులర్పించారు.ప్రజా కళాకారులు కామ్రేడ్ బికే యోచన బేబక్కను స్మరిస్తూ పాటలు పాడారు. ఈ సంతాప సభకు పెద్ద ఎత్తున వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రజలు హాజరయ్యారు.

వీర హనుమాన్ శోభాయాత్ర బైక్ ర్యాలీ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

విహెచ్‌పీఎస్, భజరంగ్‌దళ్‌ల ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హనుమాన్ జయంతి పురస్కరించుకుని హసన్‌పర్తిలోని శ్రీశ్రీశ్రీ ఏర్రగట్టు వేంకటేశ్వరస్వామి వారి దేవాలయ సన్నిదిలో ర్యాలీ పోస్టర్‌ని వరంగల్ మహానగర అధ్యక్షులు కేశిరెడ్డి జయ్‌పాల్‌రెడ్డి గ్రామ ప్రముఖులతో పోస్టర్ ఆవిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో 66వ డివిజన్ హసన్‌పర్తి కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, శ్రీరామ్ ఉదయ్‌కుమార్, ఆత్మజిల్లా చైర్మెన్ కందుకూరి చంద్రమోహన్, మార్కెట్ డైరెక్టర్ చకిలం రాజేశ్వరరావు, పిట్టల కుమారస్వామి, వింజమూరి వెంకటేశ్వర్లు, శీలం పథ్వీరాజ్, ఆలేటి సత్య ప్రకాశ్, మేకల హరిశంకర్, కందకట్ల కుమారస్వామి, మట్టేడ సుమన్, పర్ష సతీష్, కుంభార్కర్ సాయి కిరణ్, మారం తిరుపతి, దాది మదుసుదన్, పోలెపాక నిశాంత్, శ్రీరామోజు వేణుచారిలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు నాగుర్ల పరామర్శ

నడికుడ : మండలంలోని నర్సక్కపల్లె గ్రామానికి చెందిన సురావు మధుకర్, పసుల ఎల్లమ్మ లు ఇటీవల అనారోగ్యంతో పరమపదించారు. విషయం తెలిసిన వెంటనే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి, వారి కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపిన రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో బిసి రైతు నాయకులు వరికెల కిషన్ రావు, వరికెల రాజు, నాగుర్ల ధర్మారావు, లోనే సతీష్, కొడపాక సారయ్య, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య విద్యార్థులకు ఉపయోగకరం

నవతెలంగాణ-మట్టెవాడ

పార్థివ దేహం భావి వైద్యుల పాఠ్య బోధనకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి తెలియజేశారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండలం పాకాల అశోక్‌నగర్ గ్రామ నివాసిని గోలి సువర్ణ (75) అనారోగ్యంతో మరణించగా ఆమె కుమారుడు అరవింద్, కూతురు విజయ, బంధుమిత్రుల సహకారంతో సమాజ హితం కోసం వైద్య విద్యార్థుల అభ్యాసానికి కాకతీయ మెడికల్ కళాశాలకు శనివారం తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆంబులెన్స్ ద్వారా పార్థీల దేహాన్ని మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్దాస్ అనాటమీ ప్రొఫెసర్ డాక్టర్ ప్రసూన మాధవి, అనాటమీ సిబ్బంది ప్రేమ్ కుమార్ ఎంబలింగ్ స్పెషలిస్ట్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక పార్థివ దేహం వందమంది భావి వైద్యులకు వైద్య విద్య పాఠ్య బోధన శాస్త్ర పరిశోధన మానవ శాస్త్రం పై పూర్తి అవగాహనకు దోహదపడుతుందన్నారు. మరణానంతరం నేత్రం అవయువ శరీర దానం చేసి జీవితాన్ని దాన్యం చేసుకోవాలని కోరారు. చనిపోయాక శరీరాన్ని మెడికల్ కళాశాలకు అందించాలని గత సంవత్సరం అంగీకారపత్రం రాసి ఇచ్చిన గోలి సువర్ణ ధన్యజీవి అని, ఆమె ఆశయాలకు తగ్గట్టు వారి కుటుంబ సభ్యులు ఆమె కోరికను తీర్చడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి శంకర్రావు యాదవ్ కార్యవర్గ సభ్యులు ఉపేందర్ రెడ్డి రవీందర్ ఉపాధ్యక్షులు రాజమౌళి సలహాదారు డాక్టర్ రాజేంద్రప్రసాద్, కేదరి పుడ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.